Pubilshed from Ananthapuramu PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 59 Issue No.59 | మంగళవారం Tuesday | అక్టోబరు 28, 2025 28 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# మఠం భూముల్లో భారీ ఆక్రమణలు



- నేతలు, అధికారుల కుమ్మక్కుతో కోట్ల రియల్ ఎస్టేట్ దందా
- అనుమతులు లేకుండా లగ్జరీ హొటల్స్, విలాసవంతమైన భవనాలు
- విద్యుత్ మీటర్ ఎన్ఓసికి, బోరు అనుమతికి ప్రైస్ ట్యాగ్!

ప్రజాభూమి ప్రత్యేకప్రతినిధి - తిరుపతి

తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయతీ పరిధిలోని తిరుమలనగర్ ప్రాంతంలో ఉన్న శ్రీహాథీరాం బాబాజీ మఠానికి చెందిన సుమారు 108 ఎకరాల విలువైన భూములు (సర్వే నంబర్లు 13, 14) ప్రస్తుతం ఆక్రమణలకు నిలయంగా మారాయి. ఉప్పరపల్లి రోడ్డునుంచి వైకుంఠపురం ఆర్చి వరకు విస్తరించిన ఈ భూములు, తిరుపతి నగరానికి మధ్యలో ఉండటంతో అత్యంత విలువైన రియల్ ఎస్టేట్ ప్రాంతంగా మారాయి. మార్కెట్ ధరల ప్రకారం 108 ఎకరాల భూముల విలువ సుమారు రూ.12 వేల కోట్లు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



అయితే ఈ విలువైన మఠం భూములను కొందరు రాజకీయ నాయకులు, స్థానిక నేతలు, ప్రభావవంతమైన వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని అనధికారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు విస్తరించుకుంటున్నారని సమాచారం. తుడా అనుమతులు లేకుండానే పంచాయతీ అధికారులు అనధికార అనుమతులు జారీచేస్తూ విలాసవంతమైన

2 లో




# లోకేష్... నీదే బాధ్యత..



## నిరంతరం అప్రమత్తంగా ఉండేలా చూడాలి...

- ప్రతినిమిషం ప్రజల భద్రత కోసం ఆలోచన చేయాలి
- మొంథా తుఫాన్‌పై ప్రతీ గంటకూ బులిటెన్... రియల్ టైమ్‌లో అప్డేట్స్
- ఆస్తి-ప్రాణ నష్టం నుంచి రక్షించడమే ప్రభుత్వ లక్ష్యం
- నిరంతర సమాచారానికి శాటిలైట్ ఫోన్లు, మొబైల్ టవర్ల ఏర్పాటు
- పునరావాస కేంద్రాల్లోని వారికి నిత్యావసరాల పంపిణీ
- సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- తుఫాన్‌పై ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని నరేంద్రమోదీ
- రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా
- పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం

2 పేజీలో..

ప్రజాభూమి ప్రధాన అమరావతి :

మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు.

# బుడమేరు పై నిఘా ఉండాలి..

- ఇరిగేషన్ అధికారులు అందుబాటులోకి రావాలి
- సెలవుల్లో ఉన్న అధికారులు వెంటనే విధుల్లో చేరాలి
- చెరువులు, కాల్వ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేయాలి
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

- మిగతా 2లో..



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో ఇరిగేషన్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, సిఈ స్థాయి నుండి కింది స్థాయిలోని లష్కర్ వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.



# నేడు తీవ్ర తుపానుగా మారే అవకాశం

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తుపాన్ చేరింది. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో మొంథా తుపాన్ కదిలింది. ప్రస్తుతానికి చెన్నైకి 440కి.మీ, విశాఖపట్నంకి 530 కి.మీ, కాకినాడకి 490 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతం విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ రేపు ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వారు తెలిపారు.



# ఇది విపత్కర సమయం..

## తుఫాన్ వార్తలపై తప్పుడు ప్రచారం వద్దు

- థంబ్ నెయిల్లతో ప్రజలను తప్పుదారి పట్టించొద్దు
- సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దు
- సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి
- తుఫాన్ సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉంది
- మొంథా తుఫాను నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత

వివరాలు లోపల పేజీలో

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇలాంటి సమయంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వొద్దని హెూం మంత్రి ఒక ప్రకటనలో కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్రంపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ హెచ్చరిక వచ్చినప్పట్నుంచి సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అలెర్ట్ అయిందని... గత మూడు రోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని మంత్రి అనిత వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు ఐటీ మంత్రి నారా లోకేష్, తాను ఆర్టీజీ సెంటర్ నుంచి సమీక్షలు నిర్వహించి అన్ని విభాగాలను అలెర్ట్ చేశామని... యంత్రాంగాన్ని సిద్ధం చేశామని అనిత చెప్పారు.

# అమ్మవారి ఆలయంలో.. అడ్డ దోపిడీ

- దర్శనాలకూ, ప్రసాదాలకు ప్రత్యేక రేట్లు
- భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న అవినీతి




ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం సనాతన హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన క్షేత్రంగా గుర్తింపు పొందింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ధర్మపత్నిగా అమ్మవారు పూజలందు కుంటున్నారు. తిరుమలలో స్వామివారిని దర్శించిన ప్రతి భక్తుడు తిరుచానూరులో అమ్మవారిని దర్శించుకోవడం సాంప్రదాయం. అయితే ఇటీవలి కాలంలో ఈ పవిత్ర స్థలంలో భక్తి కంటే లావాదేవీలు, ధర్మం కంటే దుర్మార్గం ఎక్కువైందన్నది భక్తుల్లో పెరుగుతున్న ఆవేదన.

భక్తుల విశ్వాసాన్ని అడ్డంగా దోపిడీ చేస్తున్న అవినీతి తతంగం చుట్టూ ఆలయ వాతావరణం ముసురుకుపోయింది. దర్శనాల పేరుతో కొందరు అధికారులు, మధ్యవర్తులు కుమ్మక్కై ప్రత్యేక టికెట్లు, బ్రేక్ దర్శనాలు, అభిషేకాలు, తిరుప్పావడ సేవలు తమ సొంత ఆధీనంలోకి చేసుకున్నారని సమాచారం. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, విజిలెన్స్ తదితర శాఖలకు చెందిన కొంతమంది వ్యక్తులు ప్రోటోకాల్ ముసుగులో ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనాలు, సేవలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇక సాధారణ భక్తుల పరిస్థితి దయనీయంగా మారింది. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి దర్శనం కోసం ఇబ్బంది పడుతుంటే, కొందరు దళారులు ఎలాంటి క్యూలేకుండా సులభంగా ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించి దర్శనం పూర్తి చేసుకుంటున్నారు. ఈ అన్యాయం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడమే భక్తులకో ఆశ, కాని ఇక్కడ మాత్రం డబ్బు, ప్రాధాన్యతే ముఖ్యమైపోయాయని పలువురు వేదన వ్యక్తం చేస్తున్నారు. అదంతా దర్శనాలవరకే పరిమితం కాలేదు.

2 పేజీలో..

# నిర్లక్ష్యం వద్దు..నిండు గర్భిణీలు జాగ్రత్త..

- కాకినాడ కు కోటి రూపాయలు మంజూరు..
- ప్రాణ నష్టం సంభవించకూడదు..
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి
- పునరావాస కేంద్రాల్లో ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలి
- పునరావాస కేంద్రాలకు వెళ్లిన ప్రజల ఇళ్లకు భద్రత కల్పించాలి
- మొంథా తుపాను పై అధికార యంత్రాంగంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



- మిగతా 2లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనున్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని 12 మండలాల పరిధిలో తుపాను ప్రభావం ఉండనున్న క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రభావిత ప్రాం తాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.

# సంపాదకీయం

## తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా... నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం.. కు టుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కాంణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వం లోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చుకున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామ పంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరిగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోచింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడ నట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

## అమ్మవారి ఆలయంలో అడ్డ దోపిడీ

అమ్మవారి ప్రసాదాలు, మూల వార్లకు వేసే పూలమాలలు కూడా వ్యాపార వస్తువులుగా మారాయి. ప్రతిరోజు ఆలయ సేవల్లో పాల్గొనే కొందరికి కావలసినంత ప్రసాదాలు, పూలమాలలు ఎన్ని సార్లు అడిగినా అందుతుండగా, సాధారణ భక్తులు మాత్రం చిన్న కప్పు ప్రసాదం కోసం క్యూలలో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అసమానత భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆగ్రహం వ్యక్తమవుతోంది. భక్తులు చెబుతున్నట్టు పుణ్యక్షేత్రంలో భక్తి స్థానంలో డబ్బు లావాదేవీలు చోటుచేసుకోవడం విచారకరం. అమ్మవారి అనుగ్రహం పొందేందుకు కాకుండా కొందరు లాభాల కోసం మాత్రమే ఈ పవిత్ర స్థలాన్ని వినియోగిస్తున్నారని వాపోతున్నారు. ఆలయంలో జరుగుతున్న ఈ అవినీతి తతంగంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, భక్తులకు సమాన హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో భక్తులు సామాజిక వేదికల్లో కూడా స్వరం పెంచుతున్నారు. ధర్మపాలనకు నిలయంగా పేరుగాంచిన తిరుచానూరు అమ్మవారి ఆలయంలో ఇటువంటి అవినీతి కొనసాగడం హిందూ భావనలను తీవ్రంగా దెబ్బతీస్తోందని భక్తుల ఆవేదన. అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అవినీతి మూలాలను నిర్మూలించాలి. అమ్మవారి ఆలయ గౌరవం, పవిత్రత కాపాడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు, హిందూ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# మఠం భూముల్లో భారీ ఆక్రమణలు



ఇళ్లు, లగ్జరీ హెూటళ్లు, ఆఫీసు భవనాలు, వ్యాపార సముదాయాలు నిర్మాణానికి అనుమ తులు ఇచ్చారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ, కూటమి నేత కుమ్మక్కై ఈ రియల్ ఎస్టేట్ దందాకు తెర తీసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచా యతీ కార్యాలయంలో ఎన్ఓసీలు, విద్యుత్, బోరు అనుమతులు చేతికి అందే స్థాయిలో జారీ అవుతున్నాయని సమాచారం. పంచా యతీ అధికారుల ఈ తీరుతో మఠం ఆస్తులు వారి అక్రమాలకు నిలయంగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
సర్పంచ్ అనుచరులే ఈ భూములలో అక్రమ వసూలుదారులుగా వ్యవహరిస్తూ, ప్రతి నిర్మాణానికి కొంత మొత్తాన్ని తీసుకుంటున్నారనే సమాచారం స్థానిక వర్గాల నుంచి వెల్లువడుతోంది. ఇక తుడా అధికారులు కూడా ఈ అక్రమాలకు సహకరిస్తూ, మౌనంగా ఉండటంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తిరుపతి నగర పరిధిలోనే ఉన్న ఈ భూములు ఇంత పెద్ద స్థాయిలో ఆక్రమించబడుతున్నా, జిల్లా పరిపాలన నుండి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తుంది. స్థానికులు పలుమార్లు అధికారులను సంప్రదించినా "చూస్తాం" "పరిశీలిస్తాం" అన్న సమాధానం మాత్రమే వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మఠం ఆస్తులు దేవుడి ఆస్తులు. వాటిని కొందరు రాజకీయ ఆశ్రయంతో దోచుకుంటున్నారు. ప్రభుత్వం తక్షణం విచారణ జరపాలని స్థానిక పెద్దలు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ భూముల వ్యవహారంలో అధికార యంత్రాం గం, రాజకీయ నాయకులు మౌనం వహించడం వెనుక దొంగచాటుగా జరుగుతున్న బినామీ లావాదేవీలే కారణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తుడా అనుమతులు లేకుండానే రోడ్డు పక్కన భారీ కమర్షియల్ కట్టడాలు, గెస్ట్ హౌస్‌లు, లగ్జరీ హెూటళ్లు నిర్మించబడటం చూస్తే నిబంధనలు కేవలం పేరుకే ఉన్నాయా? అనే అనుమానం కలుగుతోంది. అంతే కాకుండా పంచాయతీ ప్రజాప్రతినిధి ఎకరా పైగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కొనసాగుతున్న నిర్మాణాలపై అధికార దర్యాప్తు అవసరమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మఠం భూము లను తిరిగి మఠం ఆధీనంలోకి తీసుకువచ్చి, ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని హిందూ సంఘాలు, సామాజిక ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారుల చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

## లోకేష్... నీదే బాధ్యత..

కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను పవర్ బ్యాకప్ కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎక్కడా కమ్యూనికేషన్ వ్యవస్థకు అవాంతరాలు తలెత్తకూడదన్నారు. తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వారికి 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాలు అందించాలన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామో, తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.

**కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం :** ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ. దూరంలో ఉన్న మొంథా తుఫాన్...16 కి.మీ వేగంతో తీరానికి చేరువ అవుతోందని... దీని ప్రభావంతో ఇప్పటికే ఉత్తర, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తున్నాయని... మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యాసంస్థలకు ఇప్పటికే సెలవులు ప్రకటించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించినట్టు వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరానికి చేరే అవకాశం ఉందన్నారు. ఎక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్, ఎస్డీఆర్ దళాలు అందుబాటులో ఉండాలని, ఫైర్ సర్వీసెస్ కూడా అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ టీమ్, రహదారులు-భవనాల శాఖ, విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. రహదారులు కోతకు గురైనా, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడినా వెంటనే పునరుద్ధరించేలా మెటీరియల్, మిషనరీ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తుఫాను అనంతరం అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. తుఫాను సమయంలో గర్భిణిలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు కొనసాగేలా చూడాలన్నారు. యాంటీ స్నేక్ వెనోమ్, యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు పంటనష్టం సంభవించకుండా టార్పాలిన్లు విరివిగా ఉంచాలని, పశుసంపద నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 851 జేసీబీలు, 757 పవర్ సాలు సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఏ ప్రాంతంలో అందుబాటులో ఉంచారనేది మ్యాపింగ్ చేయాలని... తుఫాన్ అనంతరం వీటన్నింటి వినియోగంపైనా ఆడిటింగ్ చేస్తామని సీఎం చెప్పారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో బ్లాక్స్ లేకుండా పటిష్టం చేయాలని నిర్దేశించారు.

**విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు :** 'తుఫాన్ తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుంది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలి. ఎప్పటికప్పుడు సందేశాలు పంపించి అవగాహన పెంచాలి. తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుఫాన్లపై అనుభవాన్ని ఇందుకు వినియోగించాలి. అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు ఎలా నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయండి. రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. బలమైన గాలులకు కూలిపోయే అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలి.' అని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తుఫాన్ రక్షణ విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## ఇది విపత్కర సమయం..



తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేయడానికి అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని...జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో పాటు... తుఫాను సహాయక చర్యలకు అవసరమైన నిధులను విడుదల చేశారని వివరించారు. అలాగే కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం... మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేస్తోందని ఆ ప్రకటనలో హెూం మంత్రి పేర్కొన్నారు.

**సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి :** ఇలాంటి సమయంలో ప్రజలకు వేగంగా సమాచారాన్ని చేరవేసే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు తుఫాను వార్తల కవరేజ్ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని అనిత అభిప్రాయపడ్డారు. అయితే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ప్లాట్ ఫార్మ్‌లపై తుఫాను గురించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలిందని ఆమె చెప్పారు. ఈ క్రమంలో కొన్ని యూ ట్యూబ్ చానళ్లు, డిజిటల్ మీడియా సంస్థలు పెట్టే థంబ్ నెయిల్స్ ప్రజలను భయపెట్టేలా ఉంటున్నాయని అన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో పెడుతోన్న కొన్ని థంబ్ నెయిల్స్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని... ఈ మేరకు ఆర్టీజీ సెంటర్ నుంచి తమకు సమాచారం వచ్చిందని అనిత తెలిపారు. సంచలనాల కోసం పెట్టే తప్పుడు హెడ్డింగ్‌లు, థంబ్ నెయిల్స్ కారణంగా ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఇది ప్రజల్లో అలజడికి కారణం అవుతుందని... ఈ నేపథ్యంలో తుఫాను విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా కాకుండా.. వాస్తవాలకు అద్దం పట్టే విధంగా వార్తల కవరేజ్ చేయాలని ప్రభుత్వం సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలను అనిత కోరారు. సంచలనాల కోసం, వ్యూస్ కోసం ప్రజలను భయపెట్టేలా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. అభూత కల్పనలు, అవాస్తవాలు, తప్పుదారి పట్టించేలా తుఫానుకు సంబంధించిన సమాచారం ప్రజల్లోకి వెళితే ఆ ప్రభావం ముంపు ప్రాంతాల ప్రజలు, వారి కుటుంబ సభ్యులుపై తీవ్రంగా ఉంటుందని...దీన్ని నివారించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని వాస్తవాలకు అద్దం పట్టేలా తుఫాను వార్తల కవరేజ్ ఉండాలని ప్రభుత్వం ఆయా సంస్థలను హెూం మంత్రి కోరారు. ప్రజలకు సమాచారం చేరవేడంలో అత్యంత కీలకమైన పత్రికలు, టీవీ ఛానెళ్లతో పాటు.... సోషల్ మీడియా, డిజిటల్ మీడియా మరింత జాగ్రత్తగా, బాధ్యతగా వార్తలు ప్రజలకు చేరవేయాలని హెూం మంత్రి అనిత తెలిపారు.

## నిర్లక్ష్యం వద్దు...నిండు గర్భిణీలు జాగ్రత్త..



ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అంబులెన్సులు, అత్యవసర సర్వీసులు సిద్ధం చేసుకోవాలని, ఆసుపత్రుల్లో బెడ్ల సంఖ్య పెంచుకోవాలని సూచనలు చేశారు. మండలాల వారీగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి సమాచారం కోసం అత్యవసర ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం, ముందస్తు సహాయక చర్యలపై జిల్లా ఇంఛార్జి మంత్రి పి. నారాయణ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ , జిల్లా ఎస్పీ బిందు మాధవ్ , ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లా పరిధిలోని 12 మండలాలపై ఉండనున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరికల ద్వారా తెలుస్తోంది. రేపు కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉంది. తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభావిత మండలాల పరిధిలో యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉండాలి. ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. ముందుగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 260 పునరావాస కేంద్రాలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, పాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పిఠాపురం నియోజకవర్గంతో పాటు కాకినాడ జిల్లావ్యాప్తంగా గర్భిణి స్త్రీలు, బాలింతలు, వృద్ధులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 142 మంది గర్భిణులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. వారికి అవసరం అయిన పౌష్టికాహారం, వైద్య సాయం అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసిన విషయాన్ని ప్రజలకు తెలియపర్చండి. తుపాను పట్ల ప్రజల్లో భయాందోళనలు లేకుండా గ్రామాల్లో మైకుల ద్వారా తుపాను ప్రభావం, తీసుకుంటున్న సహాయక చర్యలను వివరించాలి. గజ ఈతగాళ్లను తీర ప్రాంతంతో పాటు లోతట్టు ప్రాంతాలు, వాగుల వద్ద సిద్ధంగా ఉంచాలి. గాలుల తీవ్రతకు విద్యుత్ స్తంభాలు నేల కూలే అవకాశం ఉంది. తక్షణం వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలి. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బ తినే అవకాశం ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో యంత్రాంగం శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం చేరవేయాలి.

**అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి :** తుపాను ప్రభావం ఉన్న అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లు, వీర్వోలు అందుబాటులో ఉండాలి. పోలీసులు... ముంపు ప్రాంతాల్లో భద్రత చర్యల పర్యవేక్షణ పెంచాలి. పునరావాస కేంద్రాలకు వెళ్లే ప్రజల ఇళ్లకు సైతం భద్రత కల్పించాలి. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలతో ప్రత్యేక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి. బలహీనంగా ఉన్న చెరువులు, వాగులు, కుంటల గట్లను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవాలి. గండ్లు పడితే పూడ్చేందుకు వీలుగా ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలి. తుపాను తీవ్రత ఉన్నందున మత్స్యకార గ్రామాలను మత్స్యశాఖ అధికారులు అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా కట్టడి చేయాలి. మత్స్యకారుల బోట్లు దెబ్బ తినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. కూరగాయలు, నిత్యవసర సరకుల సరఫరాకు అడ్డంకులు లేకుండా మార్కెటింగ్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

**కాకినాడ జిల్లాకు రూ. కోటి అత్యవసర నిధి :** తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అత్యవసర సాయం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ. 19 కోట్ల విడుదల చేసింది. అందులో కాకినాడ జిల్లాకు కోటి రూపాయిలు కేటాయించారు. ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ఇళ్లు కూలడం, దెబ్బ తినడం వంటి సంఘటనలు జరిగితే తక్షణ సాయం చేయడం వంటి చర్యలు తీసుకోవాల"ని దిశానిర్దేశం చేశారు.

## నేడు తీవ్ర తుపానుగా మారే అవకాశం

మొదటి పేజీ తరువాయి

**రేపు కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం, తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని కోరారు.**

## బుడమేరు పై నిఘా ఉండాలి..

మొదటి పేజీ తరువాయి

సోమవారం అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కడా స్పెషల్ కమీషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహ మూర్తి, మరియు సిఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు అందరూ తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, అధికారులు తమ సెలవులు రద్దుచేసుకుని, తప్పని సరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు.
చెరువులు, కాల్వ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేయాలి అని, ఇందుకోసం ఇసుక బస్తాలు, మోటార్లు, బోట్లువంటి అత్యవసర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు, గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో, ఎప్పిటికప్పుడు తనిఖీ చేయాలని, అధికారులకు సూచించారు. తుఫాన్ కారణంగా వాగులు, రిజర్వాయర్ల నుండి దిగువకు నీరు విడుదల చేసేముందు, సమీప ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయాలి అని అన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అన్నారు.
ఎన్టీఆర్ జిల్లా లో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకుని, బుడమేరు డైవర్షన్ ఛానెల్ పై నిరంతర నిఘా ఉండాలని, వెలగలేరు రెగ్యులేటర్ నుండి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో ఓల్డ్ బుడమేరు అంతా, ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా, తొలగించాలి అని తెలిపారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతర నిఘా పెట్టాలి అని, జిల్లా కలెక్టర్, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.




## ప్రాణాలు బలికోరుతున్న నకిలీ మద్యం

**వైసిపి అధికార ప్రతినిధి శ్యామల**

అమరావతి : రాష్ట్రంలో నకిలీ మద్యం ప్రాణాలు బలికోరుతోందని, రాష్ట్రంలో వేళాపాళా లేకుండా రాత్రింబవళ్లు విక్రయాలు జరుగుతున్నాయని వైసిపి అధికార ప్రతినిధి ఆరె శ్యామల విమర్శించారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కర్నూలు బస్సు ప్రమాదానికి కల్తీ మద్యమే కారణమని తెలిపారు. 20 మంది అమాయకుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యతని పేర్కొన్నారు. అర్ధరాత్రయినా బెల్టుషాపుల్లో మద్యం దొరుకుతోందని, బస్సు ప్రమాదం తరువాత లక్ష్మీపురం బెల్టుషాపు మూసేశారని తెలిపారు. అక్కడ మద్యం తాగిన మత్తులోనే హైవేపై బైకర్‌కి ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. అందువల్లే సిపి పుటేజీ ఇవ్వడానికి ప్రభుత్వం భయపడుతోందని శ్యామల విమర్శించారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

మంగళవారం, అక్టోబరు 28, 2025




## భక్తి శ్రద్ధలతో కార్తీక సోమవారం పూజలు



ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ళ బ్రాహ్మణ వీధిలో వెలిసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి కార్తీక మాసం పురస్కరించుకొని తెల్లవారుజామున సుప్రభాతం సేవతో మొదలై సామూహిక పంచామృతాలు అభిషేకాలు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగినది తదనంతరం స్వామి అమ్మ దర్శించుకున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముక్కులు చెల్లించి దీపాలు వెలిగించుకుని భక్తి పారవశంతో శైవ క్షేత్రం మారుమోగెను ఆలయ అర్చకులు మాట్లాడుతూ చాలా పురాతనమైన ఆలయం జనమే జయ ప్రతిష్ట గావించబడిన ఈ క్షేత్రంలో చాలా విశేషమైన మహిమానితమైన శైవ క్షేత్రం కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శించుకున్నారు కమిటీ యాజమాన్యం వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాటు చేయడం చేత భక్తిపార్వశంతో ఈ క్షేత్ర ఓం నమశ్శివాయ అనే అనే పంచాక్షరి నామంతో మారు మ్రోగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణరెడ్డి ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి చెల్లెకాంపల్లి నాగేశ్వరరావు రెడ్డి గొంగల్ రెడ్డి రామిరెడ్డి ఆలమూరు మురళి మధు శ్రీకాంత్ కె శ్రీను చిన్ని సునీల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తుపానును ఎదుర్కొనేందుకు యంత్రాంగం ఏకతాటిపై నిలవాలి

కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

- విపత్తు స్పందనలో అన్ని శాఖల సిబ్బంది సమష్టిగా పాల్గొనాలి
- డివిజన్, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి
-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- ప్రతి సచివాలయానికి ఒక పోలీస్ ను కేటాయించాలి
- ప్రజలు ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- జేసీబీలు, డ్రోన్లను అందుబాటులో ఉంచుకోవాలి
-పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ: జిల్లాలోని అన్ని శాఖల సిబ్బంది పూర్తి సమన్వయంతో, ఏకతాటిపై ఉండడం ద్వారా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులతో కలెక్టర్, పోలీస్ కమిషనర్ దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలు (రెస్పాన్స్ టీమ్స్) ఉండాలన్న గౌరవ ముఖ్యమంత్రి సూచన మేరకు ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వారంతా క్షేత్రస్థాయిలో పర్యటించి, తుపాను ముప్పు ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడని వారిని తుపాను ప్రమాద తీవ్రత తెలిపి ఒప్పించాలని సూచించారు. మైకులలో అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు తుపాను ప్రమాద తీవ్రతను తెలియజేయాలన్నారు. తహసిల్దారులు, పోలీస్ సిబ్బంది కలిసి తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించాలన్నారు. గర్భిణులు, అనారోగ్యంగా ఉన్న వారిని వెంటనే తరలించాలని చెప్పారు. పాత వీడియోలతో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై దృష్టిపెట్టాలని.. తప్పుడు ప్రచారంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యే ప్రమాదం ఉందని, ఈ అంశంపై దృష్టి సారించాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాల్లో 365 ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న 7 ఇండ్లను గుర్తించినట్లు చెప్పారు. ఆ ఇళ్లలోని ప్రజలను ఒప్పించి పునరావాస కేంద్రానికి తరలించాలన్నారు. వాగులు, వంకలు పొంగినప్పుడు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోప్ లు కట్టాలని చెప్పారు. డ్రోన్లను వినియోగించాలని, అవసరమైన ట్రాక్టర్లు, జెసిబిలను ముందే సమకూర్చుకోవాలని సూచించారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొండ ప్రాంతాలు, బుడమేరు పై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. సమిష్టి కృషితో తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ (జేసీ) ఎస్.ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కేఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, డిసిపిలు సరిత, తిరుమలేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వరరాజు, ఏసీపీ భానుప్రకాశ్‌రెడ్డి, ఏసీపీ పావన్ కుమార్, డి ఆర్ డి ఏ పీడీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో అత్యంత నాణ్యమైన సౌకర్యాలు

- పారిశుద్ధ్యంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన
- క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఎక్ కడా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరక్కుండా క్షేత్రస్థాయిలో చేసిన ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విజయవాడ అర్బన్ పరిధిలో సున్నపుబట్టీల సెంటర్, గ్రంథాలయ రోడ్డు ప్రాంతంలో ఈ నెల 24న కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదమున్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. పరిస్థితిని అంచనా వేసి నివాసితులను పునరావాస శిబిరాలకు తరలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రమాదం పొంచి ఉండే ప్రాంతా ల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనౌన్స్‌మెంట్ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మునిసిపల్, రెవెన్యూ అధికా రులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ పెట్టాలన్నారు. మొగల్రాజపురం బీఎస్ఆర్కే మునిసిపల్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి.. అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరంతో పాటు బెడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, బెడ్డింగ్ మెటీరియల్, పారిశుద్ధ్యం.. ఇలా ప్రతిఒక్కటీ అత్యంత నాణ్యంగా ఉండాలని స్పష్టం చేశారు. పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులోని విపత్తు ప్రతిస్పందన పాయింట్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశా రు. నగర పర్యటన అనం తరం వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక బృందాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదే శించారు. పంట పొలాల్లో నీరు నిలిచిపోకుండా చూడాలి:గ్రామీణ ప్రాం తాల్లో పంట పొలాల్లో నీరు నిలిచిపోకుండా చూడాలని.. వర్షపు నీరు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా డ్రెయిన్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గుర్రపుడెక్క వంటివి ఉంటే వెంటనే తొలగించేలా చూడాలన్నారు. గ్రామ ప్రజల నుంచి సేకరించిన సమాచారం ఆధా రంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో షిఫ్టుల వారీగా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## సామాజిక మాధ్యమం సన్మార్గానికి కఠిన సంస్కరణలు తప్పనిసరి

**"సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్ - ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ట్రెడిషనల్ మీడియా - యాన్ అనాలిసిస్." అంశంపై రవి కుమార్ బొప్పనకు నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్**

**డిజిటల్ కంటెంట్ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చెయ్యాలి**





ACHARYA NAGARJUNA UNIVERSITY

NOTIFICATION

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక డాక్టరల్ అధ్యయనం దేశంలో మీడియా రంగంలో సమగ్ర సంస్కరణలు అవసరమని సూచించింది. ఆచార్య ఆర్.శివరామ ప్రసాద్ మార్గదర్శకత్వంలో రవికుమార్ బొప్పన చేపట్టిన పరిశోధనకు విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. "సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్ – ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ట్రెడిషనల్ మీడియా- యాన్ అనాలిసిస్." శీర్షికన చేపట్టిన పరిశోధనకు విశ్వ విద్యాలయ పరిశోధక విభాగం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. డాక్టర్ రవి కుమార్ బొప్పనకు మీడియా రంగం లో ముప్పై ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్‌కు మీడి యా లైజన్ ఆఫీసర్‌గా, అలాగే గవర్నర్‌కు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా పనిచేశారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖలకు మీడియా సమన్వయకర్తగా ఉన్నారు. బొప్పనకు ఎంబీయే, ఎంజేఎంసీ, బీఎల్, ఎం.కాం (అగ్రి. ఎకానామిక్స్), హెచ్‌డీసీఎం., డిగ్రీలు ఉన్నాయి. ఆయన ఏలూరు జిల్లా ( పూర్వపు కృష్ణా జిల్లా) ముదినేపల్లి మండలం పెద్దపాలపర్రు గ్రామానికి చెందినవారు.డా. బొప్పన తన పరిశోధనలో సోషల్ మీడియా నకిలీ ప్రచారాన్ని అడ్డుకునేందుకు మీడియా ఎడ్యుకేషన్ చట్టం తీసుకురావాలని సూచించా రు. విద్యార్థులకు డిజిటల్, మీడియా లిటరసీపై అవగాహన పెంచాలని చెప్పారు. సోషల్ మీడియా వల్ల సమాచారం వేగంగా విస్తరించినా, అపోహలు, అసత్య వార్తలకు సైతం అదే కారణం అని ఆయన పేర్కొన్నారు. ఫలితంగా కొన్ని సందర్భాలలో సంప్రదాయ మీడియా విశ్వసనీయతకు సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో డిజిటల్ సాధికారత, మీడి యా ఇన్నోవేషన్ ల్యాబ్‌లు, అసత్య వార్తల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నైతిక జర్నలిజాన్ని ప్రోత్సహించే ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూ చించారు. డాక్టర్ బొప్పన ఏఐ ఆధారిత కంటెంట్ వెరిఫికేషన్ వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు. సమాచారం నిజమా కాదా తెలుసుకోవడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం– 2000లో మార్పు లు చేసి, డిజిటల్ కంటెంట్ రెగ్యులేటరీ అథారిటీ (డీసీఆర్‌ఏ)*ను ఏర్పాటు చేయాల ని సూచించారు.

## సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆర్డీఓకు టిడిపి నేతల వినతి



గుంతకల్లు ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి: ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ పథకానికి సంబంధించి సబ్సిడీ మొత్తం అందని లబ్ధిదారుల కోసం ఒకచోట సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గుంతకల్లు టిడిపి నాయకులు స్థానిక ఆర్డీఓ ఏ.బి.వి.ఎస్. బి. శ్రీనివాస్ కు విన్నవించారు. ఈ మేరకు గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు ముక్కన్న గారి గుణశేఖర్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టిడిపి నాయకులు ఎన్ రామాంజనేయులు (అంజి), హనుమంతు, రమేష్ తదితరులు సోమవారం ఆర్డీఓను ఆయన చాంబరులో కలసి వినతిపత్రం సమర్పించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు ప్రభుత్వం ఏడాదికి మూడు చొప్పున సబ్సిడీపై ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ ల కు సంబంధించి సబ్సిడీ మొత్తం కొందరు అర్హులైన లబ్ధిదారులకు వారి ఖాతాల్లో జమ కావడంలేదని వారు ఆర్డీఓ దృష్టికి తెచ్చారు తమ ఖాతాలో సబ్సిడీ మొత్తం ఎందుకు జమ కావడం లేదన్న విషయం అర్హులైన కొందరు లబ్ధిదారులకు తెలుసుకునేందుకు సరైన కారణం చెప్పేవారు లేకుండా పోతున్నారన్నారు. ఈ సమాచారం గ్యాస్ ఏజెన్సీల వద్ద గాని, సచివాలయాల వద్ద గాని, తహశీల్దార్ కార్యాలయం వద్ద గాని, సంబంధిత బ్యాంకులలో గాని లబ్ధిదారులకు సరైన సమాచారం లభ్యం కావడం లేదన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల కోసం పక్కా సమాచారం అందజేసేందుకు గాను చొరవ తీసుకొని ఒక సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వారు ఆర్డీఓను కోరారు. ఆర్డీఓ శ్రీనివాస్ ఇందుకు సానుకూలంగా స్పందించి ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారుల కోసం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



## కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం

-వైయస్ఆర్ సీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి

-కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి.వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

ష్ట్రంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దామని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ వీరమాచినేని నవీన్ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైయస్ఆర్ సీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి , ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, విజయవాడ 42 వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రజలతో మమేకమై ప్రైవేటికరణకు వ్యతిరేకంగా సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి వైద్య, విద్యను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఆధునిక వైద్యాన్ని పేదలకు అందిం చాలని సంకల్పంతో చేపట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానం తీసుకువచ్చారన్నారు. పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయడం వల్ల సీఎం చంద్రబాబు నాయుడు తన వారికి మేలు చేకూర్చి ప్రజలకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. పీపీపీ విధానం రద్దు చేసే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాడుతుందన్నారు.వైయస్ఆర్ సీపీ సోషల్ మీడియా సైనికుడు అంబోజి వినయ్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన వైయస్ఆర్ సీపీ శ్రేణులు. _జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికుడు అంబోజి వినయ్ వైయస్ఆర్ సీపీ అఫిషియల్ ఎకౌంట్ నుండి వస్తున్న పోస్టులను తన వ్యక్తిగత సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నాడని మాజీ యంపి, ఏపీ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదుతో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వ రరావు మండిపడ్డారు. అక్రమ అరెస్ట్ అయిన వినయ్ కు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజున్నిసా బేగం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎం.పీ.పీల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుక్కల శ్రీధర్, జిల్లా బూత్ కమిటీ విభాగ ప్రధాన కార్యదర్శి గంగిపోగు రమేష్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా మహిళా విభాగ కార్యదర్శి షేక్ దూదాబి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు చల్లా సుశీల, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్సు రాజు, నియోజకవర్గ ఎంప్లాయిస్ విభాగ అధ్యక్షులు దర్శి వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట,పెనుగంచిప్రోలు వత్సవాయి, మరియు పట్టణ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సయ్యద్ అలీ, పల్లెబోయిన ఉమారావుయాదవ్, నల్లబోతుల వెంకటేష్, పత్తిపాటి నవీన్, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండల ఉపాధ్యక్షులు బండి రాజు, జక్కులూరి దేవదాస్, మండల రైతు విభాగ





అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, వైస్ ఎంపీపీ కోలికపోగు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు షేక్ మునిర, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్ మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మన్నే అప్పారావు మరియు సోషల్ మీడియా సైనికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం , 28 అక్టోబర్, 2025


## అన్నదాన కమిటీ సేవలు అమోఘం

### మాజీ ఎంపీపీ సుబ్బలక్ష్మి నాగేశ్వర దంపతులు

ప్రజాభూమి, కామవరపుకోట



శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అమోఘమని కామవరపుకోట మండల మాజీ ఎంపీపీ మద్ది పోటి సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు అన్నారు. శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో కామవరపు కోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో మాల ధారణ చేసిన స్వాములకు జరుగుతున్న బిక్ష కార్యక్రమాలు సోమవారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ బిక్షా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ మద్ది పోటి నాగేశ్వరరావు స్వాముల వద్దన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత తొమ్మిది ఏండ్లుగా అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భిక్షలు నిర్విరామంగా జరుగుతున్నాయంటే కమిటీ సభ్యులు కృషి ఎంతైనా ఉందన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన కమిటీలో తాను కూడా సభ్యుడుగా ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం స్వాములనుద్దేశించి మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములు నియమనిష్ఠలతో పూజలు చేసి శబరిమల యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం భిక్షా కార్యక్రమాలకు గాను వంట సామాగ్రి నిమిత్తం రు. 10వేలను అన్నదాన కమిటీ సభ్యులకు అందజేశారు. సోమవారం నాటి బిక్షలను మీసాల రాజు, కాకి గోపాలం, పరస శ్రీనుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు.

## జీలుగుమిల్లి శివాలయం వద్ద అన్న సమారాధన!

ప్రజా భూమి, జీలుగుమిల్లి



హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే వాటిలో కార్తీక మాసం మొదటి వరుసలో ఉంటుంది. నెల రోజులు పాటు జరిగే కార్తీక మాసంలో సోమవారాలకు అత్యంత నియమ నిబంధనలు కలిగి ఉంటాయి. ఉపవాస దీక్షలు ప్రారంభిస్తారు. శివరాధన చేయడం వల్ల పాపాలు పోయి పుణ్యాలు వస్తాయనేది ఒక నోనుడి. శివ కైకల్యం పొందుతారనేది విశ్వాసం. ఏది ఏమైనా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను పూజించడం హిందువులలోని ఒక ప్రత్యేకత సంతరించుకుంది. పూర్వం నుండి దానిని నాటినుండి నేటి వరకు కొనసాగిస్తూనే ఉన్నారు. అభిషేకాలు నిర్వహిస్తూ ఉంటారు.మొదటి కార్తీకమాసంలో సోమవారం కనుక జీలుగుమిల్లి శివాలయం దగ్గర భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదాని కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఏ గ్రామం చూసిన కార్తీక శోభాయమానంగా వెలిగిందుతుంది!

ప్రజాభూమి, కామవరపుకోట



కార్తీకమాసంలో మొదటి సోమవారం పురస్కరించుకుని కామవరపుకోట గట్టు లోని శ్రీ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో, తడికలపూడి గ్రామంలోని గాంగేశ్వర స్వామి ఆలయంలో, జిలకరగూడెం గ్రామంలోని బౌద్ధారామాల వద్ద, ఏ పంచాయితీలో చూసినా, గ్రామంలో చూసిన కార్తీక మాస సౌభాయామానంగా వెలుగొందుతుంది. శివాలయంలో అభిషేకాలు అందుకున్న పరమేశ్వరుని దర్శించుకుని ఆశీర్వాదం పొందుతున్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందించడం తుంది . ఆలయాల గ్రామాలు అభివృద్ధి చెందాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలతో సకల సిరి సంపందలు కలిగి ఆనందంగా ఉండాలని ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలు తుఫాన్ నుండి గట్టెకించాలని మనస్ఫూర్తిగా దేవత మూర్తులను వేడుకోవడం విశేషం. అటు విష్ణు ఆలయాలు ఇటు శివాలయాలు కూడా విద్యుత్ కాంతులతో మెరుస్తున్నాయి.

## జిల్లాలో ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించాలి

### విద్యార్థులు ఆదర్శవంతమైన వ్యక్తులుగా సమాజంలో నిలబడాలి

### జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ క్యాంప్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఆల్ ఫెయిత్ ప్రేయర్ చేసి , స్కౌట్ మరియు గైడ్ విద్యార్థులకు శిక్షణ సర్టిఫికెట్లు ఇచ్చారు. జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించాలని, విద్యార్థుల్లో క్రమశిక్షణకు ఇది అత్యవసరమని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో అనేక రుగ్మతలను తొలగించడానికి దోహదం చేస్తుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ మాట్లాడుతూ ప్రతి స్కౌట్ విద్యార్థి ఆదర్శవంతమైన వ్యక్తిగా సమాజంలో నిలబడాలని దేశభక్తి, సేవ, క్షమ లక్ష్యాలుగా పనిచేయాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గణేష్ కుమార్, కో ఆప్షన్ నెంబర్ రామకృష్ణ , శిక్షణ అధికారులు ప్రసాద్, ధనలక్ష్మి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, దుర్గారాణి, సౌజన్య పాల్గొన్నారు.



## ఎంపీ క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

### ఎంపీ క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్

### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలపై అధికారులతో మాట్లాడిన ఎంపీ.

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎంపీ వివిధ నియోజకవర్గలనుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సమస్యలను సావధానంగా విన్న ఎంపీ తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆనంతరం వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.50,15,862 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించిన ఎంపీ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సమస్యలతో వైద్యం కోసం ఇబ్బందిపడుతున్న వారికి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందించడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఒకపక్క వర్షం పడుతున్నప్పటికీ, గ్రీవెన్స్ కోసం భారీగా తరలివచ్చిన ప్రజలతో ఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది.

## తుఫాను ముప్పు, సహాయ చర్యలపై సమీక్షా సమావేశం హజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### వచ్చే రెండు రోజులు తుఫాన్ తీవ్రత, అప్రమత్తంగా ఉండండి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



రాష్ట్రానికి 'మొంథా' తుఫాను ముప్పు పొంచివున్న నేపథ్యంలో జిల్లాలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు కలెక్టరేట్ లో తుఫాన్ పరిస్థితిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఆనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే భారీ వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం తుఫాన్ మరింత తీవ్ర ప్రభావం చూపించనుందని ఐఎండీ హెచ్చరికలు ఇచ్చినందున ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా కొల్లేరు, ఉప్పుటేరు తీర గ్రామాలపై మరింత దృష్టి పెట్టాలని, శుద్ధి చేసిన తాగునీరు, పాలు, పాల పొడి, అత్యవసర మైన మందులు, ఆహార సరఫరా అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీ సూచించారు. ఆర్ అండ్ బీ, జలవనరులు, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరిస్థితులను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం సమీక్షిస్తున్నారని, వాతావరణ శాఖ, ఆర్ టి జి ఎస్ నుంచి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించాలని కోరారు. తుపాను ప్రభావంతో వచ్చే రెండు రోజులు తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని, పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్స్, స్తంభాల కింద నిలబడకూడదని ప్రజలను కోరారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ o91 96181 94377, o91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కోటి సంతకాల సేకరణలో భాగంగా ఏలూరు లో సంతకాలు సేకరిస్తున్న...

### ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ అధ్యక్షతన,జిల్లా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని ఏలూరు టౌన్ లోని పాత పాండురంగ థియేటర్ సెంటర్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాధితులుగా ఏలూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు (డి ఎన్ ఆర్) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని వారి అభిప్రయాన్ని కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతను సంతకాల రూపంలో తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానుల తోపాటు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి హోదా నాయకులు కూడా పాల్గొన్నారు.

## వర్షాలతో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

ప్రజాభూమి చింతలపూడి ప్రతినిధి

అధిక వర్షాలతో వేరుశనగ పంటలలో రైతులు కొన్ని జాగ్రత్తలు చేపట్టవలసిన ఉందని చింతలపూడి మండలం అగ్రికల్చర్ ఏవో మురళి కృష్ణ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణ రైతులకు పలు సూచనలు అందించారు.వేరుశనగ పంట కాయ ఏర్పడే దశ నుండి పంట తీత దశ వరకు ఉండే రైతులు సాధ్యమైన చోట పొలాల నుండి అదనపు నీటిని, వెంటనే తీసివేయాలని అన్నారు.ఈ సమయంలో ఆకుమచ్చ, తేగుళ్లను నియంత్రించడానిక తెబ్యూకొనజోల్ 1మిల్లి లీటర్ లేదా హెక్స్ కోన జోల్ 2 మి. లీ./ లీటరు నీటికీ చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఇనుము లోపాని సరిచేయడానికీ అన్నభేది 5 గ్రా.o నిమ్మ ఉప్పు 0.5 గ్రా./ లీటరు చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని అన్నారు. వరి పంట నీళ్లల్లో తడిచినచో నీటిని సాధ్యమైనంత వరకు నీటిని తొలగించాలి అని, ప్రొపి కోన జో ల్ ఎకరానికి రెండు వందల మిల్లీ లీటర్ల పిచికారీ చేయాలని ,అపుడు గింజ రంగు మారకుండా,పాడవకుండా,తెగులు రాకుండా ఉంటుంది అని మురళీ కృష్ణ సూచించారు.

## ఈ రహదారి అందరికీ అవసరమే,!అయినా పట్టించుకోరు

ప్రజాభూమి ,వేలేరుపాడు



మండల కేంద్రమైన వేలేరుపాడు సంత బజారు సెంటర్లో, బైపాస్ రహదారి అందరికీ అవసరం. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరు ఆ రహదారిని పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రతి శుక్రవారం వారపు సంత ప్రధాన రహదారిలో నడుస్తూ ఉంటుంది. ఆ సమయంలో వ్యవసాయ అవసరాల నిమిత్తం పలు వాహన దారులు అటుగా వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంటుంది. ఆ సమయంలో ట్రాక్టర్లు, ఆటోలు సంత జరిగే సమయంలో నడిచే పరిస్థితి ఉండక, గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది. అటువంటి సమయంలో అదే రహదారికి





కూత వేటు దూరంలో మసీద్ బజారుగా పిలవబడే, బైపాస్ రహదారి ఉండగా, దాన్ని పట్టించుకునే నాధుడు లేకపోవడంతో ప్రధాన వీధి గుండా నానా అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఎందరికో అవసరమగు మరో రహదారి ఉన్నప్పటికీ దాన్ని మరమ్మతులు చేయడంలో గ్రామపంచాయతీ తో సహా, మండల అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇదే రహదారిలో ముస్లిం సోదరుల మసీదు సైతం ఉంది. ఈ రహదారిని మసీదు రహదారి అని కూడా పిలుస్తూ ఉంటారు. ఈ రహదారిని పట్టించుకునే వారు లేక గుంతల మయంగా మారి ఏ వాహనం అటుగా వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఎన్నో గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండటం జరుగుతుంది. అందరికీ ఉపయోగపడే ఈ రహదారిని మరమ్మతులు చేపించి ప్రజల కష్టాలు తొలగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తుఫాన్ హెచ్చరికలను బేకాతర చేస్తున్న సంచార జాతులు



ప్రజా భూమి, కామవరపుకోట

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కామవరపు కోట వీరభద్ర స్వామి కోటగట్టు ప్రాంగణంలో టెంట్లు వేసుకుని ఉన్న నిరుపేదలకు రక్షణ చర్యలు ఏవి? తుఫాన్ హెచ్చరికలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఒకవేళ తుఫాను ఎక్కువ తీవ్రత దాల్చితే వారి పరిస్థితి ఏమిటి? జిల్లా అధికార యంత్రాంగం ఇటువంటి వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు కదా? స్థానిక రెవెన్యూ అధికారులు వీరిని తరలించాలి.జిల్లా వ్యాప్తంగా అనేక మండలాలలో మైకు ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తుంటే మన కామవరపుకోటలో అధికారులు మైఖేల్ ద్వారా చేపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయట్లేదు.గాలి వర్షం ఎక్కువ అయితే ఇక్కడ గుడారాలు వేసుకున్న వారి పరిస్థితి ఏమిటి?ఇప్పటికైనా సంచారజాతులు వారిని తక్షణం పుంద్రా వాస కేంద్రాలకు తరలించారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలి.

## భీమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తగా చింత ఆదిశేషు



ప్రజా భూమి ప్రతినిధి: ఆకివీడు

ఆకివీడులో పురాతన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తగా చింత ఆది శేషు నియమితులయ్యారు. ఈ సందర్భంగాఆకివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా వెంకట్రావు, మరియు గౌడ సంఘ నాయకులు, కౌన్సిలర్ కట్టా రవి ఆధ్వర్యంలో పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాపై ఇంతటి అభిమానం చూపిన బిజెపి మరియు గౌడ సంఘ నాయకులకు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు... తెలియజేశారు.

## మొంథా తుఫాన్ కారణంగా జాగ్రత్తలు తీసుకోండి

### మున్సిపల్ ఛైర్పర్సన్ బత్తిన లక్ష్మి



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

పట్టణ ప్రజలు అప్రమత్తంముగా ఉండాలని ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడం జరిగింది ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ పట్టణం లో ఉన్న భారీ హోర్డింగ్స్ తీసివేయాలని లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని చెరువుల దగ్గర ఉన్న ప్రజల్ని పునరావాస కేంద్రాలకు మార్చాలని ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది కలగకుండా చూడాలని ఎటువంటి ఇబ్బంది ఎదురైనా ఎమ్మటే స్పందించాలని మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ని ఏఈ ని శానిటేషన్ ఇన్స్పెక్టర్ ని టౌన్ ప్లానింగ్ వారిని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు కమిషనర్ కేవీ రమణ అచ్చిరాజు మాధవ్ బత్తిన చిన్నా డీపీఓ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి విజ్ఞప్తి



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ దెందులూరు కొఠారు అబ్బాయి చౌదరి సూచించారు. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ అనూషకు అభినందనలు

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

తుఫాను ప్రభావంతో దెందులూరు గుండేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది . ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ అనూష సహాయక చర్యలు చేపట్టారు.వాగు దాటాల్సిన బాలింత, చిన్నారులను అనూష వాహనాన్ని ఏర్పాటు చేసి గమ్యస్థానాన్ని చేరటానికి చర్యలు తీసుకున్నారు. బాలింత కుటుంబ సభ్యులు, బంధువులు కలెక్టర్ అనూషను అభినందించారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 28 అక్టోబర్, 2025

## తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రానికి తరలిస్తున్న అధికారులు

మామిడికుదురు, ప్రజా భూమి ప్రతినిధి



"మొంథా" తుఫాను ప్రభావం వలన మామిడి కుదురు మండలం కరవాక గ్రామం సునామి కాలనీ నుండి తాటాకు ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. వారికి తుఫాను పునరావాస కేంద్రాలలో త్రాగునీరు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగినది. పంచాయతీ సెక్రటరీ ఎన్ సుమవి, వీఆర్వో కే ఎన్ అర్ శ్రీనివాస్, ఆశ వర్కర్ లంకేదేవి, పంచాయతీ సిబ్బంది ఎం ఏడుకొండలు పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని, దయచేసి తుఫాను సమయంలో బయట సంచరించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలులో పాల్గొనడానికి హిందూ బంధువులు కదిలి రావాలి

### భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి


ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట



జగ్గంపేటకు చెందినతెలుగుదేశంయువనాయకులు సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ అధ్యక్షులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు పాల్గొనాలని పిలుపునిచ్చి మాట్లాడుతూ హిందూ బంధువులారా, మన కాకినాడ జిల్లాలో తుఫాను ప్రభావం పెరుగుతుంది, ఏలేరు కాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది, కాలవ పరిసర ప్రాంతాలు ముంపుకి గురయ్యే అవకాశాలు ఉన్నాయి, ఈ పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ అసౌకర్యం కలిగిన, మన హిందూ బంధువులందరూ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి, మానవసేవే మాధవసేవ అనుకుని, మానవత దృక్పథంతో ప్రతి ఒక్క హిందూ బంధువులు సేవలు అందించవలసిన అవసరం ఎంతో ఉంది, ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండి, ముఖ్యంగా మన కాకినాడ జిల్లా ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ ధర్మ పరిషత్, మిగతా మన హిందూ సంస్థలు అందరూ కూడా సేవలు అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు.

## నూతిలో దొరికిన దేవుడు విగ్రహాల విషయంలో ఒకటైన జల్లూరు గ్రామ ప్రజలు

ప్రజా భూమి ప్రతిని పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రూరల్ జల్లూరు గ్రామంలో200 సంవత్సరాల క్రితం తమ గ్రామంలో చేరువు తవ్వుతుండగా రెండు విగ్రహాలు అలాగే స్థానిక పోలేరమ్మ గుడి వెనుక నూతిలో దొరికిన మరో విగ్రహం తో కలిపి మూడు విగ్రహాలను మార్కండేయ స్వామిగా తదుపరి శ్రీ చంద్రప్రభ స్వామి శ్రీ శాంతి నాథ స్వామి. శ్రీ ధర్మనాథ స్వామి. ల విగ్రహాల కు జల్లూరు గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిత్య దూపదీప నైవేద్యాలను సమర్పిస్తూ పూజించుకునే గ్రామస్తుల తమ ఆధ్యాత్మిక ఆస్తిగా భావించే విగ్రహాలను నేడు కొంతమంది పురావస్తు శాఖ అధికారులు మరి కొంతమంది జాయిన్లు వచ్చి ఆ విగ్రహాలను ఇక్కడి నుండి తరలించే ప్రయత్నం చేయడంతో గ్రామస్తులంతా రాజకీయాలకు అతీతంగా ఏకతాటి పైకి వచ్చి నేడు సమావేశాన్ని ఏర్పరచుకుని ఎట్టి పరిస్థితులలోనూ ఇక్కడి నుండి ఈ విగ్రహాలను తరలించే ప్రయత్నం ఎవరు చేసిన ఊరుకోమని తమ ఆధ్యాత్మిక ఆస్తిని తమ ఊరు దాటనివ్వమని అందుకు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఐక్యంగా ఎదుర్కొంటామని ఇక్కడే ఈ దేవతామూర్తులకు ఆలయం నిర్మించి కొలుచుకుంటామని ఇందులో ఎలాంటి మార్పు లేదని ఈ విషయంపై అధికారికంగా రాజకీయపరంగా ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా తలవుగ్గేది లేదు అని తామంతా నిర్ణయించుకున్నామని తెలిపారు..



ఇది ఇలా ఉండగా నిన్న ఈ విగ్రహాలను పురావస్తు శాఖ అధికారులు కొంతమంది జైనులు వచ్చి పరిశీలించి ఈ విగ్రహాలను ఇక్కడి నుండి తీసుకువెళ్లి మరోచోట జరిగిన సంప్రదాయంలో దేవాలయానికి నిర్మించు కోవాలని చూస్తున్నారు అని ఎందుకు గ్రామస్తులు ఎట్టి పరిస్థితులలోనూ ఇక్కడ నుండి విగ్రహాలను కదిలించేది లేదు అని ఇలా ఇరువురు ఆ విగ్రహాల విషయంలో ఎవరు కారే వెనక్కి తగ్గని నేపథ్యంలో స్థానికంగా ఈ విషయం ఆసక్తికరంగా మారింది

## ముంధా తుఫాన్ నేపథ్యంలో మండల అధికారులు అప్రమత్తం..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ముంధా తుఫాన్ నేపద్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో రెవెన్యూ,మండల పరిషత్ పోలీస్ అధికారులు సోమ వారం అప్రమత్త మయ్యారు.



ఏలేశ్వరం మండలం లో అధికారులు ముందస్తు చర్యలో భాగంగా తుఫాను ప్రభావ ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏలేశ్వరం వద్ద గల అప్పన్నపాలెం బ్రిడ్జిని స్థానిక ఎమ్మార్వో సోమవారం తమ సిబ్బంది తో పరిశీలించారు. బ్రిడ్జ్ కృంగడంతో దాని పై రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు.పలు గ్రామాలలో ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవోలు రవికుమార్ వర్మ అవగాహన కల్పించారు.ఏలేశ్వరం మండలంలో 19 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వెల్లడించారు. మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయట ప్రాంతాల్లో తిరగవద్దని వారు హెచ్చరించారు.

## మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యాటక పర్యటన రద్దు

### ముంబయిలోని గోరేగావ్ లో ఇండియా మారిటైమ్ వీక్ -2025 కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న మంత్రి దుర్గేష్ మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తిరిగి రాజమండ్రికి పయనం

రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి



మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యాటక పర్యటన రద్దయింది. ముందుగా నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 27 నుండి 31 వరకు ముంబయి గోరేగావ్ లోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో భారత ప్రభుత్వ ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో జరుగనున్న ఇండియా మారిటైమ్ వీక్ (ఐఎమ్ డబ్ల్యూ)-2025 సమావేశానికి హాజరయ్యేందుకు మంత్రి కందుల దుర్గేష్ ముంబయి బయలుదేరారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తన పర్యాటక ప్రయాణాన్ని రద్దు చేసుకొని హైదరాబాద్ నుండి రాజమహేంద్రవరం తిరుగు ప్రయాణమయ్యారు. సాయంత్రం నుండి మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. క్రూయిజ్, ప్యాసింజర్ ఎకానమీ, ప్రపంచ ఉత్తమ పద్ధతులు, పర్యాటక ప్రాంతాలను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే అంశాలు, పోర్ట్ ఆధారిత పర్యాటకం, డిజిటలైజేషన్, రివర్ క్రూయిజ్, సుస్థిర ప్రయణీకుల ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై జరిగే ప్రత్యేక చర్చలో మంత్రి దుర్గేష్ పాల్గొనాల్సి ఉంది.. కానీ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేందుకు తిరిగి రాజమహేంద్రవరం చేరుకోనున్నారు. ఈ కార్యక్రమానికి నౌకాశ్రయాలు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్విత్య శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెవెన్యూవిభాగం, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, పర్యాటక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు మరియు ప్రముఖ గ్లోబల్ క్రూయిజ్ లైన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు హాజరుకానున్నారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు సోమవారం వేకువ జామున శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్లను దర్శించుకున్నారు. మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ, కుంకుమ ప్రసాదాలను వీరికి ఆలయ అధికారులు అందజేశారు. పరమేశ్వరుడి కృపాకటాక్షాలతో ముంతా తుఫాన్ ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలిగించకుండా తీరం దాటాలని కోరుకున్నామని నవీన్ లక్ష్మీదేవి దంపతులు తెలియజేశారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధిజగ్గంపేట.



జగ్గంపేట కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందినఈవారం అన్న క్యాంటీన్ దాత జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులుఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ శ్రీనివాస్ చౌదరి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, షేక్ వల్లి, పుర్రె వీరబాబు, అప్పాజీ, కే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్వరంతో మారుమోగిని పాదగయాక్షేత్రం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పాత గేయ పుణ్యక్షేత్రంలో హర హర మహాదేవ శంభో శంకర అంటూశివ నామంతో స్వరంతో మారుమోగిన పాద గయ క్షేత్రం.పరమ పవిత్ర మైన కార్తీక మాసం మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా పిఠాపురంలోని సుప్రసిద్ధ శైక్షేత్రం స్వయంభు శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ ఉమా ఉక్కుడేశ్వర స్వామి దేవస్థానం పాదగయా మహా పుణ్యక్షేత్రంలో తెల్లవారుజామునుండే వందలాదిమంది భక్తజనులు పాదగయా పుష్కరిణిలో పుణ్య స్నానాలను ఆచరించి కార్తీకదీపాలను వెలిగించుకుని సాలగ్రామ దానం దీపదానం స్వయంపక దానం మొదలైన పుణ్య క్రతులను నిర్వహించి స్వయంభు శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకాలను శుద్ధ జలాభిషేకాలను నిర్వహించుకుని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పదవ శక్తిపీఠ అధిష్టాన దేవత శ్రీ పురుగూతిక అమ్మవారికు ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించుకుని హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంతో భక్తి తన్మయత్వంతో హరనామస్మరణ చేస్తూ స్వామి అమ్మ వార్ల తీర్థప్రసాదాలను సేవించి తరించారు.ఆలయ వేద పండితులు అర్చక స్వాములు స్వామివారికి నమ్మక చమకాలతో వృద్ధాభిషేకాలు అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శింప చేయిస్తున్నారు. అచంచలమైన భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్న భక్తజన సందోహం వారు వెలిగించిన భక్తి దీపాలు స్వామివారి దివ్యభిషేకాలు అమ్మవార్ల చిరు మందహాస దర్శనాలు దీప దానాల సాలగ్రామ దానాలు మార్మోగిన హరనామ స్మరణలతో ఆలయ మంతట ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## తుఫాను పునరావాస కేంద్రంలో సహాయక చర్యల్లో పాల్గొన్న ఓడలరేవు పంచాయితీ, ఆరోగ్య సిబ్బంది



అల్లవరం, ప్రజా భూమి ప్రతినిధి.

"మొంథ" తుఫాను కారణంగా అల్లవరం మండలం వాడల రేవు తుఫాన్ షెల్టర్ నందు ముంపు ప్రాంతంలో ఉన్న తాటాకు ఇళ్లల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలను తుఫాన్ షెల్టర్ కు తరలించి వారికి మంచినీరు భోజన వసతి కల్పించుటలో పంచాయతీ అధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది నిమగ్నమైనారు. ఈ గ్రామంలో 51 తాటాకు ఇళ్లు కలిగి ఉన్నారు. ఈ కుటుంబాల వారిని తుఫాను షెల్టర్ కు రావాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ తుఫాను వల్ల ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. వీఆర్వో మెట్ల బాల నరసింహమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ కాట్రు కరుణామయి, సి హెచ్ ఓ సిహెచ్ దివ్య, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ టి బాలయోగి, సంఘమిత్ర జి హిమబిందు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాదగయా క్షేత్రాన్ని సందర్శించిన ముమ్మిడివరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పరమ పవిత్రమైన శ్రీ ఉమా కుక్టేశ్వర స్వామి వారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు దర్శించి ముమ్మిడివరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు కుటుంబ సమేతముగా పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాద గయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు,ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి, అర్చకులు, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం నియోజకవర్గంఉప్పలగుప్తం మండలం వానపల్లి పాలెంమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నఉప్పలగుప్తం మండల అధ్యక్షులు బద్రి బాబ్జి , సలాది సతీష్ ,యర్రం శెట్టి రామచంద్ర రావు,గ్రామ కమిటీ నల్లా నాయుడు , నల్లా ఆదినారా యణ , జిల్లా ఆర్టిఐ నల్లా సూర్యప్రకాష్, జిల్లా విద్యార్థి విభాగ మెంబెర్ డి రామస్వామి,నల్లా ప్రసాద్,బూత్ కన్వీనర్ మెట్ల శ్రీను వాసరావు, విద్యార్థి యువజన విభాగం కుంచె అర్జున్ రావు, మండల %ఎ% సెల్ దోనిపాటి. వెంకటేశ్వరావు, వల్లూరి ఏడుకొండలు, యం. శ్రీనివాసరావు, జొన్నాడ రమణ, పల్లి చంద్ర రావు, నల్లా భద్రం,దుర్గారావు, ఆకుల దుర్గాప్రసాద్ తదితరులున్నారు.



## రైతులు మొంథా తుఫాను పై అప్రమత్తంగా ఉండాలి

### ఏలేశ్వరం మండల ఉద్యాన శాఖ అధికారి దివ్యశ్రీ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

'మొంథా తుఫానుప్రభావంతో అధిక గాలులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో మండల ఉద్యాన శాఖ అధికారి కె. దివ్యశ్రీ,పలు గ్రామాల్లో పంటలను సహచర సిబంధితో పరిశీలించారు. తీవ్రమైన గాలులు మరియు అధిక వర్షాలుతో అక్టోబర్ 27 న కాకినాడ సమీపంలో ముంతా తుఫాన్ తీరందాటే అవకాశం ఉన్నందున,రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యానవన పంటలైన అరటి బొప్పాయ కూరగాయలకు రైతులకుతుఫాన్ వల్ల సంభవించే నష్టాన్ని నివారించడానికి రైతులు తక్షణమే ఈ క్రింది రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అరటి పంటకు తీసుకోవలసిన రక్షణ చర్యలు,వివరించారుగలలు ఉన్న మరియు ఎత్తుగా పెరిగిన అరటి చెట్లకు వెదురు కర్రలు, లేదా కలప స్తంభాలతో రెండు వైపులా గట్టిగా ఊతం ఇవ్వాలని తెలిపారు.కోతకు సిద్ధంగా ఉన్న గెలలను అవకాశం ఉంటే కోసి సురక్షితమైన ప్రదేశానికి తరలించాలన్నారు.గాలి తాకిడిని తగ్గించడానికి ఎండిన లేదా పూర్తిగా వంగిపోయిన పాత ఆకులను జాగ్రత్తగా తొలగించాలనితోటల్లో నీరు నిలవకుండా ఉండేందుకు మురుగు కాలువలను లోతుగా త్రవ్వి సిద్ధం చేయాలన్నారు.బొప్పాయి పంట పట్ల అప్రమత్తంగా ఉండాలనిపక్వానికి వచ్చిన లేదా పూర్తిగా పెరిగిన బొప్పాయి కాయలను తక్షణమే కోసి భద్రపరుచుకోవాలన్నారు.మధ్య వయస్సులో ఉన్న లేదా ఎత్తుగా ఉన్న మొక్కలు గాలికి విరిగిపోకుండా బలంగా కర్రలతో కట్టాలని సూచించారు. బొప్పాయి మొక్కల మొదళ్ల వద్ద నీరు నిలవకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.కూరగాయల పంటలు టొమాటో వంకాయ, బెండ, మిరప వంటి పంటలలో కోతకు సిద్ధంగా ఉన్న కాయలు, పండ్లను తక్షణమే కోసి సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు,తీగజాతి కూరగాయలు (బీర, కాకర, సొర) ఉన్న పందిళ్లు గాలికి కూలిపోకుండా స్తంభాలను, తీగలను గట్టిగా కట్టి భద్రపరచుకోవలన్నారు. తుఫాను ముందు లేదా సమయంలో ఎలాంటి పురుగు మందులు/ఫంగిసైడ్స్ పిచికారీ చేయరాదన్నారు.ముఖ్యంగా తుఫాను ప్రభావం మొదలైన తర్వాత పొలాల్లోకి రైతులు వెళ్లడం ప్రమాదకరమని రైతన్నలు తమ ప్రాణాలకు పశు వులకు రక్షణ కల్పించుకుంటూ పైన తెలిపిన చర్యలను తుఫాన్ మొదలవ్వక ముందే పూర్తి చేయాలని కోరారు.ఏదయినా నష్ట సంభవిస్తే సహాయం కోసం ఉద్యాన శాఖ అధికారులను, రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించాలని ఏలేశ్వరంఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ తెలిపారు.





## తాగి రోడ్డు ఎక్కితే... తాట తీస్తాం

### - గుంతకల్లు డిఎస్పీ ఏ. శ్రీనివాస్



ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:
తాగి రోడ్డు ఎక్కితే తాట తీస్తామని గుంతకల్లు డిఎస్పీ ఏ.. శ్రీనివాస్ పేర్కొన్నారు. కర్నూలు శివారులో చోటు చేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం దేశాన్ని కుదిపేసింది. మద్యం తాగిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని చనిపోవడం.. అతని ద్విచక్ర వాహనంపై నుంచి బస్సు వెళ్లడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గుంతకల్లు సబ్ డివిజన్లో పోలీసుల ప్రభుత్వం అయ్యారు. ఈ విషయమై గుంతకల్లు డిఎస్పీ ఏ. శ్రీనివాస్ సోమవారం తనను కలసిన 'ప్రజా భూమి' ప్రతినిధితో మాట్లాడారు. గతంలో సెలవు రోజులు, ముఖ్యమైన దినాల్లో మాత్రమే తనిఖీలు చేసేవారు. ఇకపై ఈ తనిఖీలు రోజు చేపట్టేలా సన్నద్ధమవుతున్నామన్నారు. ఈ క్రమంలో మద్యం తాగి రోడ్డు ఎక్కితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. గుంతకల్లు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 12 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా విధిస్తున్నారు. ఎలాంటి రికార్డులు లేకుండా, మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఇలాంటి కేసులు సోమవారం ఒక్కరోజు మాత్రమే గుంతకల్లు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఒకరోజు మాత్రమే 145 కేసులు నమోదు అయ్యాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇప్పటికే ప్రధాన రహదారుల్లో ఉదయం 2 నుంచి 4 గంటల మధ్య వాహనాలు వాహన చోదకులకు స్టాప్, వాష్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం తనిఖీలు చేస్తున్నామన్నారు. తాగి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అనాధ ఆశ్రమం లో హిజ్రాల సేవా కార్యక్రమం



ప్రజాభూమి,ధర్మవరం
ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమంలో హిజ్రాలు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ సంఘం ప్రెసిడెంట్ రాష్ట్ర నాయకురాలు ఆశీపమ్మ పుట్టిన రోజు సందర్భంగా అనాధ ఆశ్రమంలో స్వీట్లు పండ్లు పంచిపెట్టి వంట సరుకులు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి, కావేరి, ఇందు, స్మిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమర యోధులు వి. యన్. రెడ్డి మృతి

### -నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం సమీపంలోని కర్ణాటక వెంకటాపురం లో నివాసముంటున్న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బి.ఎన్.రెడ్డి (103) సోమవారం మృతి చెందారు. స్వాతంత్ర సమరయోధులు కల్లూరు సుబ్బారావు, ఎఏం లింగన్న సమకాలికులైన వియన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఇటు ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాలకు చెందిన అనేకమంది ప్రముఖులు, రాజకీయ, కార్మిక, సంఘాల నాయకులు వెంకటాపురం చేరుకుని ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఎంతో సామాజిక స్పృహతో గత శతాబ్దపు జీవన విధానాన్ని ఇప్పటి తరానికి వారధిగా అందించిన గొప్ప మానవతా వాది వి.ఎన్.రెడ్డి అంటూ తపన సాహిత్యవేదిక ఆధ్వర్యంలో విఎన్ రెడ్డి పట్ల సడ్లపల్లె చిదంబరరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు శ్రీనివాసులు, చైతన్యం గంగిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## విద్యార్థులు సేవాభావాలను పెంపొందించుకోవాలి

### -ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్




ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థులు, యువత సేవాభావాలను పెంపొందించుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో స్థానిక ఆరవవార్డు గుడ్డంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి, యువత సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వారం రోజులు పాటు జరిగే ఈ ప్రత్యేక శిబిరంలో దుర్గాబాయి దేశముఖ్ మున్సిపల్ ప్రాథమిక ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాల, భవిత కేంద్రం పరిసర ప్రాంతాలు, ఎం.జి.ఎం క్రీడా మైదానం పరిసర ప్రాంతాల్లో దట్టంగా పెరిగిన కంప చెట్లు, పిచ్చి మొక్కల్ని తొలగించేందుకు ప్రణాళికలు వేయడం అభినందనీయమన్నారు. ఒక యన్.యస్.యస్ యూనిట్ దాదాపు 5 ప్రాంతాలను ఎంపిక చేసుకోవడం వారి సేవా భావానికి నిదర్శనమన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వారం రోజులు పాటు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దుర్గాబాయి దేశ్ ముఖ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పరిశుభ్రత పనులు చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, భవిత సెంటర్ ఇన్చార్జ్ లలిత, ఐక్య కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మి, అధ్యాపకులు రమేష్, ప్రకాష్ రావు, పార్వతి, ఎన్ఎస్ఎస్ పిఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బీ. నరసింహులు, కళాశాల సిబ్బంది భార్గవి, శ్రీకాంత్ సిద్ధప్ప పాల్గొన్నారు.

## బీసీ నిరాహార దీక్షను జయప్రదం చేయండి: జయశ్రీ





ప్రజాభూమి, ధర్మవరం
తిరుపతి అన్నమయ్య సర్కిల్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ఈ నెల 29న నిర్వహించే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని బీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకారపు జయశ్రీ పిలుపునిచ్చారు. ధర్మవరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ ఆమె మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లులలో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జన గణనం నిర్వహిస్తున్న ప్రభుత్వం కుల జననం నిర్వహించి బీసీ మహిళలకు రిజర్వేషన్ ద్వారా ఓబీసీ లోకి చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 34% రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందన్నారు. ఈ బిల్లు గత 30 సంవత్సరాలుగా జరుగుతూ ఉన్న చరిత్ర అని ఆమె పేర్కొన్నారు. అందులో ఓబీసీ క్యాటగిరి ఇవ్వరు. నిష్పక్షపాతంగా కులాల బీసీ కేటగిరి వైజ్ గా బీసీ మహిళలకు ఇవ్వాలన్నారు. గతంలో విజయవాడ విశాఖపట్నంలో ఈనెల 29న బుధవారం తిరుపతిలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతున్నామన్నారు. చట్టసభలో అగ్రకులాల మహిళలే వచ్చి కూర్చుంటారన్నారు. దానివలన చారిత్రాత్మకంగా తప్పు చేసిన వారు అవతరన్నారు. గత 60 ఏళ్లుగా స్వతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలంతా ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బీసీ నాయకులందరూ తిరుపతిలో నిర్వహించే ఒక్కరోజు రిలే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత నాగరాజు, బీసీ నాయకులు మల్లన్న, గడ్డం పార్ధసారథి, రేగాటిపల్లి రవి, శశి, శీనా తదితరులు పాల్గొన్నారు

## పార్టీలకు అతీతంగా ప్రజల సేవే మా ఎజెండా - మంత్రి సత్య కుమార్

### ప్రజల ఆరోగ్యమే ప్రధానం - రాజకీయాలు పక్కన పెట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ప్రజాభూమి,ధర్మవరం
ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లెక్కచేయకుండా, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడమే తన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మరోసారి చాటిచెప్పారు. ధర్మవరానికి చెందిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్త చందమూరు నరేంద్ర రెడ్డి భార్య చందమూరు హరిత ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ద్వారా పంపించబడింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఆ దరఖాస్తు పరిశీలించి రూ.1.57 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆ వైయస్సార్సీపి కార్యకర్త ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ .... ఆరోగ్య సమస్యలు, జీవన పరిస్థితులు ఎవరి పార్టీని చూసి రావు. పార్టీలు ముఖ్యం కాదు, మనిషి ఆరోగ్యం ముఖ్యం అని మా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ చెబుతుంటారు. ఆయన దృష్టిలో పార్టీలు కాదు, మనిషే ప్రధానమైనవాడు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికి సహాయం అందించడం, వారిని ఆరోగ్యంగా నిలబెట్టడం ఆయన ప్రధాన లక్ష్యం. నా నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యను ముందుండి పరిష్కరించడమే మా ఎజెండా అని మంత్రి సత్య కుమార్ స్పష్టంగా చెప్పారు, అని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాష్ట్ర స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సదుపాయాలు ఎవరి పార్టీ కార్యకర్తైనా సమానంగా అందించాలనే దృక్పథంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, శ్రీనివాసులు, కొంక నాగర్జున, పెద్దకోట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి -పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని బీసీ బాలుర కళాశాలల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి కోరారు. సోమవారం వసతి గృహం వద్ద సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ బాలుర కళాశాల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందన్నారు. దీంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు తెలిపారు. అయిప్పటికీ అటు ప్రభుత్వం ఇటు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అమలు చేయాలన్నారు. అదే విధంగా జిల్లావ్యాప్తంగా అనేక వసతి గృహాలకు రెగ్యులర్ వార్డెన్లు లేకపోవడంతో వసతి గృహాల నిర్వహణ కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేసి వసతి గృహాల్లో నెలకొన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించి పేద విద్యార్థుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏ.ఎస్.డబ్ల్యూ. లీలావతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పిడిఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

## చింత చెట్టును వేర్లతోపాటు పెకలించిన గుర్తుతెలియని వ్యక్తులు

### పట్టించుకోని అటవీశాఖ అధికారులు



ప్రజాభూమి,లేపాక్షి:
మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రక్కన ఉన్న చింత చెట్టును జెసిబి తో వేళ్ళతోపాటు పెకలించి రోడ్డు ప్రక్కన వేశారు. మండలంలో ఇప్పటికే కొన్ని చెట్లకు అనుమతులు తీసుకొని చింత తోపులు కొట్టివేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ పచ్చని చింత చెట్టును విద్యుత్ వైర్లకు అడ్డుగా వస్తోందని పెకలించి వేసినట్లు కొందరు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా తాము ఎక్కడా చింత చెట్టు కొట్టలేదని పేర్కొన్నారు. అవసరమైతే విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగిస్తామని ఏఈ పేర్కొన్నారు. ఇక ఈ చింత చెట్టును తొలగించిన వారు ఎవరనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు విచారణ జరిపి చింత చెట్టును తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామీణ సమస్యల పరిష్కారం కోసమే పల్లెబాట

### - ఎమ్మెల్యే పి ఏ సురేంద్ర



ప్రజాభూమి,లేపాక్షి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు, మౌలిక సదుపాయాల కల్పనకు పల్లెబాట కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పిఏ సురేంద్ర పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలను సందర్శించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని బిసల మానేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అన్ని వీధులను రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై గ్రామ, వీధి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వాసులు రహదారులు, డ్రైనేజీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని సమస్యలను నమోదు చేస్తామన్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలను కూడా తయారుచేసి ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టి సారించారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అశ్వర్థ నారాయణ, సంజీవ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున





ప్రజాభూమి, హిందూపురం టౌన్
పురపాలక సంఘ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని కమిషనర్ ప్రారంభించి, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి పురపాలక శాఖ ఒక అధికారి పాల్గొనేవారని, అయితే కలెక్టర్ సూచనల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తీసుకోవడంతో పాటు వాటిని త్వరతగతిన పరిష్కరిస్తామన్నారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రజలు పురపాలక శాఖ తరపున ఏ సమస్య ఉన్న నేరుగా ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరై వారి సమస్యలను విన్నవించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, డీఈలు, ఏఈలతో పాటు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పి ఏ, టిడిపి పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు!



ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి
స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ బాలాజీ, హిందూపురం టిడిపి పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పిఏ బాలాజీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కార్యాలయంలో జరగగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ



శ్రేణులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేకునందమూరి బాలకృష్ణ కు అత్యంత సన్నిహితుడైన డాక్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.. అదేవిధంగా ఇటీవల పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన ప్రెస్ వెంకటేష్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో జరగగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉగ్రదాడి పరిస్థితులపై ఒంటిమిట్టలో అక్టోపస్ మాక్ డ్రిల్

## - అన్ని శాఖల సమన్వయంతో విస్తృత శిక్షణ

- ప్రజల్లో అప్రమత్తత, శాఖలలో సమన్వయం పెంచడమే లక్ష్యం - అక్టోపస్ డీఎస్పీ కృష్ణ
- ఉగ్రదాడి సన్నివేశంలో విభాగాల ప్రతిస్పందనను పరీక్షిస్తున్న అధికారులు





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఉగ్రదాడులు లేదా ఒకేసారి పలు చోట్ల భారీ సంఘటనలు జరిగితే ఎలా ప్రతిస్పందించాలి అనేదాన్ని పరీక్షించేందుకు అక్టోపస్ బృందం క్రియేటివ్ మాక్ డ్రిల్ సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి రామస్వామి దేవస్థానం నందు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఉదయం టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నందు పోలీసులు, రెవెన్యూ, వైద్యం, అగ్నిమాపక, విద్యుత్, టీటీడి, దేవస్థానం సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులకు అవగాహన కల్పించడంతోపాటు, సమీక్షను అక్టోపస్ డి.ఎస్.పి కృష్ణ నిర్వహించారు. డ్రిల్‌లో ప్రత్యేకంగా ఒక కల్పిత ఉగ్రవాది టీమ్ ఏర్పాటు చేశారు. వీళ్ల ద్వారా ఒకేసారి పలు చోట్ల చిన్న పెద్ద సంఘటనలు సృష్టించి విభాగాల ప్రతిస్పందనను పరీక్షిస్తారు. ఒక్కో సంఘటనకు పోలీసు బృందం పరిసరాలను నియంత్రించి ప్రజలను శాంతంగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వైద్య బృందం తాత్కాలిక ట్రీయాజ్ చేసి గాయపడిన వారిని ఆస్పత్రికి పంపడం. అగ్నిమాపక విభాగం, విద్యుత్ శాఖ అవసరమైతే సరఫరాను నిలిపివేసి ప్రమాదాన్ని నియంత్రించడం, ట్రాఫిక్ నియంత్రణ, రెవెన్యూ శాఖ పునరావాస ఏర్పాట్లు కూడా ఉంటాయి. అక్టోపస్ డీఎస్పీ కృష్ణ మాట్లాడుతూ , "మనం ఒకేసారి పలు చోట్ల సమస్యలు వచ్చేశాయనుకుని ప్రాక్టీస్ చేస్తున్నాం. ముఖ్యమ్కెన విషయం ఎ అన్ని శాఖల మధ్య సమన్వయం పెరిగితేనే ప్రజలకు భద్రత ఉంటుంది. ఈ డ్రిల్ భయం కలిగించడానికి కాదు, అవసరమైన ప్రతిస్పందనను మెరుగుపరచడానికే" అని అన్నారు. ఇన్స్పెక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ "ఒంటిమిట్ట వంటి ప్రసిద్ధ ఆలయాల్లో ఏదైనా సంఘటన జరగకుండా ఉండటం కోసం ఇలాంటి మాక్ డ్రిల్ చాలా అవసరం. ప్రజలు భయపడకుండా అధికారుల చెప్పినట్టు ఉండాలని మనం కోరుతున్నాం. ఇది సాధన మాత్రమే. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. దీని ప్రధాన ఉద్దేశ్యం శాఖల మధ్య సమన్వయం పరీక్షించడం, ప్రజల ఎవాక్యుయేషన్ త్వరగా మరియు సురక్షితంగా చేయడం, వైద్య సేవల సమన్వయంబీ మరియు భవిష్యత్తులో నిజమైన అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగం పెరిగేలా ఏర్పాట్లు చేయడం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్ రెడ్డి, సీఐ బాబు, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, గంగులప్ప, వైద్య సిబ్బంది, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నపేరూరులో మెంత తుఫాన్ అప్రమత్తత - గ్రామస్థుల భద్రతే ప్రాధాన్యం





ప్రజాభూమి ఒంటిమిట్ట:

మెంత తుఫాన్ ప్రభావం నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎంపీడీవో సుజాతమ్మ అన్నారు ఈ సందర్భంగా సోమశిల వెనుక జలాలు ఉన్నటువంటితప్పక పెన్నా పేరూరు గ్రామాలలో సోమవారం నాడు పర్యటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సోమవారం ఆమె పెన్న పేరూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా తుఫాన్ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పరిమళ, సర్పంచ్ బి. లక్ష్మీ నరసయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ డీఏ దీపిక, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ అందరి బాధ్యత. పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోందని, గంగల చెరువు నిండిపోయిందని దృష్ట్యా గ్రామ ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. చెరువులు, వాగులు, వంతెనల వద్దకు వెళ్లకుండా పిల్లలను కట్టడి చేయాలి" అని సూచించారు. ప్రతి వార్డులో తుఫాన్ పరిస్థితులను పర్యవేక్షించి, ఏవైనా ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, "గ్రామ ప్రజల భద్రత అందరి మొదటి కర్తవ్యంగా భావించాలి. అధికారులు ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలి" అన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గజ్జల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల రక్షణ విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి అందరూ కలసికట్టుగా పని చేయాలి" అని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఎంపీడీవో సుజాత, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని చెరువులు, వాగులు, పొలాలను పరిశీలించారు. సోమశిల జలాల ప్రభావంతో మునకకు గురైన పెన్నపేరూరు, గంగపేరూరు ప్రాంతాలను పరిశీలించి, తుఫాన్ తీవ్రత పెరిగినట్లయితే పాఠశాల భవనాలు, సచివాలయం వంటి భద్రమైన ప్రదేశాలను తాత్కాలిక ఆశ్రయాలుగా సిద్ధం చేయాలని సూచించారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

## స్వచ్ఛందంగా సంతకాలు చేసిన వార్డు ప్రజలు



ప్రజాభూమి,పులివెందుల

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవా రం 15వ వార్డుఎర్రగుడి పల్లెలో చేపట్టిన కోటి సంతకాల కార్య క్రమంలోకౌన్సిలర్ పురుషోత్తం మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి , వైసీపీ నాయకులుసూర్య నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్ధాలు గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మించడం జరిగిందన్నారు అందులో 5 పూర్తి కావడం జరిగిందన్నారు వాటికి 50 సీట్లు వచ్చే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వెనుక్కి పంపించడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేట్ కర్ణ చేస్తే అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర, సుధాకర్, సురేష్, రాజా, కార్తీక్, వంశీ, వెంకటస్వామి, ప్రభావతి, సుధారాణి, సువర్తమ్మ, వసుధ, సులోచన , రాజి, గంగమ్మ, గ్రేసమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు,నాయకులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యం, పోషణ పై ప్రజలకు చైతన్యం






ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 11, 13, 14, 15 విద్యార్థులు ఆరవ రోజు ప్రత్యేక శిబిరాలను కొండ్లవాండ్ల పల్లె, తాళ్ల పల్లె, కుమ్మరాంపల్లె మరియు కుమారకాల్వ గ్రామాలలలో పూర్తి చేశారు. అదే విధంగా యూనిట్ 2, 6, 7 లు ప్రత్యేక శిబిరాలను చింతల మడుగుపల్లె, ఇడుపులపాయ, మరియు వీరన్నగట్టుపల్లె లలో మొదలు పెట్టారు. సదరు యూనిట్లు ఆయా గ్రామాలలో వయోజన విద్య, బాలిక విద్య, ఆరోగ్యము మరియు పోషణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల లో కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేశారు. అదే విధంగా ఆరోగ్యము మరియు పోషణ కార్యక్రమంలో భాగంగా కుమ్మరాంపల్లె, ఎస్టీ కాలనీలలో పండ్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ మరియు యూనిట్ 13 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్, ఆర్కే వ్యాలీ పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, రత్న కుమారి, దీప్తి, తిరుపతి రెడ్డి, కోనప్ప, గోవర్ధన్, సుబ్బరాయుడు మరియు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# శివయ్యా!!మము కరుణించవయ్యా!!

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు

## శివాలయాలలో భక్తులకు అన్నదానం

ప్రజాభూమి,పులివెందుల

కార్తీక మాసం తొలి సోమవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.శివయ్య మము కరుణించవయ్యా అంటూ భక్తులు వేడుకున్నారు. పులివెందుల మండల పరిధిలోని నామాలగుండు, పంచలింగాల కోన,గుండాలయ్య కోన, మొట్నూతల పల్లెలో వెలసిన శివాలయాలు భక్తులతో కిటకిటలాటాయి. శివ పార్వతులను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం, కోతి సమాధి సమీపంలో ఉన్న శివాలయంలో ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుంచే శివునికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే తలంటు స్నానాలు చేసి శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. శివుడికి పాలు పెరుగుతో, నెయ్యి, తేనె, చక్కెర, గంగాజలంతో, గంధంతో అభిషేకం చేస్తారు. అలాగే మహిళలు కార్తీక సోమవారం రోజు తెల్లవారుజామునే దీపాలు వెలిగించి తమ కోరికలను కోరుకుంటారు. అభిషేక ప్రియుడు అయిన శివుడికి ఇలా చేయడం ద్వారా కోరికలు నెరవేరుతాయని, దైవానుగ్రహం లభిస్తుం దని భక్తుల నమ్మకం.మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మఠం శివ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్ధనారీశ్వర స్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రూప్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటను పూర్తి చేయించారు. శివాలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



# అసత్య ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి :ఎంపీటీసీ కలవకూరి రమణ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

అసత్య ఆరోపణలు సరికాదని తన సందర్భంగా ఎంపిటిసి కలవకూరి రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా, ప్రజల సేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజాప్రయాణంలో నా ఆదర్శం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ, రితీష్ రెడ్డి ఆదర్శంగా పనిచేస్తున్నాను. ఇటీవల కొంతకాలంగా సోషల్ మీడియా, వాట్సాప్ లో సోషల్ మీడియాలో నా పేరు మీద, మా నాయకుడు రితేష్ రెడ్డి పేరు మీద తప్పుడు ఆరోపణలు, దురుద్దేశపూర్వకమైన అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నాయి. ఆ వ్యక్తులు మా నాయకుడు రితేష్ రెడ్డి నా దగ్గర నుండి లేదా ఇతరుల దగ్గర నుండి డబ్బులు తీసుకున్నారని, భూకబ్జాలు చేశారని, కనిగిరి నుండి అగ్రిగోల్డ్ భూములు దోచుకున్నారని, తన తాతగారి పేరు మీద నడుస్తున్న కళాశాల మీద చెడ్డపేరు తెచ్చారని, వైఎస్సార్ పార్టీ నాయకుల దగ్గర డబ్బులు తీసుకున్నారని నిరాధారమైన, అసత్యమైన వార్తలను సృష్టించి సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడం కేవలం మా నాయకుడి గౌరవాన్నే కాదు,మా పార్టీ పరువు, మా ప్రజాసేవా విలువలను కూడా దెబ్బతీసే చర్య. రితేష్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం శ్రమించే, పారదర్శకతకు నిదర్శనమైన వ్యక్తి. ఆయన ఎప్పుడూ ప్రజలతో మమేకమై, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఆయనపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం అనేది ప్రజా నాయకుడి గౌరవాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతో జరుగుతోంది. నా మీద, మా నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రెండు గ్రూపుల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం, నైతికతలేని దుష్టకర్మలకు పాల్పడిన వారిని,చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డికి ఫిర్యాదు చేశారు.

# శ్రీకాళహస్తి దేవాలయ కమిటీ సభ్యురాలుని సత్కరించిన స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు




ప్రజాభూమి ఒంటిమిట్ట:

శ్రీకాళహస్తి దేవస్థాన కమిటీ సభ్యురాలుగా శ్రీ పెనగలూరు శ్రీనివాసులు గారి సతీమణి పెనగలూరు హైమావతి గారిని ఏపీ రాష్ట్ర నూర్ బాషా/ దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామనాయుడు వారి సతీమణి ధనలక్ష్మి గారు, సిద్ధవటం మండల టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డిగారు, నిత్య పూజ స్వామి ఆలయ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మూలపల్లె గ్రామకమిటి మెంబెర్ మామిడి రమణారెడ్డి, మాధవరం 1 యూనిట్ ఇంచార్జ్ పెగడ హరి ప్రసాద్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ మురళి రాయల్ మరియు పలువురు నియోజకవర్గం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణములోని శ్రీ వీర నారాయణ స్వామి ఆశ్రమంలో సోమవారం అంధులకు అన్న దాన కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన చెంచెల సుబ్బరాయుడు 27వ వర్ధంతిని పురస్కరించుకొని కోడలు రమా, కుమారుడు సుబ్రహ్మణ్యంలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఏటా తండ్రి వర్ధంతిని పురస్క రించుకొని సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటానని తెలిపారు. అంధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే దివికి చేరిన తమ తండ్రి ఆత్మకు శాంతి చేకూరుతుందని తాను అభిప్రాయ పడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు మనుమరాళ్లు సుమతి, రేవతి, శాంతి, జ్యోతి, సుబ్బరాయుడు సోదరుడు పులివెందుల మాజీ సర్పంచ్ సైకిల్ కొండప్ప కుమారుడు శంకర్, ఆశ్రమ నిర్వాహకుడు అనిమెల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణంతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

కార్తీక మాసం పురస్కరించుకుని సోమవారం ఒంటిమిట్టలోని ముకుందేశ్వర స్వామి ఆలయం, చెరువు కట్ట పై వెలసిన కాశీ విశ్వేశ్వర ఆలయం సిద్ధవటం మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణంతో మారుమ్రోగాయి.నిత్య పూజయ్య స్వామి కోన కపర్ధీశ్వర స్వామి కోన, జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయం, కనుమలోపల్లి నీలకంఠేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ నిర్వాహకులు పూజలు నిర్వహించారు.మొదటి సోమవారం పురస్కరించుకుని భక్తులు ఆలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కనుమలోపల్లిలోని శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో (పంచమ షష్టి) సోమవారము ఉదయం : గం.5-00 లకు ద్వాదశి జ్యోతిర్లింగాలకు అష్టోత్తర (108) శివలింగములకు, మహా లింగేశ్వర స్వామికి అభిషేకములు అలంకరణలు, మంత్రపుష్పం మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ప్రాంగణంలో మహిళలు కోలాటాలు,కార్తీక దీపాలు వెలిగించి మ్రొక్కులు చెల్లించారు.వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు సోమా బాబు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు




ప్రజాభూమి,పులివెందుల

అనధికార లేఔట్ లో ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువు పెంచిందని మున్సిపల్ కమిష నర్ రాముడు తెలిపారు.పులివెందుల మున్సిపాలి టీ పరిధిలో 116 మంది ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎల్ఆర్ఎస్ లో క్రమబద్ధీకరణ చేసుకోని ప్లాట్లకు, బిల్డింగ్ అనుమతులు మంజూరు చేయబడవు అని, బ్యాంకు లోన్లు కూడా రావని ఆయన తెలిపారు కావున ఇప్పటికి క్రమబద్ధీకరణ చేసుకోని ఫ్లాట్ యజమానులు త్వరగతిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారు

## సుంకేసుల గ్రామంలో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి, పులివెందుల

సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శాఖ నిలవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి,రామ కోటిరెడ్డి, చంద్రమౌళి , పవన్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారుఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకా ల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముల్లా బషీర్, అన్నం సురేష్, సోషల్ మీడియా విభాగం ముల్లా బిలాల్, కృష్ణ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుపాను ముప్పు

### తుపిలిపాళెం సముద్రతీరానికి వెళ్లవద్దు -మేరైన్ పోలీసులు దుగరాజపట్నం



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

బంగాళాఖాతంలో దూసుకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను ప్రభావంతో ఆంధ్ర తీర ప్రాంతాలు అప్రమత్తంగా ఉన్నాయి. 28వ తేదీ సాయంత్రానికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. గంటకు 90-110 కిలో మీటర్ల వేగంతో గాలులు, భారీ వర్షాలు, ఉప్పెనలు ఆటంకపరుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో దుగ్గరాజపట్నం మేరైన్ పోలీసులు తుపిలిపాళెం సముద్రతీర ప్రాంతానికి ప్రజలు వెళ్లడాన్ని నిషేధించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు శివ సౌమ్య, అంజిరెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తుపాను ప్రభావంతో మత్స్యకారులు, పర్యాటకులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు. ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. కోస్తా జిల్లాల్లో స్కూళ్లు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండి, హెల్ప్‌లైన్‌లు (1077) సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ హెచ్చరికలు పాటించకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని అధికారులు హెచ్చరించారు...

## మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి


### కోట ఎమ్మార్వో, ఎస్సై, ఎంపీడీఓల విజ్ఞప్తి

**ప్రజాభూమి ప్రతినిధి - కోట :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడింది. ఇది 'మొంథా' తుపానుగా మారినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో కోట మండలంలోని వరద ముప్పు ప్రాంతాలు అయిన అల్లంపాడు, దైవాల దిబ్బ, చీకళ్లదిబ్బ గ్రామాలను కోట మండల తహసిల్దార్ జయ జయ రావు, ఎస్సై పవన్ కుమార్, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ లు సోమవారం పర్యటించి మైక్ ద్వారా మొంథా తుఫాను హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆహారం మందులు, నిత్యవసర సరుకులు వంటి వస్తువులు ముందుగానే తెచ్చుకొని మొంథా తుఫాన్ ప్రభావం తగ్గేంత వరకు ఎవరు బయటకు రావద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ లను ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24 గంటలు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని మొంథా తుఫాన్ వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురొచ్చిన తమకు తెలియచేయాలని ప్రజలకు వారు తెలిపారు...



## మొంథా తుఫాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం విలేకరుల సమావేశంలో వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ..మొంథా తుఫాను పట్ల మండల అధికారులు అందరూ అప్రమత్తంగా మరియు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ కోరారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రానున్న మొంథా తుఫాను ప్రభావంతో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఆయన మండల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పని సరిగ మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. మొంథా తుఫానును తేలికగా తీసుకోవద్దన్నారు. ఈ నెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితుల పై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన స్థంబాలు, వాటి పరికరాలను ముందుగానే సమకూర్చుకొని విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. పైగా విద్యుత్ శాఖ సిబ్బంది వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. అలాగే చెరువుల నీటి నిల్వలు, తూములపరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా త్రాగునీటి ట్యాంకర్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాల కారణంగా అన్ని రకాల అత్యవసర మందులను ముందుగా సిద్దం చేసుకోవాలని వైద్య శాఖను కోరారు. మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని రకాల సహాయక చర్యలను తీసుకునే బాధ్యత మండలంలోని అన్ని శాఖల అధికారుల పై ఉందన్నారు. ఈ రోజు తుపిలి పాలెం పర్యవేక్షించి అక్కడ ఉన్న గిరిజల్లందరినీ పునరావాస కేంద్రాల్లో ఉంచడం జరిగింది. వాకాడు మండలంలో ముట్టింబాక, తుపిలి పాలెం, వాలిమేడు, వాకాడు, పూడిరాయి దొరువు, తానకట్ట, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## పోలస్వామి స్వర్ణమూర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం,14వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు పోలస్వామి స్వర్ణమూర్తిని ఇటీవల కంటి చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కావున నేడు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో పగడాల. రాజు, కంట.ఉదయ్ కుమార్, ఎస్వీఆర్.ప్రభాకర్, రామచంద్రారెడ్డి, మున్నా.రాయల్, శ్రీవారి.సురేష్, పటాన్ ఫరీద్, మొగరాల.గణేష్, చంద్ర, జై చంద్రారెడ్డి, జీవీకే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...



## మొంథా తుఫాను పట్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదు

- జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా జిల్లాయంత్రాంగం పటిష్టచర్యలు తీసుకుంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

మొంథా తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. తుఫాను పట్ల భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. అక్టోబర్ నెల 27, 28, 29 తేదీల్లో "మొంథా"తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ.. పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు. తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతావరణ హెచ్చరికలు కోసం ఎస్ ఎం ఎస్ లను గమనిస్తూ ఉండండి. మీ భద్రత మరియు మనుగడ కోసం అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోండి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళండి. మీ పత్రాలు మరియు విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ కంటైనర్ల లో ఉంచండి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు మరియు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచండి. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయంకు చేరుకోండి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఎప్పుడూ ఉండకండి. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయండి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకండి. అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని కంట్రోల్ రూంతో పాటు తిరుపతి, శ్రీకాళహస్తి,గూడూరు, సూళ్ళూరు పేట ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, తిరుపతి కంట్రోల్ రూమ్ : 0877-2236007, ఆర్డీవో కార్యాలయం, తిరుపతి : 7032157040, ఆర్డీవో కార్యాలయం, శ్రీ కాళహస్తి: 85550 03504, ఆర్డీవో కార్యాలయం, గూడూరు : 08624-252807, 8500008279, ఆర్డీవో కార్యాలయం, సూళ్ళూరుపేట : 0862 3295345, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో 24/7 పని చేసే టోల్ ఫ్రీ నెంబర్లు: 112, 1070, 1800 425 0101 లకు కాల్ చేయవచ్చన్నారు.

## అధ్వానంగా ఉన్న రోడ్లు మరమ్మత్తులు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సత్యవేడు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లు, కాజ్ వే లకు మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కోరారు. సోమవారం ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు వినతి పత్రంను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో పర్యటించి దుస్థితిలో ఉన్న రోడ్లు, కాజ్ వే లు పరిశీలించి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరడం జరిగినదన్నారు. నారాయణవనం మండలంలోని తిరువట్యాం తిరువవట్టెం, తుంబూరు, పాలమంగళం, కెవిబి పురం మండలం సికె పూడి కాజ్ వే లు వర్షం పడ్డ ప్రతిసారీ కొట్టుకుపోతుందని వివరించామన్నారు. నాగలాపురం మండలం టీ పీ కోట రోడ్డు, పాండూరు - పీవీ పురం రోడ్డు అధ్వానంగా ఉందని రోడ్డుపై కనీసం మనుషులు తిరగలేని పరిస్థితి అని, ఇక వాహనాలు ప్రయాణం చేయలేమన్నారు. బుచ్చి నాయుడు కండ్రిగ మండలం ఆర్.అనంతపురం, జంబుగులం రోడ్డు, సత్యవేడు మండలంలోని కన్నవరం, అలపగుంట రోడ్డు దుస్థితిలో ఉందన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లు, కాజ్ వే లను ప్రజలు సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శిస్తూ బాగు చేయాలని కోరుతున్నారన్నారు. వరదయ్యపాలెం గోవర్ధన పురం బ్రిడ్జి, నాగలాపురం మండలం ద్వారకా నగర్ వంతెనలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరగా పనులు చేపట్టి పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులకు సూచనలు ఇచ్చి రోడ్లు, కాజ్ వే పనులు పూర్తి చేయించాలన్నారు. అందుకు కలెక్టర్ స్పందించి ఈ మూడు రోజులు వర్షాలు నిలిచిన తర్వాత తప్పక సత్యవేడు నియోజకవర్గంలో పర్యటిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. అలాగే పై ఎం జె ఏ వై పథకం ద్వారా 14 పంచాయితీలకు రూ.20 లక్షలు చొప్పున 2.80 కోట్లు మంజూరు అయ్యిందని, ఎంపీడీఓలు చొరవ చూపి ఆయా పంచాయతీలలో పైప్ లైన్, డ్రైనేజీ నిర్మాణం, స్మశానానికి రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మొంథా తుఫాను నేపథ్యంలో రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్లు, కాజ్ వే మరమ్మత్తులకు ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి మంత్రి లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని అన్నీ పనులు తప్పక చేపడతామని, ప్రజలు సంయమనం పాటించాలన్నారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఇబ్బంది కలుగుతుందన్న చోట ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గం లోని అరణియార్, కాలంగి ప్రాజెక్టులపై గట్టి నిఘా పెట్టాలని, ఎవరూ నదులు, వాగులు దాటకుండా చూడాలని ఇరిగేషన్, పోలీస్, రెవిన్యూ శాఖలకు సూచించామన్నారు.

## దూసుకొస్తున్న మొంథా తుపాను

- శ్రీకాకుళంనుంచి నెల్లూరు జిల్లాల వరకు రెడ్అలర్ట్ జారీ
- రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ






ప్రజాభూమి ఆర్సి ఇంచార్జి (జనార్ధన్) - గూడూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడింది. ఇది 'మొంథా' తుపానుగా మారినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది బంగాళాఖాతంలో నైరుతి -ఆగ్నేయ మధ్య కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 16 కిలోమీటర్ల వేగంతో కదిలింది. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 710 కిలోమీటర్ల దూరంలో కాకినాడకు ఆగ్నేయంగా 680 కిలోమీటర్ల దూరంలో చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 600 కిలో మీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది. తీరం వెంట 50 నుంచి 70 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మచిలీపట్నం - కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో మంగళవారం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల: "మొంథా" తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టింది. తుపాను ప్రభావం దృష్ట్యా అధికారులకు సెలవులు రద్దు చేశారు. ప్రభుత్వం సహాయక చర్యల కోసం రూ.19 కోట్లు విడుదల చేసింది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోని 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకల పై నిషేధం విధించారు. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో విద్యా సంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యా సంస్థలకు రేపటి వరకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా నేడు మంగళవారం సెలవు ప్రకటించారు. తుపాను దృష్ట్యా జిల్లాల్లో విపత్తు బృందాలు మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచారు. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్-27 కింద నిధులు మంజూరు చేశారు. వీటితో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహర ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని ముక్కాం తీరప్రాంత గ్రామంలో జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. తుపాను ప్రభావం పై సమీక్ష: తుపాను ప్రభావం పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. విజయవాడ కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబుతో పాటు వివిధ శాఖల అధికారుల సమీక్షలో పాల్గొన్నారు. తుపాను అప్రమత్తత, అన్ని శాఖల సమన్వయం పై కలెక్టర్ చర్చించారు. కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావం తగ్గే వరకు వరి, పత్తి కోతలు చేయొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 'మొంథా' ఎఫెక్ట్ - ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్: 'మొంథా' తుపాను ప్రభావంతో ఏపీ లోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో చిరు జల్లులు కురుస్తున్నాయి. కాకినాడలో ఈ ఉదయం చిరు జల్లులు పడగా, ఉదయం 10 గంటల సమయం తర్వాత వర్షం తీవ్రత పెరిగింది.

**రాయలసీమ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ:** శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు ఐదు రోజుల పాటు వేటకు వెళ్లొద్దన్నారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకట్రెండు చోట్ల అత్యంత భారీ వర్ష సూచనలు ఉన్నట్లు చెప్పారు. తీర ప్రాంతాల్లో ఉండే ప్రజల కోసం అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు...

## మొంథా తుఫాన్ తీవ్రత పై ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన తిరుపతి ఎస్పి

### ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి - ప్రజల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత

### -తుఫాన్ తీవ్రత పై తప్పుడు వదంతులు నమ్మవద్దు - ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



ప్రజాభూమి - ప్రతినిధి తిరుపతి

'మొంథా' తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లా పై ఉండే అవకాశం ఉంది. 27,28 రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉంది అని ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా తుఫాన్ తీవ్రత పై తప్పుడు సమాచారం లేదా వదంతులు సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవి పంచుకునే వ్యక్తుల పై జిల్లా పోలీస్ శాఖ కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ విపత్తు సమయంలో ప్రజలు బాధ్యతాయుతంగా ఉండి అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి. అత్యవసర పరిస్థితులు తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షంలో బయటకు వెళ్లవద్దు అనవసర ప్రయాణాలు పూర్తిగా మానుకోవాలని ప్రజల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను కచ్చితంగా పాటించి సహకరించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు...

# అభాగ్యురాలికి అపన్నహస్తం

## నిత్యావసర సరుకుల పంపిణీ - డాక్టర్: యల్లంపాటి కోటేశ్వరబాబు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తెల్లారి లేస్తే ఎన్నో దృశ్యాలు మన కంటపడుతుంటాయి. వాటిలో కొన్ని కదిలిస్తాయి. అయ్యో అనుకునేలా చేస్తాయి. ఈ కోవలోనే ఓ అభాగ్యురాలి దీన స్థితి తెలిసి చలించిపోయారు. ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు, ఆ అభాగ్యురాలికి అపన్నహస్తం అందించారు. శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు ఎస్సీ కాలనీకి చెందిన వృద్ధురాలు సవితమ్మ ఒంటరిగా ఓ పూరి గుడిసెలో జీవనం సాగిస్తోంది. నెల నెలా వచ్చే ఫించనే ఆమెకు జీవనాధారం. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి గోడలు నాని పూరి గుడిసె కూలిపోయింది. తలదాచుకునే అవకాశం లేక సమీపంలోని ఓ మూత్రశాల గదిలో ఉంటూ బిక్కు బిక్కుమంటూ కాలం వెలదీస్తోంది. ఈ క్రమంలో ధీనస్థితిని తెలుసుకుని చలించినపోయిన కోటేశ్వరబాబు తన వంతు సాయం అందించాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా సోమవారం ఆ గ్రామానికి వెళ్లి ఆమె యొక్క యోగా క్షేమాలు తెలుసుకొని ఒక బియ్యం బస్తా నెల రోజులకు పైగా సరిపోయే నిత్యావసర సరుకులతోపాటు కూరగాయలు ఆమెకు అందించారు. అలాగే పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందించి ఖర్చులకు కొంత నగదును ఇచ్చారు. కూలిపోయిన ఇంటి పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ఆ వృద్ధురాలికి అభయమిచ్చారు. గత 15 సంవత్సరాలకు పైగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తున్న కోటేశ్వరబాబు దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు...

# మెంథా తుఫాను దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

. ప్రమాద కరమైన ప్రదేశాలకు దూరముగా ఉండాలి -చిట్టమూరు ఎస్సై చిన్న బాలరామయ్య

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండలంలోని ప్రజలు కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,ముఖ్యంగా ముంచుకొస్తున్న మెంథా తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిన్న బాలరామయ్య కోరారు.మండల పరిధిలోని పరిసర గ్రామ ప్రజలు చేపల వేటకు, సరదాగా ఈత కొట్టడానికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.ఇదివరకే తాసిల్దార్ నవీన్ గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది ద్వారా అప్రమత్తం చేశారు అన్నారు.అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా మీడియా సముఖంగా కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.మల్లాం వైపు వెళ్లేవారు తాగేటమ్మ గుడి వద్ద ఉన్న స్వర్ణ ముఖి లెవల్ బ్రిడ్జి దగ్గర కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల పరిధిలో ప్రతి గ్రామంలో చిన్నపిల్లలను,బడి ఈడు పిల్లలను నీటి గుంటల దగ్గరికి వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.భారీ వర్షాల కారణంగా ప్రతి గ్రామంలో చెరువులు నీటి గుంటలు నిండుగా నీటితో ఉన్నాయి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు.మెంథా తుఫాను దృష్ట్యా భారీ వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ఇళ్లను వదిలి బయటకు రావద్దని అన్నారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచనలు పాటిస్తూ ప్రజలు ధైర్యంగా తుఫాను ఎదుర్కొందామని పోలీస్ సిబ్బంది,మండల అధికారులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు మీడియా ద్వారా ధైర్యం చెప్పారు.

# 'మొంథా'తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి -తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ బాబు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో మొంధ తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ్ బాబు సోమవారం నాడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా'తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు,సిబ్బంది మరో మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎటువంటి ఇబ్బంది కలిగినా తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి,నాయుడుపేట తహసిల్దార్ ఎం రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,సీఐ బాబి లతోపాటు రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే 3 రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు.వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్థంబాల చెంతకు వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు,అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.పునరావాస కేంద్రాల్లో నీరు,ఆహారం,వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అధికారులు,సిబ్బంది అందించే సూచనలు,సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ప్రజలను అప్రమత్తత చేస్తూ ఉండాలి
- అత్యవసర మందులను ముందుగా సిద్దం చేసుకోవాలి
- ప్రజలకు త్రాగునీరు అందేలా చూడాలి
- అధికారుల సమీక్షలో తుఫాను మండల ప్రత్యేక అధికారి విజయ్ భరత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:



మొంథా తుఫాను వల్ల మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి, కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉండాలి అని తుఫాను మండల ప్రత్యేక అధికారి విజయ్ భరత్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో విజయ్ భరత్ రెడ్డి అధికారులతో తుఫాను ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, తుఫాను మండల ప్రత్యేక అధికారి విజయ్ భరత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలకు అవసరమయిన అన్ని రకాల అత్యవసర మందులను ముందుగా సిద్దం చేసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా ఎక్కడైనా చెట్లు, విద్యుత్ తీగలు లేదా ఇళ్లపై నష్టం జరిగితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు అందరూ మండల కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఎవరికి కూడా సెలవులు లేవన్నారు. ప్రతి పంచాయతీలను చెరువులను పరిశీలించి వాటి పటిష్టతను అంచనా వేయాలన్నారు. దీంతోపాటు పడుతున్న వర్షాలకు తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలపై ఉందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా చెట్లు పడిపోయే స్థితిలో ఉన్నట్లయితే ముందుగానే వాటిని గుర్తించాలన్నారు. అధిక వర్షాలు పడితే లోతట్టు ప్రాంత వాసులను తరలించి వారికి పునరావసం కల్పించడానికి పాఠశాల భవనాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నట్లయితే సమాచారాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ నాలుగు ఐదు రోజుల్లో ప్రసవించే గర్భవతులను గుర్తించి సమీప ఆస్పత్రిలో చేర్పించడానికి చర్యలు చేపట్టాలని వైద్యులను కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామస్వామి, తహసిల్దారు రాజశేఖర్, మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, బాధితులకు వరం

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ నాయకత్వంలో చిట్టమూరు మండలం టిడిపి కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు సూచనలు మేరకు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్లి ఉదయ్ చేతుల మీదుగా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామం నుంచి మారెల్లా ప్రేమ్ సాకేత్ ,42712, రూ, గుణపాడు గ్రామం కు చెందిన గాడి వెంకటరమణయ్య ,30000 రూ పలువురు లబ్ధిదారులకు గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం గూడూరు టిడిపి నియోజకవర్గం శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్టమూరు పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని అన్నారు. పార్టీలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి చెక్కులు ఇప్పిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యే ను సహాయం కోసం అడిగితే వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, ఎమ్మెల్యే చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుత్తూరు అటవీ పరిధిలో 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం-ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

నారాయణవనం, ప్రజా భూమి ప్రతినిధి



తిరుపతి జిల్లా పుత్తూరు అటవీ ప్రాంతం లోని నారాయణవనం వద్ద 19ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఎఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వర్ రెడ్డి టీమ్ ఆదివారం కైలాసకోన నుంచి కూంబింగ్ చేపట్టింది. వీరు పుత్తూరు అటవీ పరిధిలోని నారాయణవనం సమీపంలోని సింగిరికోన రోడ్డు కన్నికలమ్మ ఆలయం సమీపం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు తచ్చాడుతూ కనిపించారు. టాస్క్ ఫోర్సు పోలీసులను చూసిన వారు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంబడించి చుట్టుముట్టారు. ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా, 19ఎర్రచందనం దుంగలు కనిపించాయని వాటిని స్వాధీనం చేసుకుని పట్టుబడిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిని స్థానికులుగా గుర్తించారు. వారిని, దుంగలతో పాటు తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్ లు విచారించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీకాళహస్యేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గాదిపాకుల.గోపీనాథ్ కు ఘన సన్మానం

మైనారిటీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ముస్లిం మైనారిటీ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా నియమించిన గాదిపాకుల.గోపీనాథ్ కి ముస్లిం మైనారిటీ సోదరులు ఘనంగా సన్మానించి స్వీట్స్ పంచారు. ముస్లిమ్స్ సోదరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి కుటుంబం న్యాయం చేస్తారు. గోపీనాథ్‌ని ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా నియమించడం సంతోషంగా ఉంది తెలిపారు. ఈ కార్యక్రమంలో షాకిర్ అలీ, ఖాదర్ భాష, షఫీ, ఖలీల్, ఫ్రూట్ మీర్జా, షేక్.జహీర్ అహ్మద్, సి.ఎస్ మస్తాన్, మీర్జా, రఫీ బాయ్, ఖాదర్ వలీ, సాజిద్, నయీమ్, జావిద్, రాజా, ఇర్ఫాన్, షాహిద్, కోపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు, మధుసూదన్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు...

# సియోల్ లో శ్రీసిటీ బృందం

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:



విదేశీ పెట్టుబడులు, వ్యాపార విస్తరణలో భాగంగా శ్రీసిటీ మార్కెట్టింగ్ బృందం కొరియా పర్యటించింది. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.శివశంకర్ నేతృత్వంలో సియోల్‌లోని భారత రాయబార కార్యాలయం డిప్యూటీ మిషన్ చీఫ్ నిషికాంత్ సింగ్ మరియు జపాన్ ఉన్నతాధికారులను కలిసి, ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక ప్రగతి, 31 దేశాలకు చెందిన 240కు పైగా పరిశ్రమలను ఆకర్షించడంలో శ్రీసిటీ కీలక పాత్రను హైలైట్ చేశారు. ఎల్జీ, సోలుమ్, హ్యుందాయ్ ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్, ఎస్కే ప్యుకోర్, ఎల్జీ పాలిమర్స్ వంటి ప్రముఖ కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వారికి వివరించారు. అలాగే సియోల్‌లో జరిగిన కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్, ఐటీ ప్రదర్శనను సందర్శించారు. కె ఓ టి ఆర్ ఏ అధికారులు, ఇతర వ్యాపార సమూహాలతో వ్యూహాత్మక సమావేశాలు నిర్వహించి, పెట్టుబడి భాగస్వామ్య అవకాశాలను చర్చించారు. శ్రీసిటీ వేగవంతమైన పురోగతిని ప్రశంసించిన నిషికాంత్ సింగ్, భవిష్యత్ కొరియా పెట్టుబడులకు తన మద్దతు తెలిపారు. ఈ పర్యటన శ్రీసిటీ, కొరియన్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని బలపరుస్తుందని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# తెగిపోయిన నందనవనం

## ముళ్లపూడి రహదారి..వర్షాలకు దెబ్బతిన్న మార్గం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుచానూరు పరిధిలోని నందనవనం ముళ్లపూడి రోడ్ ఇటీవల కురిసిన వర్షాలతో తీవ్రంగా దెబ్బతింది. వరద నీటి ఉధృతికి రహదారి రెండు భాగాలు చెదిరిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహన దారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. స్థానికులు వెంటనే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. ఈ విషయం గురించి ప్రజాభూమి ప్రతినిధి పంచాయతీలో వివరణ కోరగా.. అధికారులు స్పందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరితగతిన రోడ్డు మరమ్మతులు ప్రారంభిస్తామని తెలిపారు...

# తీవ్ర వర్షాభావంలోనూ పరిశుభ్రత సేవలో ముందున్న పారిశుద్ధ్య కార్మికులు



ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని నెలవా యి గ్రామంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు తమ విధుల్లో నిబద్ధతతో కొనసా గుతున్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, గ్రీన్ అంబాసిడర్లు కలిసి గ్రామ ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన కల్పిచారు. రోజు వారీ చెత్త సేకరణతో పాటు కాలువల శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ దోమల పెరుగుదల నియంత్రిస్తున్నారు. విష జ్వరాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా నీటి నిల్వలు తొలగిస్తున్నారు. ఇళ్ల చుట్టు పక్కల చెత్త నిల్వ, నీరు లేకుండా ఉండాలని ప్రజలకు సూచనలు ఇస్తున్నారు. ప్రతి వారమూ సామూహిక శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ..గ్రామ పరిశుభ్రతను కాపాడుతున్నారు. గ్రీన్ అంబాసిడర్లు పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అని ప్రజలకు సందేశం ఇచ్చారు. పంచాయతీ ఆధ్వర్యంలో తాగు నీటి వనరులైన బోరుబావులు, ట్యాంకులు శుభ్రపరచడం ద్వారా నీటి భద్రతకు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో చెత్త వర్గీకరణ, కంపోస్ట్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు కొనసాగుతున్నాయి. వైద్య సిబ్బందితో కలిసి ఆరోగ్య శిబిరాల ఏర్పాటుకు పంచాయతీ సిద్ధమవుతోందని తెలిపారు. ప్రజల సహకారంతో నెలవాయి గ్రామం శుభ్రతలో ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. గ్రామస్థులు పారిశుద్ధ్య కార్మికుల కృషిని ప్రశంసించారు."వర్షా భావంలోనూ మేము వెనుకడుగు వేయం పరిశుభ్రతే మా సేవా ధ్యేయం" అని కార్మికులు తెలిపారు. పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యాన్ని నిలుపుకోవచ్చని పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి సూచించారు...

## 'మొంథా'తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి - చిట్టమూరు



చిట్టమూరు మండలం ప్రజలకు, అధికారులకు మొంథా'తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు,సిబ్బంది మరో మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.కిషోర్ నాయుడు మాట్లాడుతూ మండలం లో ఎటువంటి ఇబ్బంది కలిగినా తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.రాబోయే 3 రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు.వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్థంబాల చెంతకు వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు,అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.పునరావాస కేంద్రాల్లో నీరు,ఆహారం,వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అధికారులు,సిబ్బంది అందించే సూచనలు,సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు.కూటమి ప్రభుత్వ నాయకులు ప్రజలకు అవసరమైన అన్ని విధాలాగా సహాయ సహకారాలు అందించాలని నాయకులకు తెలియజేసారు.

## ఎమ్మెల్యే పాశీం సునీల్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు టౌన్ టీడీపీ పార్టీ ఆఫీస్ నందు గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశీం సునీల్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి కిందా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 16,67,085 రూపాయలు విలువైన 18 చెక్కులను



లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో దోహ దపడుతుందని తెలిపారు. సహాయం కోసం ఎవరు తమను సంప్రదించినా వారి పత్రాలు వెంటనే ముఖ్యమంత్రికి పంపించి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందినందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. తమ జీవితంలో ఈ సహాయం మరువలేనిదని లబ్ధిదారులు పేర్కొన్నారు...

## సదాశివ కోన రిజర్వాయర్ సందర్శించిన ఎమ్మార్వో భార్గవి, సీఐ శ్రీకాంత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు





తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని సదాశివకోన రిజర్వాయర్ పరిశీలించిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాచేటి.సుబ్రహ్మణ్యం, సర్పంచ్ గుణ యాదవ్, యూనిట్ ఇంచార్జ్ కేశినేని. సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్, వై.మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

## తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఓజిలి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### -మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి :-



"తుఫాను" హెచ్చరికలు నేపథ్యంలో 27,28,29 తేదీలలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ఓజిలి మండల ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు విజ్ఞప్తి చేశారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు, అన్నదాతలు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.రెవిన్యూ,విద్యుత్, పోలీస్,అగ్నిమాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## ఎం.యల్.ఎస్ పాయింట్ ను సందర్శించిన సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బి.బాలకృష్ణ

- తీర ప్రాంత గ్రామాలకు బియ్యం ముందుగా చేరవేయండి : జిల్లా సివిల్ సప్లై మేనేజర్
- గోడౌన్ ఇంచార్జ్, హమాలీలు అదుబాటులో ఉండి బియ్యం సకాలంలో రేషన్ షాపులకు చేరవేయాలి





ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని సివిల్ సప్లై ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను మొంథా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాల పడే అవకాశం ఉన్నందు వలన తీరప్రాంత మండలాలు అయిన వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు సంబందించిన సివిల్ సప్లై వాకాడు గోడౌన్ ను తిరుపతి జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బి. బాలకృష్ణ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ..మొదటగా తీర ప్రాంత గ్రామాలలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు పిడిఎస్ బియ్యం అందజేయలని గోడౌన్ ఇంచార్జ్ ని ఆదేశించారు. గోడౌన్ ఇంచార్జ్, హమాలీలు తుఫాన్ కారణంగా నిత్యం అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, గోడౌన్ సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు...

## పీఏసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ ని కలిసినా కేవిబిపురం జనసైనికులు

ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం





కోలహలం గా జరిగిన శ్రీ కాళహస్తి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి కేవీబీపురం జనసేన పార్టీ మండల ఆధ్యక్షుడు వి. థామస్ కేవీబీపురం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ కార్యదర్శిలు పి.విజయ్ కుమార్, వి. విజయ్, వి. రాజేష్, కే. పాపయ్య మండల కమిటీ సభ్యులు హాజరై విజయవంతం చేయడం జరిగింది. అలాగే యస్ యస్ కల్యాణ మండపంలో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమం రాష్ట్ర పౌర శాఖ మంత్రి వర్యులు మరియు జనసేన కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా సత్యవేడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కొప్పుల లావణ్యకుమార్, జనసేన పార్టీ కేవీబీపురం మండల ఆధ్యక్షుడు వి. థామస్ అదేశాల ప్రకారం కేవీబీపురం జనసే పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా మండలం లోని 6 పంచాయతీల్లో ఒకొక్క పంచాయతికి, 20లక్షల నిధులు మంజురు అవ్వగా, జనసేన పార్టీ తరపున పెరిందేశం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణం కొరకు జనసైనికులకు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పొత్తు ధర్మాన్ని పాటించిన, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు పొత్తు ధర్మాన్ని పాటించకుండా ,వాళ్ళ మద్య వర్గ పోరులో పొత్తు ధర్మాన్ని పాటించడం లేదు. అని సతీష్ మండల పరిస్థితిని నాదెండ్లా దృష్టికి తీసుకెళ్లి వివరించి చెప్పడం జరిగింది. అందుకు జనసేన పార్టీ కార్యవర్గ కమిటీ సభ్యులు నాదెండ్ల మనోహర్ ఉమ్మడి తిరుపతి మరియు చిత్తూరు జిల్లా ఆధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సానుకూలం గా స్పందించి పీడీ కార్యాలయానికి పిర్యాదు చేసి పెరిందేశం మరియు కాట్రపల్లి, జనసేన పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాల్సిందిగా ఫోను కాల్ లో మాట్లాడి. పెరిందేశం కార్యకర్తలకు అభివృధి పనుల్లో బాగస్వాములుగా చెయ్యాలని కోరడం జరిగింది.పెరిందేశం జనసైనికులు తరపున నిలబడి పొత్తు ధర్మాన్ని పాటించిన కేవీబీపురం టీడీపీ మండల నాయకులకు,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కి పెరిందేశం జనసైనికులు ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి స్టోన్ హౌస్ పేట మండల కమిటీ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్



నెల్లూరు రూరల్ పరిధిలోని స్టోన్ హౌస్ పేట మండల కమిటీ నియామక కార్యక్రమం బిజెపి జిల్లా కార్యాలయం నందు మండల అధ్యక్షుడు కోసూరు.వెంకట సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి.వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ..స్టోన్ హౌస్ పేట మండలంలో ఈ రోజు నూతన బాధ్యతలు తీసుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి మీ అందరూ స్టోన్ హౌస్ పేట మండలంలో రాబోవు కార్పొరేషన్ ఎలక్షన్లలో గెలిపించే దిశగా కష్టపడి పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కర్నాటి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. బాధ్యతలు తీసుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ




మీరు రాబోవు రోజుల్లో కష్టపడి పని చేసి పార్టీలో ఉన్నత పదవులు తీసుకోవాలని కోరారు. ఈరోజు మీ అందరికీ నియామకం పత్రాలు అందజేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, బిజెపి జిల్లా కార్యదర్శి మేడేపల్లి రత్నం నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హర్షవర్ధన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిమాని ఆదినారాయణ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లాల్ ఖాజా మస్తాన్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రమల్లి.హరికృష్ణ, మరియు నూతన బాధ్యతలు తీసుకున్న కమిటీ నాయకులు స్టోన్ హౌస్ పేట మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నటుకుల.కిషోర్, బుజ్జమ్మ, ఉచ్చూరు.ముని మోహన్, చీమల దీన్నే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి గాదం శెట్టి.సురేష్ బాబు, భీమవరపు.రాఘవేంద్ర, కార్యదర్శులు, ఓంకారం వెంకటేశ్వర్లు, గౌరీశెట్టి.విద్య, నారపనేని.శివ, మంచి కలపాటి నవీన్, భీమవరపు చిన్న రాఘవేంద్ర, మరియు బిజెపి నాయకులు లక్కాకుల.నరేష్, వడ్లమాని.అశ్విని, మందా.రవి, భీమవరపు.రాదయ్య, ఎస్కే ఖాదర్ మస్తాన్, కుప్పిచెర్ల మనీ, వినోద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మహిళలకు అధిక ఆదాయం కోసం పాడి పశువులు మంజూరు-ఏపిఎం ధనంజయ రెడ్డి



నారాయణవనం, ప్రజాభూమి ప్రతినిధి

మహిళా సంఘాల రుణాల ద్వారా పాడిఆవుల కొనుగోలు వల్ల పాలఉత్పత్తి పెరిగి తద్వారా కుటుంబ జీవన ప్రమాణాలు పెరుగుతుందని ఏపిఎం టి. ధనంజయ రెడ్డి తెలియజేసారు. సోమవారం రైతు ఉత్పత్తి దారుల సంస్థ సర్వసభ్య సమావేశం మండల సమాఖ్య నందు జరిగింది. రైతు ఉత్పత్తి గ్రూప్ లీడర్ల నుద్దేశించి అయన మాట్లాడుతూ ఎఫ్ ఈ ఓ బలోపేతం కు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కృషి చేయాలని తెలిపారు. రైతులు అధిక ఆదాయం పొందుటకు మునగ, వెదురు, కొరమేనుచేపల పెంపకం, హార్టీకల్చర్ వంటి వివిధ రకాల జీవనోపాదులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో యాంత్రికరణం పొంది మెరుగైన ఆదాయం పొందాలని తెలిపారు. అన్ని లైవ్ స్టాక్ అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు,స్త్రీ నిధి, సిఐఎఫ్ నుంచి విరివిగా రుణాలు పొందాలని సూచించారు. రుణాలు పొందిన వారు ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు పెంపకం కు వారి గ్రామపంచాయతీలో కాకుండా వారికి నచ్చిన ఇతర ప్రాంతంలో కొనుగోలు చేయాలని కోరారు. వాటి కొనుగోలు, పెంపకం, వ్యాధుల నివారణ, పశుసంపద అభివృద్ధి పై మండల పశువైద్యాధికారి అవగాహన కల్పిస్తారని తెలిపారు. పశు పశుసంవర్తక శాఖ సమన్వయంతో గ్రామ స్థాయి కొనుగోలు కమిటీ కొనుగోలు చేపించి ధ్రువీకరిస్తుందని పేర్కొన్నారు. ఎఫ్ ఈ ఓ ద్వారా పొందిన రివాల్వింగ్ ఫండ్ ద్వారా పాలు పితికే యంత్రాలు, గడ్డి కత్తిరింపు యంత్రాలు, పశువుల ఫీడ్ పొంది అధిక ఆదాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు ఎన్.సింధూరి, సిసి లు రాజేశ్వరి, నాగేంద్రరావు, నిమ్మి, అరుణ్ కుమార్, అకౌంటెంట్ మల్లిక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, లీడర్లు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కెనాల్‌లో గల్లంతైన బాలుడి మృతదేహం వెలికితీత

### షరీఫ్ కోసం గాలింపు చర్యలు కొనసాగింపు

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కుక్కంబాక్కం సమీపంలోని తెలుగు గంగ కెనాల్‌లో ఆదివారం సాయంత్రం గల్లంతైన వరదయ్యపాలెం మండలానికి చెందిన ఇద్దరిలో ఒకరైన బాలుడు, మోహిత్. మృతదేహాన్ని ఎన్డీ ఆర్ఎఫ్ దళాలు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది కలిసి సోమవారం వెలికి తీశారు. తహసిల్దార్ శ్రీదేవి, ఎస్సై హరి ప్రసాద్, బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడిని కాపాడేందుకు కెనాల్‌లో దూకిన మరో వ్యక్తి షరీఫ్ ఇంకా కనిపించకపోవడంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీ ఆర్ఎఫ్ దళాలు డ్రోన్లు, బోట్ల సాయంతో కెనాల్ వెంట విస్తృతంగా శోధిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి సమీప ప్రాంతాల్లో గాలింపు బృందాలను ఏర్పాటు చేశారు. స్థానికులు ఘటనను చూసి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
మంగళవారం 28, అక్టోబర్ 2025

# మొంథా తుఫాన్‌పై అధికారులు అప్రమత్తం..

- దొరవారిసత్రం మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- తహసీల్దార్ శైలాకుమారి, ఎంపిడిఓ గోవర్ధన్, ఎస్సై అజయ్ కుమార్ సంయుక్త పర్యవేక్షణ
- ప్రమాద ప్రాంతాల్లో కాలువలు, బ్రిడ్జీల పరిశీలన ప్రజలకు జాగ్రత్త సూచనలు

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో దొరవారిసత్రం మండలంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. మండల తహసీల్దార్ శైలాకుమారి, ఎంపిడిఓ గోవర్ధన్, ఎస్సై అజయ్ కుమార్ సంయుక్తంగా పర్యటిస్తూ తుఫాన్ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. మండల పరిధిలోని తనియాలి కాళంగి బ్రిడ్జి, కమ్మకంద్రిగ చెక్ డ్యాంలు, పూలతోట కన్నాకాలువ, మీజూరు పంచాయతి గ్రామాల్లో కాలువల నీటి మట్టం, ప్రవాహ పరిస్థితులను పరిశీలించి ప్రజల భద్రతా చర్యలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతకే మాకు ప్రాధాన్యం. నీటి ప్రవాహాలు పెరిగే అవకాశం ఉన్నందున ఎవరూ కాలువలు, వాగుల సమీపానికి వెళ్లరాదు. అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావొద్దు. తుఫాన్ పూర్తిగా తగ్గేంతవరకు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. ప్రస్తుతం నీటి మట్టం నియంత్రణలో ఉన్నప్పటికీ, వర్షం కొనసాగుతుండటంతో పర్యవేక్షణ ముమ్మరంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. తుఫాన్ తీవ్రత పెరిగే అవకాశం





ఉన్నందున ప్రజలకు నిరంతరం సమాచారం అందిస్తూ, అధికారుల బృందాలు గ్రామాల్లో పర్యటిస్తున్నాయని వివరించారు. మండలంలోని గుర్తించిన ప్రమాదకర ప్రదేశాల్లో, రొడ్డుల వెంబడి హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు, పరిస్థితిని నిమిషానికోసారి మానిటరింగ్ చేస్తున్నారు. సూళ్లూరుపేట ఆర్డబ్ల్యాఎస్ విభాగానికి చెందిన డీఈఈ చంద్రశేఖర్‌ను దొరవారిసత్రం మండలానికి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారని తహసీల్దార్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్ని మండల స్థాయి అధికారులతో తుఫాన్‌పై సమీక్షా సమావేశం జరగనుంది. ప్రజల భద్రతా చర్యలు, అత్యవసర సిబ్బంది సిద్ధతపై సమగ్ర చర్చ జరిగింది తుఫాన్ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు మరోసారి విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారమే భద్రతకు బలం అని తహసీల్దార్ శైలాకుమారి, ఎంపిడిఓ గోవర్ధన్, ఎస్సై అజయ్ కుమార్ కోరారు. అధికారులు మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పరిస్థితులు నియంత్రణలోనే ఉన్నా, అప్రమత్తత అవసరం" అని తెలిపారు. ఈ పర్యవేక్షణలో వారి వెంట ఉచ్చూరు విఆర్వో నాగలాపురం భార్గవ్(అయ్యప్ప), పూలతోట పంచాయతి కార్యదర్శి సుధీర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





శ్రీకాళహస్తి పట్టణం,బిపి అగ్రహారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుదూరు లక్ష్మణ్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి దేహానికిహాపూలమాలవేసి నివాళులర్పించారు. మాజి ఎమ్మెల్యేతో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు లక్ష్మణ్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో రత్నం రెడ్డి,ఆర్కార్డ్ శంకర్,ఆర్కార్డు ముత్తు,అడ్వకేట్ లక్ష్మీపతి, సాధన మున్నా రాయల్,స్వామి రెడ్డి భరత్ రెడ్డి,కంట ఉదయ్ కుమార్,కంచి గురవయ్య,బాల గౌడ్,జీవీకే రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

# మొంథా తుఫానుపై ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

## యూరియా విషయంలో ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షులు బూడిద విజయకుమార్ మొంథా తుఫాన్ కు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు మరియు రైతులకు యూరియా పంపిణీ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..







మొంథా తుఫాన్ పై అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎటువంటి సమస్య ఉన్న ఎప్పుడూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి రైతుకు యూరియాను అందచేస్తున్నారు అని అన్నారు. ప్రతి రైతుకు యూరియా అందించడమే నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లక్ష్యం. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు ప్రతి రైతుకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల ముఖ్యనాయకులు, నెల్లూరు రూరల్ ఎమ్మార్వో, ఎం.డి.ఓ, డి.టి. మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఎ.డి, ఎ.ఇ.లు, ఇరిగేషన్ ఏ.ఈ, పంచాయతీ రాజ్ ఎ.ఇ, ఆర్.బ్ల్యూ.ఎస్. ఎ.ఇ, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు...

# జనసేన పర్యటనలో జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

జనసేన పర్యటనలో భాగంగా తొట్టంబేడు మండలం శివనాదపాలెం పంచాయతీలోని రామలింగాపురం గిరిజన కాలనీలో పర్యటించడం జరిగింది. అక్కడున్న గిరిజనులు మాకు చాలా ప్రధానమైనటువంటి సమస్య రోడ్డు. దాదాపుగా 52 సంవత్సరాల నుంచి ఇక్కడ ఉంటున్నాము. ఎన్నో ప్రభుత్వాలు మారినాయి. మా గ్రామానికి రోడ్డు సదుపాయం లేదని గిరిజన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. డోలి మూటలు కట్టుకొని వెళ్లేటువంటి గిరిజన కాలనీలకి పవన్ కళ్యాణ్ రోడ్లు వేయించారు. అది చూసినప్పటి నుంచి మాకు కచ్చితంగా రోడ్డు ఏర్పాటు చేస్తారని మాకు ఒక బలమైన నమ్మకం కలిగింది. ఎలాగైనా మాకు రోడ్డు నిర్మాణం జరిగేలాగా చేయాలని అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట .చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, చందు, ముని చంద్ర, గోపి, కన్నలి.చందు, తదితరులు పాల్గొన్నారు...

# ఏనుగుల సంచారం, తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- ప్రజలకు ధైర్యం చెప్పి నేనున్నానని భరోసా కనిపించారు...
- మూలపల్లి,మాలపల్లి గ్రామాల సమస్యలపై చర్యలకు ఎమ్మెల్యే హామీ...





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని చిన్నరామాపురం, మూలపల్లి, కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో గత వారం రోజులుగా ఏనుగుల దాడులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న నేపథ్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా ఆ ప్రాంతాలను సందర్శించారు. అధికారులు సైతం వెనకడుగు వేస్తున్న మూలపల్లి చెరువుకు స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించిన ఆయన, ఏనుగులు సంచరించిన ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మాలపల్లి గ్రామంలో ప్రజలు సెల్ టవర్, స్మశానవాటిక, త్రాగునీటి బోరు, స్ట్రీట్ లైట్లు, బస్సు షెల్టర్ వంటి పలు సమస్యలను వివరించారు. ప్రజల భయాందోళనలను, సమస్యలను విన్న ఆయన వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏనుగులు సంచరించిన ప్రదేశాలలో అధికారులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించానని అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు, ఈదురు గాలులు కొనసాగే అవకాశం ఉంది. అందువల్ల గ్రామస్తులంతా వచ్చే నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. చెరువులు, కాలువలు, కుంటల వద్దకు పిల్లలను పంపించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.పంటలు, ఆస్తి నష్టం వివరాలను అంచనా వేసి నివేదిక సమర్పించాలని హార్టికల్చర్ మరియు రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. మూలపల్లి చెరువు సమీపంలో రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ ఈఓకు సూచించారు. రాత్రి సమయంలో బయట తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే సూచించారు. ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని అడవుల్లోకి దారి మళ్లించే చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆకస్మిక పర్యటనతో గ్రామాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన రాకతో అధికారులు కూడా తక్షణ చర్యలు ప్రారంభించగా, గ్రామస్తులు స్పందన చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణభద్రతకు ప్రాధాన్యతనిస్తూ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గ్రామస్తులకు తెలిపారు. చెరువు రక్షణ, చేపల వేట సౌకర్యం, సెల్‌టవర్, త్రాగునీటి బోరు, స్ట్రీట్ లైట్లు, స్మశానవాటిక, బస్సు షెల్టర్, కల్వర్టు మరమ్మతులు వంటి పలు సమస్యలను గ్రామస్తులు వివరించినట్లు తెలిపారు. గ్రామస్తులు కోరిన అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఏనుగుల సంచారం, తుఫాన్ ఆందోళన ప్రదేశాలను సందర్శించిన వారిలో ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షుడు, కూటమి నాయకులు,స్థానికులు ఉన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రతపై, ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన తిరుచానూరు సిఐ సునీల్ కుమార్

**– ప్రజల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత**
**– తుఫాన్ తీవ్రతపై తప్పుడు వదంతులు నమ్మవద్దు**

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు



'మొంథా' తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాపై ఉండే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ప్రజల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత నాఇ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలను కచ్చితంగా పాటించి, సహకరించగలరని తిరుచానూరు సిఐ విజ్ఞప్తి చేశారు.ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా, తుఫాన్ తీవ్రతపై తప్పుడు సమాచారం లేదా వదంతులు సోషల్‌మీడియాలో (వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవి)పంచుకునే వ్యక్తులపై జిల్లా పోలీస్‌శాఖ కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.ఈ విపత్తు సమయంలో ప్రజలు బాధ్యతాయుతంగా ఉండి, అధికారికసమాచారాన్ని మాత్రమేనమ్మాలి.అత్యవసర పరిస్థితులు తప్ప, ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షంలో బయటకు వెళ్లవద్దు అని అనవసర ప్రయాణాలు పూర్తిగా మానుకోవాలని, ఆయన సూచించారు.

# తుఫాను తాకిడి ప్రభావం గల తీర ప్రాంత గ్రామాల్లో అధికారుల పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో తుఫాను తాకిడి ప్రభావం తీర ప్రాంత గ్రామాలల్లో సోమవారం తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి శ్రీనివాస్, ఆర్.ఐ అఖిల్ పర్యటించిబ్ ఆయా గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. తూపిలి పాలెం, పూడిరాయదొరువు, గ్రామ పంచాయతీలోని ధీవులుగా ఉన్న మాధవాపురం, పునమానితిప్ప



గ్రామాలకు అధికారులు బోట్ లో వెళ్లి ఆయా గ్రామస్తులను అప్రమత్తం చేశారు. వారికి అవసరమైన నిత్యవసర వస్తువులు, మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. తూపిలి పాలెం సముద్ర తీరం వద్ద ఎవరిని బీచ్ లోకి వెళ్లకుండా వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు...

# గూడలి బ్రిడ్జి ప్రాంతాలను పరిశీలించిన గూడూరు డిఎస్పి గీతా కుమారి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట, వాకాడు మండలాల్లో పరిశీలించిన గూడూరు డిఎస్పి గీతా కుమారి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మొంథా తుఫాన్ కారణంగా గూడూరు డిఎస్పి గీత కుమారి వరద తాకిడి ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ ప్రాంతాన్ని, అక్కడి నుంచి మండలంలోని బాలిరెడ్డిపాలెం వద్ద స్వర్ణముఖి నది కాజవే ప్రాంతాన్ని గుడాలి బ్రిడ్జ్ ను ఆమె పరిశీలించి అక్కడ పరిస్థితులను సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష ను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, కోట సబ్ ఇన్స్పెక్టర్ పవన్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

మంగళవారం , 28 అక్టోబర్, 2025


## సౌత్ జోన్ కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపికైన నన్నయ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి రాజనగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కబడ్డీ ఉమెన్ టీం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటుకు ఎంపికయ్యారని సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి తెలిపారు. సోమవారం కబడ్డీ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి వివరాలు తెలిపారు. తమిళనాడు సేలంలో వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్ లోని అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళా కబడ్డీ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. గొల్లలమామిడాడ లోని డి.ఆర్.కె.రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఇంటర్ కాలేజీయెట్ పోటీలలో ప్రతిభ ఘనపరిచిన 14 మంది క్రీడాకారులకు ఐదు రోజుల కోచింగ్ క్యాంప్ నిర్వహించి జుట్టు ఎంపిక చేశారని చెప్పారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సౌత్ జోన్ పోటీలలో చక్కని ప్రతిభతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య డి జ్యోతిర్మయి, డా పి వెంకటేశ్వరరావు, డా ఏ మట్టారెడ్డి, డా ఎం వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, కోచ్ పి.వి.వి.లక్ష్మి, మేనేజర్ కె.లోవరాజు పాల్గొన్నారు.


## తీరప్రాంత ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలించండి

**ప్రతీ కేంద్రానికి ఇన్‌ఛార్జ్... నాణ్యమైన ఆహారం, మెడికల్ క్యాంపులు**

**తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు**

**వాలంటరీగా వచ్చేవారితో సహాయక చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నిర్దేశం**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

మొంథా తుఫాన్ ముప్పు ఉన్న తీరప్రాంత ప్రజలను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండటంతో ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుఫాన్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, మధ్యాహ్నం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ చేపట్టారు. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలని చెప్పిన సీఎం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. జిల్లాల్లో తుఫాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని, వాలంటరీగా వచ్చేవారిని తుఫాన్ సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని అన్నారు.

### కొండచరియలు జారిపడకుండా జాగ్రత్తలు

మానవ ప్రయత్నంలో ఎటువంటి అలసత్వం కనిపించకూడదని చెప్పిన ముఖ్యమంత్రి... వివిధ జిల్లాల కలెక్టర్లతో అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయని... అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని ఆ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సీఎంకు వివరించారు. ఆర్టీజీఎస్ నుంచి సమాచారం ఎప్పటికప్పుడు అందుతుందని... ఎక్కడా చెరువులు, కాలువ గట్లు తెగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. తుఫాను సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చూసుకోవాలని చెప్పారు. విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి కొండ ప్రాంతాల్లో కొండచరియలు జారిపడి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. మొంథా తుఫాన్ కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలని చెప్పారు.

## మొంథా తుఫాన్ కారణంగా 43 రైళ్లు రద్దు

ప్రజాభూమిసామర్లకోట,

"మొంథా" తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సౌత్ సెంట్రల్ రైల్వే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. విశాఖపట్నం, కొరాపుట్, రాయగడ, గుంటూరు, తిరుపతి, బ్రహ్మపూర్, కట్టక్ ప్రాంతాల మధ్య నడిచే పలు రైళ్లు రద్దు అయ్యాయి. అక్టోబర్ 27 నుండి 30 తేదీల మధ్య ఈ రైళ్లు రద్దు అయ్యాయి.

రద్దయిన రైళ్లు వివరాలు :

18515 విశాఖపట్నం – కొరాపుట్ ఎక్స్‌ప్రెస్ అక్టోబర్ 27న 18516 కొరాపుట్ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 28 నుండి 30 వరకు,

58501 విశాఖపట్నం – కొరాపుట్ ప్యాసింజర్, 58502 కొరాపుట్ – విశాఖపట్నం ప్యాసింజర్, 17267, 17268 కోట – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్,

18584 తిరుపతి – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్,

22875, 22676 విశాఖపట్నం – గుంటూరు డబుల్ డెక్కర్ రైళ్లు ఈ నెల 28న రద్దు చేశారు. ఇంకా విశాఖపట్టణం–రాజమండ్రి మధ్య నడిచే మేము రైళ్లు కూడా తాత్కాలికంగా రద్దు అయినట్టు అధికారులు చెబుతున్నారు. రైల్వే అధికారులు ప్రజలకు రైలు ప్రయాణానికి ముందుగా అధికారిక వెబ్‌సైట్ లేదా 139 హెల్ప్‌లైన్ ద్వారా తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.ప్రయాణికుల భద్రతకు ఇది తాత్కాలిక చర్యగా చేపట్టబడిందని ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రకటించింది. తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఈ మేరకు రైల్వే ఉన్నత అధికారులు సమాచారం ఇచ్చారు.

## శ్రీ సూర్య విద్యా సంస్థ అధినేత వీర బాబుకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు...



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

గౌరవపదమైన విద్యా వృత్తితో పలువురికి సహాయ సహకారాలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే వారిని రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించి గుర్తించి వారికి సౌతరం ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) సేవా సంస్థ ఎస్ పి కే అర్థం అబ్దుల్ కలాం ఆజాద్ సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పని చేస్తూ ప్రజా సేవ చేస్తున్న వారిని గుర్తించి ఈ అవార్డును అందచేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తినిచ్చే ఈ అవార్డును ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు స్టేట్ ప్రెసిడెంట్ అయిన పి నాగయ్య అన్నారు. ఈ సంస్థ ద్వారా అందించే అవార్డులను తీసుకుంటున్న వారు విద్య పట్ల సంఘ సేవ పట్ల ఎంతో కొంత కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారికి ఈ సంస్థ తరపున డాక్టర్ ఎస్ పి జె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు కి ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొల్లుమల్లా వీర వెంకట సత్యనారాయణ అలియాస్ వీరబాబు 2025– 26 ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేయడం జరిగిందని ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. కాగా భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నే జాతీయ ప్రతిభ అవార్డు 2025 విద్యా సంవత్సరానికి ఎంపిక చేసి ఆదివారం గుంటూరు నగరం లోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డ్స్ డాక్టర్ పి నాగయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఎర్రవరం లో ఉన్న శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కి ప్రస్తుత విద్యా సంవత్సరం కి అందజేయడం జరిగిందని నాగయ్య తెలిపారు. ఈ అవార్డు ని గుంటూరు మాజీ ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కొల్లుమల్ల వీరబాబు కి అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ తాను చేస్తున్న విద్యా సేవకు సాంఘిక సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ ఎస్ పి జె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు ఇవ్వడం నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు ఈ అవార్డుతో తనకి మారేంతో బాధ్యత పెంచిదని మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే సంఘంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ అవార్డు ఒక స్ఫూర్తిగా ఉందని దీంతో మరింత బాధ్యత ఏర్పడిందన్నారు. ఈ మేరకు తాను ఆ క్రమంలోనే ఆలోచించి కృషి చేస్తానని వీరబాబు అన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును పొందిన వీరబాబుని మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమానులు కరస్పాండెన్సులు ఉపాధ్యాయులు రాజకీయ ప్రముఖులు బంధువర్గము స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. వీరబాబు ఇలాంటివి ఎన్నో అవార్డులను సంపాదించుకునేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు నిర్వహించి ప్రజలు మన్నన పొందాలని వారంతా ఆకాంక్షించారు.

## జగ్గంపేట కాపు సంఘం నూతన కార్యవర్గం

**– అధ్యక్ష కార్యదర్శులుగా మీసాల చిన్నబాబు తోలేటి సూర్యనారాయణ**

**– సంఘీభావం తెలిపిన పలువురు కాపు నేతలు**



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.

కాకినాడజిల్లా జగ్గంపేట.స్థానిక కాపు సంక్షేమ భవనంలో జగ్గంపేట కాపు సంఘం సర్వసభ్య సమావేశం తాత్కాలిక అధ్యక్షులు మీసాల చిన్న బాబు అధ్యక్షతన జరిగింది. సదరు సమావేశంలో జీను మణి బాబు దేవరపల్లి రామ్మూర్తి , బండారు రాజా లు నూతన కార్యవర్గాన్ని ప్రతిపాదించగా తులా నరసింహారావు, కురుమెళ్ళ నాగేశ్వరరావు , రాయి సాయి బలపరిచారు. అనంతరం కాపు సంఘ ప్రతినిధులు హర్ష ధ్వనాల మధ్య కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది.

కాపు సంక్షేమ సంఘం కార్యవర్గంగౌరవ అధ్యక్షులు :–జీను రాంగోపాల్ (రాంబాబు) దవులూరి ఈశ్వరరావు అధ్యక్షులు –మీసాల చినబాబు ఉపాధ్యక్షులు:–తులా నరసింహారావు మారిశెట్టి రాధా తోట బుచ్చిరాజు ప్రధాన కార్యదర్శి :–తోలేటి సూర్యనారాయణ కార్యదర్శులు:–కురుమెళ్ళ నాగేశ్వరరావు పుర్రె సూరన్న అంగజాల బ్రహ్మాజీరావు కోశాధికారి :–మసకపల్లి భైరవ స్వామి. వీరిని సమావేశం ఏకగ్రీవంగా గా ఎన్నుకున్నది.అనంతరం వక్తలు జీను మణి బాబు , బండారు రాజా, దేవరపల్లి చిన్న రామ్మూర్తి, మారిశెట్టి సత్తిబాబు , గోన చక్రరావు, పెద్ది సత్తిబాబు, రాయి సాయి, గడ్డమూరు బాబ్జి తదితరులు మాట్లాడుతూ కాపు సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలని , మెట్టలోనే అత్యధిక సంఖ్యాబలంగల సామాజిక వర్గం కాపులని , మనలో ఐకమత్యం సంఘీభావం సహకారం కొరవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇకపై సమన్వయంతో పని చేసి సంఘాలు ముందు తీసుకురావాలని కోరారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మీసాల చిన్నబాబు తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ మీ సభ్యుల అందరి సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేదవారికి అండగా ఉంటామని మన కీలక నేతల సహకారంతో నవంబర్ 16 ఆదివారం న జరిగే కార్తీక వన సమారాధన జయప్రదం చేద్దామని తెలిపారు మాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరితో పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారుఈ సమావేశంలో అధికారపు అప్పారావు కాపు , గంటా రమణ , మారిశెట్టి గణేశు, జీను సత్తిబాబు, సిగిరెడ్డి వెంకటరమణ, విస్సాకోటి త్రిమూర్తులు, రాజనాల లక్ష్మణరావు, జాజుల అచ్చుతేశ్వర్రావు, లక్కాకుల శ్రీను, పుర్రె వీరబాబు, మారిశెట్టి గంగాధర్ , సిరిబోలు గోవిందు , వెలిశెట్టి శ్రీనివాసరావు , బండారు నాని , మారిశెట్టి వెంకట సూర్యనారాయణ, డొంకిన మధుసూదనరావు , కోడూరు సతీష్ , అమ్మ స్టిక్కరింగ్ శేఖర్ , గాది రాంబాబు , కురుమేళ్ళ శ్రీను , అంగజాల కాటమస్వామి , పేకెట్ నారాయణ , ముకుంద దుర్గారావు, చక్కర రావు , బల రాంబాబు బండారు నాని, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ ప్రవాహం సాధారణ స్థితిలోనే ఉంది...

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**తూర్పుగోదావరి జిల్లా సహాయ చర్యల ప్రత్యేక అధికారి కె. కన్నబాబు**



ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

ఎర్రకాలువ ప్రవాహం ప్రస్తుతం పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తూర్పు గోదావరి జిల్లా సహాయ చర్యల ప్రత్యేక అధికారి, ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో సోమవారం నిడదవోలులో ఆయన పర్యటించి, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్షించారు. రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, జిల్లా మంత్రి కందుల దుర్గేష్ సూచనలతో, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో సమన్వయం చేసుకుంటూ లోతట్టు మరియు ఎర్రకాలువ పరిసర ప్రాంతాల్లో పర్యటనలు నిర్వహించామన్నారు. ఎర్రకాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తుందన్న వార్తల నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొనగా, ప్రస్తుతం కేవలం 2 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే ప్రవహిస్తోందని, ఇది ప్రమాదకర స్థాయిలో కాదని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఆధారంగా ప్రవాహం కొంత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, పరిస్థితి పర్యవేక్షణలో ఉందన్నారు. ఎర్రకాలువ ఉప్పొంగే పరిస్థితి లేదని, నిడదవోలు పట్టణం సురక్షితమని వివరించారు. తుఫాన్ సమయంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, లోతట్టు ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావం తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని కె. కన్నబాబు తెలిపారు.జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నామని, పంటల రక్షణ, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ, తాగునీటి సదుపాయాలు వంటి అంశాలపై యంత్రాంగం 24 గంటలు పనిచేస్తోందని కె. కన్నబాబు తెలిపారు. ఏ సమస్య ఉన్నా వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే తుఫాన్ ప్రభావాన్ని తగ్గించి సాధారణ స్థితిని త్వరగా నెలకొల్పగలమన్నారు.ఈ సమావేశంలో ఆర్డిఓ రాణి సుస్మిత, మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మునిసిపల్ కమిషనర్ కృష్ణ వేణి, తహసిల్దార్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో విస్తృత పునరావాస ఏర్పాట్లు చేసాం..**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.



తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రతిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో, సంబంధిత అధికారుల సమన్వయంతో విస్తృత స్థాయిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వర్షాలు, ఈదురు గాలులు, వరదల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మాట్లాడుతూ, తుఫాన్ తాకిడికి గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రజలకు త్రాగునీరు, నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు నిరంతరంగా అందించేందుకు అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాం అని తెలిపారు. విద్యుత్ అంతరాయం సంభవించినా గ్రామాల్లో త్రాగునీటి సరఫరా నిలిపిపోకుండా జనరేటర్లు, ట్రాక్టర్లు, జెసిబీలను సిద్ధంగా ఉంచినట్లు ఆమె చెప్పారు. ప్రత్తిపాడు మండలంలో 25 పునరావాస కేంద్రాలు, 14 జెసిబీలు, 19 ట్రాక్టర్లు, 12 జనరేటర్లు ఏర్పాటు చేశారు.రౌతులపూడి మండలంలో 11 పునరావాస కేంద్రాలు, 8 జెసిబీలు, 5 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు సిద్ధం చేశారు.ఏలేశ్వరం మండలంలో 19 పునరావాస కేంద్రాలు, 6 జెసిబీలు, 10 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు ఏర్పాటు చేశారు.శంఖవరం మండలంలో 9 పునరావాస కేంద్రాలు, 5 జెసిబీలు, 14 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు సిద్ధం చేశారు.అదే విధంగా ఏలేరు జలాశయం నుండి 4,500 టీఎంసీల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినప్పటికీ, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నీటి విడుదల పూర్తిగా నియంత్రణలో ఉందని, ఎలాంటి నష్టం సంభవించదని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు మరియు సౌకర్యాలను వినియోగించుకోవాలని, అవసరమైతే కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా విజ్ఞప్తి చేశారు.

## ముంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఏలేశ్వరం మున్సిపల్ చైర్మన్ అలమండ సత్యవతి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం.ముంతా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధి కారుల సూచనలు తప్పక పాటించాలని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య సోమవారం అన్నారు.తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు తెలిపారన్నారు.ముఖ్యంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో అత్యవసరమైతే తప్ప తుఫాన్ సమయంలో ప్రజలు బయట తిరగరాదని చైర్మన్ సత్యవతి చలమయ్య కోరారు. ఏలేరు జలాశయం నుండి తుఫాన్ కారణంగా ఏలేరు కాలువ ద్వారా ఇప్పటికె సుమారు 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని అన్నారు. ఈ తరుణంలో అప్పన్నపాలెం బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితి తలెత్తుతుందని,సమీప ప్రజలందరూ కృంగిన బ్రిడ్జి వద్దకు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేస్తున్నారని అన్నారు, ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రాంతాలలో ప్రజలందరూ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని కోరారు.

## జాతీయ స్థాయి జరిగే ఆటల పోటీకి ఎంపికైన ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థి విజయ లక్ష్మి : ప్రిన్సిపాల్ చంద్ర శారదా



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఎస్ జి ఎఫ్ అండర్ –19 ఇంటర్డిస్ట్రిక్ట్ కంపిటేషన్ క కాకినాడ జిల్లా డి ఎస్ సి స్టేడియంలో జరిగిన హై జంప్,విభాగంలో పాల్గొని విజయం సాధించిందని ఏలేశ్వరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్ర శారదా ఆదివారం తెలిపారు.కాకినాడ జిల్లా తరుపున పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు డివిజన్ పెదవేగి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాలలో ఇతర జిల్లాలతో జరిగిన పోటీలలో హై జంప్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము తరుపున జరగబోయే జాతీయ స్థాయి ఆటల పోటీలో పాల్గొంటున్న ఏలేశ్వరం బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని బి. విజయలక్ష్మి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ చంద్ర శారదా ఆదివారం తెలిపారు.

## అచ్యుతాపురం రైల్వే గేట్ ప్రక్కన ప్రమాదంగా మారిన హెూర్డింగ్ ప్రేమ్



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

నిత్యం రద్దీగా ఉండే అచ్చుతాపురం రైల్వే గేటు ప్రాంతంలో గాంధీనగర్ వైపు ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పై నిరుపయోగంగా ఉన్న ప్రకటనలకు సంబంధించిన ఒక ఇనుప ప్రేమ్ చేసిన హెూడ్డింగ్స్ వర్షానికి నానిపోయి అవి గాలిలో వేలాడుతున్నట్టు ఉన్నది. రైల్వే గేటు వేసి రద్దీగా ఉన్న సమయంలో అది పక్కన ఉన్న కరెంటు తీగల పై పడి గేటు వేసిన సమయంలో ప్రయాణికుల పై పడి పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం ఉన్న తుఫాను ప్రభావంతో అది పొరపాటున ఎవరి మీద అయినా పడితే తీవ్ర గాయాలయ్యే ప్రమాదం ఉందని అటువైపుగా వెళుతున్న ప్రయాణికులు వాపోతున్నారు. దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకొని వెంటనే దాన్ని తీసివేయడం గాని లేకుంటే మరింత బలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# మా జీవితాల్లో కొత్త వెలుగును ప్రసాదించారు

## మంత్రి రామానాయుడును సన్మానించిన డీఎస్సీ ఉపాధ్యాయులు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**
మా జీవితాల్లో కొత్త వెలుగును ప్రసాదించారని మీ వల్లే మేమంతా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలుసాధించామని, మాకు కనిపించే దేవుడు మీరేనంటూ జీవితాంతం రుణపడి ఉంటామంటూ మంత్రి రామానాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన 40 మంది ఉపాధ్యాయులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను మంత్రి రామానాయుడు సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా తమ రామానాయుడు ను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనకు పాట రూపంలో కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ముందుగా మంత్రి అందరితో కలిసి కేక్ కట్ చేయించి స్వయంగా తినిపించారు. బాణాసంచా కాల్చారు. ఉద్యోగలు పొందిన ఉపాధ్యాయులంతా తమ కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 133 రోజులు 600 మందికి డిఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహించారన్నారు. దాదాపు సుమారు రెండు కోట్లు ఖర్చుపెట్టి డీఎస్సీ కోచింగ్ లో అభ్యర్థులకు అన్ని సదుపాయాలు సమకూర్చడంతోపాటు నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పించారు. రోజంతా టిఫిన్, భోజనాలు, బాదం పాలు వంటివి ఏర్పాటు చేశారు. రోజువారీ పరీక్షలతో పాటు గ్రాండ్ పరీక్షలో నిర్వహించి రామంతా డీఎస్సీలో విజయం సాధించేలా మార్గం చూపించారు. అందువల్లనే ఒక పాలకొల్లు నియోజకవర్గంలోనే 40 మంది వరకు ఉద్యోగాలు సాధించామని ఇది ఒక చరిత్ర అన్నారు. ఇదొక్కటే కాదు. మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయన మానవత్వానికి నిదర్శనం అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఆయన ప్రజల మనిషిని, నేడు మంత్రిగా రాష్ట్ర ప్రజలందరి వాడు అయ్యారని కొనియాడారు. కొందరైతే భావోధ్వగంతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణచంద్రరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల కుటుంబాలను "కోట" హై స్కూల్‌కి తరలింపు




**ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట**
మొండికేసిన సంచార జాతర కుటుంబాలను రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, పోలీసులు ఎంటికలకు కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలించారు. ముంత తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కామవరపు కోట వీరభద్ర స్వామి కోటగట్టు ప్రాంగణంలో టెంట్లు వేసుకుని ఉన్న నిరుపేదలకు మండల ప్రత్యేక అధికారి కె వి సుబ్బారావు ఎంపిడిఓ ఎం సరళ కుమారి, తడికలపూడి ఎస్ఐ చెన్న రావు కామవరపుకోటలో.. జిల్లా పరిషత్ హైస్కూలులో పునరావాస కేంద్రానికి తరలించారు. వీరికి అన్ని వసతులు కల్పించాలని మండల ప్రత్యే క అధికారి కెవిసుబ్బారావు గ్రామపంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో త్రీ డేస్ వర్క్ షాప్



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**
స్థానిక గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో మొదటి మరియు రెండవ సంవత్సర విద్యార్థులకు హాకీ గేమ్ పై త్రీ డేస్ వర్క్ షాప్ ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై పోల్ రెడ్డి కన్వీనర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య రిసోర్స్ పర్సన్ గా థియేటర్ దాస్ సీనియర్ కోచ్ మరియు ఫార్మర్ ఇంటర్నేషనల్ ప్లేయర్ అదేవిధంగా రంజిత్ ఎన్ ఐ ఎస్ హాకీ కోచ్ నక్కపల్లి వారు విచ్చేసి విద్యార్థులకు హాకీ క్రీడ మీద తీరిటికల్ మరియు ప్రాక్టికల్ ఆటలకు సంబంధించి పూర్తి సమాచారం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ఈశ్వర్ , అజయ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది సూపర్డెంట్ పతాంజలి జై శ్రీ పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు**
ఏలూరు నగరంలో తుఫాన్ ప్రభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని, ఇందుకోసం నిర్విరామంగా శ్రమించాలని కార్పొరేషన్ అధికారులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశించారు. మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో ముందస్తుగా నగరంలో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఏలూరులోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చంటి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రధానంగా ఏలూరు 1టౌన్, 2టౌన్‌లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెండు పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే చంటి ఆదేశించారు. అలాగే తుఫాన్ ప్రభావంతో ఎదురయ్యే విపత్తును ఎదుర్కొనేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లో రానున్న 48 గంటల పాటూ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే చంటి సూచించారు. సమావేశంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకట రత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, అదనపు కమిషనర్ డి. శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, ఎంఈ సురేంద్రబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక పరిష్కారం

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్



**ప్రజా భూమి ప్రతినిధి – నిడదవోలు**
ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి కందుల దుర్గేష్ అప్రమత్తం చేశారు. మొంథా తుఫాన్ సహాయ చర్యల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అధికారిగా కె. కన్నబాబును నియమించిన నేపథ్యంలో మంత్రి దుర్గేష్ కు ఆయనకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి కె. కన్నబాబు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఇతర అధికారులు కలిసి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలతో పాటు ఎర్ర కాలువ ముంపు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఎర్ర కాలువ ముంపు తాజా పరిస్థితులపై స్థానిక రైతాంగాన్ని, కూటమి నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎర్రకాలువ ముంపు వల్ల అత్యధికంగా ప్రభావితం అయ్యే గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల్లో కాలువ పొడవునా గేట్లు, ఇతర నిర్మాణాల మరమ్మత్తులు చేపట్టి ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలన్న సంకల్పంతో మంత్రి కందుల దుర్గేష్ పనిచేస్తున్నారు. ఎర్రకాలువ వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే జిల్లా అధికారులకు మంత్రి దుర్గేష్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది ఎర్రకాలువ ముంపు వల్ల తూర్పు గోదావరి జిల్లాలో నష్టపోయిన పంట పొలాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, హెూం, విపత్తుల నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కందుల దుర్గేష్ బృందం పరిశీలించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంతో పలుమార్లు చర్చించి గతేడాది ఎర్రకాలువ ముంపు ధాటికి నష్టపోయిన రైతులకు రూ.5 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదలకు మంత్రి కందులదుర్గేష్ కృషి చేసిన విషయం విదితమే. మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు



**ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం**
పట్నంలోని స్థానిక నారాయణ ఈ టెక్నో స్కూల్లో నిన్న జరిగిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలను శ్రీ హంస చెస్ అకాడమీ వారి ఆర్గనైజింగ్ లో నిర్వహించడం జరిగింది సదరు పోటీలలో రాష్ట్రంలోని ఐదు జిల్లాల నుండి సుమారు రెండు వందల మంది పిల్లలు ఆడిఉన్నారు ఈ టోర్నమెంట్లో ఉత్తీర్ణత సాధించిన వారిలో పదిహేను మంది పిల్లలను నవంబర్ 22 నుండి 24 వరకు విజయవాడలో జరిగే ఇంటర్నేషనల్ రేటింగ్ టోర్నమెంట్లో ఆడెందుకు అర్హత సాధించిఉన్నారు శ్రీ సాయి నంద గోపాల్ మొదటి స్థానం నవదీప్ కావూరి రెండవ స్థానం,క్రరీ ఓంకార్ మూడో స్థానం కుషాల్ కార్తికేయ నాయుడు నాలుగో స్థానం సూర్య జితేష్ ఇదోవ స్థానం మరియు బెస్ట్ ఓపెన్ మహిళగా ఎస్ శ్యామల నీ విజేతలు గా చీఫ్ ఆర్బిటర్ కిరణ్ కుమార్ ప్రకటించారు మన జంగారెడ్డిగూడెం మెట్ట ప్రాంతంలో ఇంతటి పెద్ద స్టేట్ టోర్నమెంట్ జరగడం వలన స్థానిక ప్లేయర్లకు మంచి అవకాశాలు వస్తాయని ఈ అవకాశం కల్పించిన ఆంధ్ర చెస్ అసోసియేషన్ వారికి ఏలూరు డిస్ట్రిక్ట్ ఆథో కమిటీ వారికి ఈ టోర్నమెంట్ జరుపుకోవడానికి ఇంత మంచి వెన్యూ ఇచ్చిన నారాయణ ఈ టెక్నో స్కూల్ యాజమాన్య వారికి టోర్నమెంట్ డైరెక్టర్ సూర్య నాగేశ్వరావు కృతజ్ఞతలు తెలిపి ఉన్నారు. అదేవిధంగా చదరంగం ఆడటం వల్ల పిల్లలు మేధాశక్తి పెరుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు స్కూల్ వయసు నుండి పిల్లలకు చదరంగం నేర్పించాలని అందువల్ల భవిష్యత్తులో అన్ని విషయాల్లో వాళ్ళు మంచి నిర్ణయాలు తీసుకోవ డానికి ఈ టోర్నమెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా ఆదిత్య నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ రెడ్డి రామలక్ష్మి నర్సింగ్ హెూమ్ డాక్టర్ ప్రసాద్ సీనియర్ జర్నలిస్ట్ జై బాబు ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ శర్మ శ్రీహంశ చెస్‌అకాడమీ డైరెక్టర్ సురేఖ కోచ్ లు చంద్ర శేఖర్‌యోహాను లక్ష్మణరావు సూర్యనారాయణ సూర్య కుమారి మహేష్ పాల్గొన్నారు.

# తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉన్నారు

## గుండేరు వాగు వద్ద ప్రమాద నివారణ చర్యలు పర్యవేక్షిస్తున్న దెందులూరు తాసిల్దార్



**ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు**
దెందులూరు మండలంలో తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని దెందులూరు తాసిల్దార్ బి ,సుమతి అన్నారు. దెందులూరు లో షైఫన్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గుండేరు వాగు వద్ద ప్రమాద నివారణ చర్యలు, సహాయక పనులను సుమతి పర్యవేక్షించారు. ఇరిగేషన్ ఏయి ఎం శివ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆదిత్య, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వీఆర్వోలు ప్రజలను తుఫాన్ ప్రమాదం పట్ల అప్రమత్తం చేయాలి

### తహసీల్దార్ దుర్గా కిషోర్



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుండి అందిన తాజా హెచ్చరిక ప్రకారం, పశ్చిమ గోదావరి జిల్లాలో తదుపరి 3 గంటల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం, బలమైన గాలులు (40–50 కిమీ/గం) వచ్చే అవకాశం ఉంది. అందువల్ల, మండలంలోని అన్ని వి ఆర్ ఓ లు క్రింది సూచనల ప్రకారం ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలి అని తహసీల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని దేవాలయాలు, చర్చిలు, మసీ దులు మొదలైన ప్రదేశాలలో మైక్‌ల ద్వారా ప్రకటనలు చేయాలి. టమ్‌టమ్ ద్వారా కూడా ప్రజలకు హెచ్చరికను తెలియజేయాలి.

**ప్రజలకు క్రింది భద్రతా సూచనలు స్పష్టంగా చెప్పాలి:**

ఇళ్లలోనే ఉండండి, చెట్ల దగ్గర లేదా బహిరంగ ప్రదేశాలలో నిలబడవద్దు. టిన్ షీట్లు, హెూర్డింగ్స్ వంటి వస్తువులను బిగించి ఉంచండి. విద్యుత్ వైర్ల దగ్గరికి వెళ్లవద్దు, పిడుగు పడే సమయంలో విద్యుత్ పరికరాలను విడదీయండి. రైతులు – ఉరుములు, మెరుపులు సమయంలో పొలాలకు వెళ్లకండి అవసరంలేని ప్రయాణాలు చేయవద్దు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించాలి.ప్రతి గ్రామం నుండి టమ్‌టమ్ సర్టిఫికేట్‌ను తప్పనిసరిగా ఈ కార్యాలయానికి సమర్పించాలి అని తహసీల్దార్ దుర్గా కిషోర్ కోరారు.

## ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుబ్బా రాంబాబు



**ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం**
ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పోలవరం నియోజకవర్గం ఎల్ఎన్ డి పేటకు చెందిన గుబ్బా రాంబాబు నియమితులయినట్లు స్థానిక పత్రికలకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం ఆర్యవైశ్యుల అభ్యున్నతి సమస్యల పరిష్కారం గురించి శ్రమించే రాంబాబుకు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన రాంబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల ద్వారా సమాజానికి తాను చేస్తున్న సేవలను, ఆర్యవైశ్యుల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ లో స్థానం కల్పించినట్లు చెప్పారు.

# తుఫాన్ ముప్పు నుండి ప్రజలను రక్షించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహారిస్తున్నాం : ఎమ్మెల్యే బడే చంటి





**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు**
ముంచుకొస్తున్న తుఫాన్ ముప్పు నుండి ప్రజల్ని రక్షించే విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగానే నగరానికి ప్రధాన సమస్యగా మారిన డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నామని పేర్కొన్న ఆయన,,, ప్రజలు డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలు వంటివి వేయవద్దని సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం సోమవారం ప్రారంభమైన నేపథ్యంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో నగరంలో ముందస్తు చర్యలను వేగవంతం చేశారు. ఈ తుఫాన్ కారణంగా ఏలూరులో 86 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించడంతో ఎమ్మెల్యే చంటి అధికారులను, సిబ్బందిని మరింత అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. ప్రధానంగా నగరంలో కురిసిన వర్షపునీరు డ్రైన్‌ల ద్వారా బయటకు సజావుగా పారుదల జరిగేందుకు అవరోధంగా మారి, నగరంలోని లోతట్టు ప్రాంతాల్లోన్ని రోడ్లన్నీ ముంపునకు గురయ్యేందుకు కారణమవుతోన్న ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు ప్రక్రియను నిర్వహించగా,,, ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్వయంగా పరిశీలించారు. నగరంలోని మురుగునీరు, వర్షపునీరు పారుదలకు ప్రధానమైన జాలిపూడి డ్రైనేజీకి అనుసంధానంగా నగరంలో నుండి వెళ్లే నవాబుపేట బరేల్ గ్రౌండ్ వైపు ఉన్న డ్రైనేజీ, దెయ్యాల తూము డ్రైనేజీ, డిఎం & హెచ్ఓ కార్యాలయం వద్ద ఉన్న డ్రైనేజీ, టీవీఎస్ షోరూం వద్ద ఉన్న డ్రైనేజీల్లో ఈ పనులను పారిశుద్ధ్య సిబ్బంది అలాగే క్రేన్‌లు, ట్రాక్టర్లతో నిర్వహిస్తూ వస్తున్నారు. జోరువర్షంలో సైతం ఆ పనులను పరిశీలించిన ఆయన,,, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎట్టిపరిస్థితుల్లో పదేపదే ముంపు సమస్య పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే చంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మొంథా తుఫాన్ దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు చెప్పారు. వర్షపునీరు సజావుగా బయటకు పారుదల అయ్యేందుకు డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలు అవరోధాలుగా మారుతున్నాయని, వాటిని తొలగించే పనులను ముమ్మరం చేశామని చెప్పారు. ఇదేసమయంలో ప్రజలు కూడా డ్రైన్లలో వ్యర్థాలు వేయవద్దని సూచించారు. అలాగే అధికారుల, సచివాలయ సిబ్బంది పరిస్థితు లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే బడేటి చంటి కీలక సూచనలు చేశారు. ఆయన వెంట ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,ఎంఈ సురేంద్రబాబు, ఏపీ ఎన్జీవోస్ నాయకులు చోడగిరి శ్రీనివాసరావు మరియు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు తదితరలు పాల్గొన్నారు. అలాగే ముందుస్తు చర్యల్లో భాగంగా స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ వద్ద ఉన్న ఇరిగేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఇసుక బస్తాలను నింపుతున్న ప్రక్రియను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.

# సహకార వ్యవస్థ బలోపేతంతోనే ఆర్థిక అంతరాలు తగ్గింపు

- ఈ నెల 28న అమలాపురంలో నూతన బ్రాంచ్ ప్రారంభం
- ఐదేళ్లల్లో అమలాపురం బ్రాంచ్ ద్వారా రూ.100 కోట్ల లావాదేవీలు లక్ష్యం




ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ జె.వి.సత్యనారాయణ మూర్తి సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆర్థిక అంతరాల తగ్గింపునకు సహకార వ్యవస్థ బలోపేతమే పరిష్కార మార్గమని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్, జె.వి. సత్యనారాయణ మూర్తి అన్నారు.డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ముస్లింవీధి, శ్రీదేవి మార్కెట్, జై శ్రీరాం జంక్షన్ నందు బ్యాంకు 58వ నూతన శాఖను ఈ నెల 28 వ తేదీన ప్రారంభించనున్న సందర్భంగా సోమవారం బ్యాంకు ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.సమాజంలో కోటీశ్వరుల జాబితా పెరుగుతుంటే, మరో వైపు సామాన్యుల ఆర్థిక స్థితిగతులు రోజు రోజుకు దిగజారడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఈ దేశంలో పేద, మధ్య తరగతి వర్గ ప్రజల ఆర్థిక అవసరాలకు సహకార అర్బన్ బ్యాంకులు బాసటగా నిలుస్తున్నా యన్నారు. విశాఖ నగరంలో 1916 ఫిబ్రవరి 5వ తేదీన కార్యకలాపాలు ప్రారంభించిన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ నేడు తెలుగు రాష్ట్రాల్లో 57 బ్రాంచ్ ల ద్వారా బహుళ రాష్ట్రాల అర్బన్ బ్యాంకుగా ప్రజలకు సేవలు అందిస్తున్నదన్నారు. భారత దేశ సహకార చిత్రపటంలో నాన్ షెడ్యూల్డ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో అతిపెద్దదిగా, సహకార సూత్రాలను త్రికరణ శుద్ధిగా పాటిస్తూ ప్రత్యేకతను చాటు కుంటోందన్నారు. డిపాజిటర్లను సభ్యులుగా చేర్చడం ద్వారా బ్యాంకు పాలక వర్గం నిర్ణయాల్లో వారిని కూడా భాగస్వాములను చేస్తూ నూతన ఒరవడితో ముందుకు సాగుతున్న దన్నారు. వాణిజ్య బ్యాంకుల నుంచి ఎటువంటి తోడ్పాటు పొందలేని ప్రజలకు 'విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు' ప్రత్యామ్నాయ బ్యాంకుగా గుర్తింపు సాధించిందన్నారు.ఇప్పటివరకూ 15 సొంత భవనాలు కలిగిన విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ 2025–26 ఆర్థిక సంవత్సరంలో విశాఖ లోని గాజువాక, గోపాలపట్నం,విజయవాడ లోని నూతన సొంత భవనాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.అమలాపురం ప్రాంతంలో సహకార ఉద్యమ పునాదులను పటిష్ట పరిచే ఉద్దేశంతో రానున్న ఐదేళ్లలో రూ.100 కోట్ల ఆర్థిక కార్యకలాపాల లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు.తమ బ్యాంక్ ద్వారా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని సభ్యులు, ఖాతాదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు, సీఈవో వి.వి. బీ.వరలక్ష్మి,కాకినాడ జోనల్ మేనేజర్ టీ.ఆర్. ఠాగూర్,బ్రాంచ్ మేనేజర్ శాంతి కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువులుపై మున్సిపల్ కమిషనర్ అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజు అధ్యక్షతన హెూటల్ , ఫాస్ట్ ఫుడ్ వర్తకుల సంఘం సభ్యులకు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈమేరకు సోమవారం రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని, 10 రకాల ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయ వస్తువులను స్టాల్స్ పెట్టి ప్రదర్శన ద్వారా వర్తకులలో అవగాహన కల్పించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అడిగిన బయోడిగ్రేడబుల్ కవర్లు అనగా నేలలో కరిగే మొక్క జొన్న కంకి తో తయారుచేసిన కవర్లు మాత్రమే ఇవ్వవలేనని మరియు వాటికి ఐదు రూపాయలు ఛార్జిలను వసూలు చేసుకొన వచ్చునని సూచించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన సూచనలు, జీవోలను వివరిస్తూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ గురించి వివరించారు. రామచంద్రపురం పరిధిలో గల హెూటలలో, టిఫిన్, పానీపూరి బండ్లు, పళ్ళ దుకాణాలు, కిరాణా దుకాణాలు నిర్వహించే అందరూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ,ఫుడ్ సేఫ్టీ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆహార పదార్థాలు అమ్మేవారు నిల్వ ఆహర పదార్ధాలను అమ్మినట్లయితే తగిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సమావేశానికి హెూటల్ వర్తకుల ప్రెసిడెంట్ కె.శివ, ట్రెజరరు చిన్ని స్వామి, సెక్రెటరీ రాజు, నవీన్‌లు, తధితర వర్తకుసంఘ సభ్యులు పాల్గొన్నారు.ముంధా తుఫాను దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్య వసరమైతే తప్ప బయటకు రాకూడదని, నిత్యవసర సరుకులు అవసరమేరకు సమకూ ర్చుకోవాలని విద్యుత్ అంతరాయాలు ఏర్పడినట్లు అయినా కొవ్వొత్తులు అందుబాటులో ఉంచు కోవాలని ఏదైనా అత్యవసరం అయితే పురపాలక సంఘ కార్యలయం నందు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెం. 08857 242349 నకు సంప్రదించవలసినదిగా పట్టణ ప్రజలకు తెలియజేసారు.

## మొంథా తుఫాన్ ప్రభావంపై సర్పంచ్ సతీష్ రావు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ రెవిన్యూ సచివాలయం సిబ్బంది గ్రామస్థులకుమొంథా తుఫాన్ ప్రభావంపై పూరి గుడిసెలు,శిధిలావస్థలో ఉన్న ఇళ్ళలకు తిరిగి,గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో ముందస్తు పునరావస చర్యలు చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ జెడ్ పి పి ఎచ్ స్కూల్, కమ్యూనిటీ హాల్స్‌లలో ఉండడానికి అన్ని వసతులతో పాటు భోజనాలు ఏర్పటు చేసామని కావున గ్రామస్థులు ఎక్కడికీ ప్రయాణాలు చేయకుండా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని, పశువులను కూడా సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు.నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రైవేట్ బస్సు ప్రమాద ఘటనలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

- ఈ బస్సు ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యం, ప్రభుత్వ హత్యే.
- ఇది ఏ విధంగా ఉంది అంటే "చేతులు కాలాక ఆకులు పట్టుకునట్టు" అనే సామెతలా ఉంది ప్రభుత్వం తీరు.



ప్రజభూమిప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – కర్నూలు వద్ద హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లే ప్రైవేటు బస్సు ప్రమాదం జరిగి అందులో మంటలు చెలరేగి సుమారు 19 మంది చనిపోగా మిగిలిన వారు గాయాలు పాలయ్యారు. చనిపోయిన 19 మందిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామానికి చెందిన కొవ్వూరు శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కూడా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి హైదరాబాదులో క్రేన్ ఆపరేటింగ్ వర్క్ చేస్తారు. ఒక పని నిమిత్తం బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అందులో భాగంగా సోమవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెం లోని శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని యన అన్నారు. ఈ ప్రమాద ఘటనలో చనిపోయిన వారికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారని, కనీసం ఒక్కో కుటుంబానికి 25 లక్షలు చొప్పున ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి ఈ ప్రభుత్వం తీసుకోవట్లేదనీ, ప్రమాదం జరిగిన తర్వాత మాత్రం 289 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఆ శాఖ అధికారులు తెలుపుతున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు ఏ విధంగా ఉంది అంటే చేతులు కాలాక ఆకులు పట్టుకోవడంలా ఉందని, ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరగవు కదా అని ఆయన అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ మనీశ్ కుమార్ సిన్హా ఆదేశాల మేరకు 289 ట్రావెల్ బస్సులపై అధికారులు కేసులు నమోదు చేస్తే అందులో అగ్నిమాపక పరికరాలు లేని బస్సులు 103, రవాణా చట్టాన్ని లెక్కచేయకుండా తిరుగుతున్న బస్సులు 18, అత్యవసర ద్వారం లేని బస్సులు 13, అసలు సరైన పత్రాలు లేని బస్సులు 127 ఉన్నాయని స్వయంగా ఆంధ్రజ్యోతి పత్రికలోనే ప్రచురించారు. అలాగే ప్రతి ఆరు నెలలకి ఒకసారి జరగవలసిన రోడ్డు భద్రత సమావేశాలు జరపడం లేదని కూడా పత్రికలో ప్రచురించారు. అధికారులు ప్రైవేట్ బస్సులు యాజమాన్యంతో చేతులు కలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, రాత్రి ఒంటిగంట వరకు బెల్ట్ షాపులు నడిపి ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆయన విమర్శించారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో ఎంపీ హరీష్




ప్రజా భూమి ప్రతినిధి–అమలాపురం

జిల్లాలోని అమలాపురం పార్లమెంట్ పరిధిలోని గ్రామాల పరిస్థితులపై ఆరా తీసిన ఎంప మొంధా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు మిన్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో విలీనమై అమలాపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న తాళ్లరేవు మండలంలోని గ్రామాల ప్రస్తుత పరిస్థితి పై అధికారులను హరీష్ ఆరా తీశారు. విపత్కర పరిస్థితులు ఎదురైనా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. అవసరమైతే చెయ్యాల్సిన సహాయక చర్యలపై దృష్టి సారించాలని ఎంపీ హరీష్ అధికారులకు సూచించారు. అలాగే ఈ సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ ని, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పని, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్‌ని విపత్కర పరిస్థితులు ఏర్పడితే తమ పరిధిలోని గ్రామాలకు పూర్తి సహాయ సహకారాలను అందించాలని ఎంపీ హరీష్ కోరినట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ కుంతీదేవి మహెూత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



మండలంలోని విఆర్ పురం గ్రామంలోనీ అంబేద్కర్ కాలనీలో వైభవంగా కుంతీదేవి మహెూత్సవములు జరిగాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహెూత్సవము ఆదివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి అల్లాడి అచ్చిరాజు మాట్లాడుతూ దసరా మరియు దీపా వళి పండుగల మధ్య కొంతకాలం ఈ ఆచా రాన్ని ఆచరించే నాల్గవ తరం మేము" అని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో కోలాటం, డీజే సౌండ్స్, సంప్రదాయ వాయిద్యాలు, బాణాసంచా కాల్పులతో పురవీధులలో నంది మరియు కుంతి దేవి ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున కుంతి దేవిని భక్తి శ్రద్ధలతో పసుపు కుంకుమలు సమ ర్పించి పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుంతీదేవి మహెూత్సవములు ప్రతి మూడు సంవత్సరాలకు సంబరాలు చేయడం ఆనవాయితిగా జరుగుతుందని, ఇలా చేయడం తో మా గ్రామం సుభిక్షంగా ఉందని ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నామని తెలిపారు.

# మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

- డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు.
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన
- ఆర్డీవో దేవరకొండ అఖిల

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకృతి విపత్తులు, నిర్వహణ శాఖ వారి సూచనలు మేరకు రానున్న మొంథా తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు ఆమె నియోజకవర్గంలో సోమవారం విత్రృతంగా పర్యటించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు తీరుని పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు మూడు రోజుల్లో మొంథా తుఫాన్ కారణంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మీదుగా తీవ్ర ఈదురు గాలులు , భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరా. మొంథా తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్. అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో ప్రజలు అందరికి, అధికారులు అందరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ,కంట్రోల్ రూములు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.ఆర్డీవో డి.అఖిల, రామచంద్రపురం మండలంలో మాలపాడు గ్రామము నందు ఎం.పి.పి స్కూల్ మరియు వెంకటాయపాలెం గ్రామము నందు జిల్లా పరిషత్ హై స్కూల్లోను, కే.గంగవరం మండలం లో గంగవరం, కోటిపల్లి గ్రామములలో జిల్లా పరిషత్ హైస్కూల్ గంగవరం, కోటిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లను తనిఖీ చేసి అక్కడ ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సందర్శించి, ముందుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు వెంటనే వెళ్ళ విధముగా చర్యలు తీసుకోమని మండల అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశములు మేరకు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మండల స్థాయి కార్యాలయంలలో మండల అధికారులతోనూ మరియు రెవెన్యూ డివిజన్ అధికారి, రామచంద్రపురం వారి కార్యాలయం నందు డివిజనల్ స్థాయి అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైయిందని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో రామచంద్రపురం, కే.గంగవరం, మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల లో మరియు మండపేట, రామచంద్రపురం మున్సిపాలిటీలలో తుఫాను కారణంగా ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చినా డివిజనల్ స్థాయి కంట్రోల్ రూమ్ లేదా మండలస్థాయి కంట్రోల్ రూమ్ కు ప్రజలు వెంటనే సంప్రదించాలని కోరారు . డివిజన్ కంట్రోల్ రూమ్ దృష్టికి వచ్చినటువంటి సమస్యలను వెంటనే మండల స్థాయి సంబందిత అధికారులకు తెలియజేసి పరిష్కరించే విధము గా చర్యలు తీసుకొను నిమిత్తం డివిజనల్ స్థాయి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో కంట్రోల్ రూమును రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయము నందు ఏర్పాటు చేసారు.

తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారులు ఇచ్చే సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసిపిల్లలు ఉన్నవారు, శిథిలావస్థ భవనంలో నివసిస్తున్న వారు పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు ముందుగా సురక్షిత ప్రాంతములకు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములకు వెంటనే వెళ్లలని పేర్కొన్నారు .అలాగే ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో విద్యుత్ స్థంబాలు వద్ద, వృక్షాలు క్రింద మరియు నీటి ప్రవాహాలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతాలలో (ఇళ్ళలో) ఉండవలెనని తెలియచేస్తూ రాబోవు మూడు రోజులు అప్రమత్తంగా ఉంటూ అత్యవసర సహాయం కొరకు పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లను లేదా మీ గ్రామ పరిధిలో గల గ్రామ సచివాలయం నందు సిబ్బందిని సంప్రదించాలని ఈ కోరారు.. కాబట్టి ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆర్డీవో అఖిల కోరారు.



రెవిన్యూ డివిజనల్ కార్యాలయము, రామచంద్రపురం–08857-245166
తహశీల్దారు, రామచంద్రపురం–9849386738
తహశీల్దారు, కే.గంగవరం–9030422739
తహశీల్దారు, మండపేట–7989997185
తహశీల్దారు, కపిలేశ్వరపురం–9381145177
తహశీల్దారు, రాయవరం– 9618006344

ప్రజాభూమి

జనరల్ 15

మంగళవారం 28, అక్టోబర్ 2025

## తుఫాను ప్రభావితంతో కల్వర్టులో చిక్కుకున్న రాళ్లను తొలగిస్తున్న ఎస్ఐ చెన్నారావు



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

తుఫాను ప్రభావితంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డులోని ఆడమిల్లి వద్ద నిర్మాణంలో ఉన్న తూముల్లో పేరుకుపోయిన రాళ్ళను తడికలపూడి ఎస్ఐ చెన్నారావు బృందం జెసిబి సహాయంతో బండరాళ్లను తొలగిస్తున్నారు. ఆడమిల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద, వంతెన కింద ఉన్న తూరలలోని రాళ్లను తొలగించి, నీటి ప్రవాహం సజావుగా ఉండే విధంగా జేసీబీ సహాయంతో పనులు చేపట్టారు. పైనుండి ఎంత వరద ఉధృతి వచ్చిన రోడ్డుపైకి ఎక్కకుండగా చర్యలు చేపట్టారు.

## తుఫాను దృష్ట్యా అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలి

### పెదపాడు మండలంలో జిల్లా పంచాయతీ అధికారి అనురాధ పర్యటన




ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

తుఫాను ప్రభావంతో తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి పెదపాడు మండల ప్రత్యేక అధికారి కొడాలి అనురాధ అన్నారు. పెదపాడు మండలం గోగుంట, వసంతవాడ, సకల కొత్తపల్లి, కొనికి, వడ్డీ గూడెం గ్రామాలను పరిశీలించారు. గతంలో వరద సంభవించినప్పుడు ఆయా గ్రామాలు నీట మునిగి ఆయా గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయడంతో ఆ పునరావాసా కేంద్రాలను తాసిల్దార్ కృష్ణ జ్యోతితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం షాపులువద్ద ఎక్సైజ్ సురక్ష యాప్ క్యూఆర్ కోడ్ పైఅవగాహన

### కె.వీరబ్రహ్మం ఎక్సైజ్ సిఐ పోలవరం



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

మద్యం నాణ్యత తెలుసుకునేందుకు రూపొందించిన ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మద్యం నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పోలవరం, కోయ్యలగూడెం మరియు బుట్టాయిగూడెం మండలాల పరిధిలోగల మద్యం దుకాణాల వద్ద సోమవారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే. వీరబ్రహ్మం ప్రజా ప్రకటనల రూపంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. వీరబ్రహ్మం మాట్లాడుతూ ప్రజలు తాగే మద్యం అసలైనదా లేక నకిలీదా అన్నది తెలుసుకోవడానికి ఎక్సైజ్ సురక్ష యాప్ఉపయోగపడుతుందన్నారు. ప్రతి బాటిల్పై క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి నిజమైన ఉత్పత్తి వివరాలు తెలుసుకోవచ్చనీ. వినియోగదారులు సురక్ష యాప్ ను ఎ విదముగా డౌన్ లోడ్ చేసుకోవాలి, కొనుగోలు చేసిన మద్యం అసలన లేదా నకిలినా అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు తుపాన్ హెచ్చరికలు జారీ చేస్తున్న కూటమి నాయకులు, అధికార యంత్రాంగం



ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ సూచనల మేరకు ఉదయం 9:00 గంటలకు ఎర్రగుంటపల్లి గ్రామంలో చెరువు దగ్గరలో నివసించే ప్రజల ఇంటి ఇంటికి వెళ్లి తుఫాన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి తాళ్లూరి రాధా రాణి, పంచాయతీ ప్రెసిడెంట్ తులిమిల్లి రాణి, వి.వెంకటేశ్వర రెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఏ అవసరం వచ్చినా ప్రజలకు, కూటమి నాయకులు,మండల ఎంపీడీవో, ఎంఈఓ, వారితో పాటు రెవిన్యూ అధికారులు, గోకవరపు పుల్లారావు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వారి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్, అంగనవాడి సిబ్బంది,కార్యకర్తలు అందుబాటులో ఉంటారని చెప్పారు, ప్రజల కోసం అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- తుఫాను ప్రభావితమయ్యే గ్రామాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పునరావాస కేంద్రాల్లో బాధితులకు సకల సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా రైతు సేవాకేంద్రాల్లో రైతులకు అందుబాటులో 30 వేలు టార్పాయిన్లు అందుబాటులో ఉంచాము
- రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్




ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో సోమవారం ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి, ఏలూరు జిల్లా తుఫాన్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.శివ ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం. జె.అభిషేక్ గౌడ, ఏలూరు పార్లమెంటు సభ్యులు మహేష్ యాదవ్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కలసి జిల్లా అధికారులతో ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ, నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. తుఫాన్ ప్రమాదం ముగిసే వరకు మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను తుఫాన్ సహాయక కేంద్రాలకు తరలించాలన్నారు. సహాయక కేంద్రాలలో భోజన, వసతి సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని, పరిసరాలు పరిశుభ్రత శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చెయ్యాలని, ప్రభావిత ప్రాంతాల్లో నిత్యవసర వస్తువులు నిల్వలు తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. తుఫాన్ సహాయక కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల్లో టర్పాయిన్లు సిద్ధం చేశామని కావాల్సిన రైతులకు అందజేయాలని అన్నారు. సమాచార వ్యవస్థ సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, సెల్ టవర్స్ దగ్గర ఏర్పాటు చేసిన జనరేటర్లుకు సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా డీజిల్ ను ఉచితంగా సరఫరా చేస్తున్నామని, సమాచార వ్యవస్థ బాగుండేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువలు, ఆనకట్టలు, డ్రైనేజీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని అన్నారు. హోర్డింగ్లు లేకుండా చూడాలని, ఉన్నవి తొలగించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తుఫాన్ను సమర్థవంతంగా ఎదుర్కొనాలని మంత్రి చెప్పారు. ఈ సమీక్షా సమావే శంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### ఏలూరు ఎంపీకి వినతిపత్రం అందజేసిన కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

మండలంలోని స్థానిక కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు ఇప్పించాలని కోరుతూ సోమవారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో ఎంపీ పుట్ట మహేష్ కుమార్ కు కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ చెరువు సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా పాదం ప్రసాద్ మాట్లాడుతూ వేలాది ఎకరాల సాగుకు ఉపయోగపడే కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్తూరు చెరువు అభివృద్ధి చెందాలంటే ఇసుక కాలువకు పడిన గండ్లకు శాశ్వత మరమత్తు పనులు చెయ్యాలని, కడెమ్మ కాలవలోకి మట్టి స్థానిక రైతులకు ఇబ్బందికరంగా మారిందని కాలువ పూడికతీత పనులు చేపట్టేందుకు, జంగిల్ పనులు, మంగళ వారి కురివిడి మరమత్తు పనులకు, జోడిమల్ల కురివిడి, చెక్ డ్యామ్ నిర్మాణ పనులు, కర్రీ పంపు భోది, కడెమ్మ కాలువ నుండి కృష్ణారావు పేట వరకు పుంత పనులు, కృష్ణారావుపేట నుండి గాడాల చెరువుకు రోడ్డు పొడిగింపు, కామాయమ్మ చెరువు తూము మరమ్మత్తు పనులు, కొత్తూరు చెరువు పూడికతీత, జంగిల్, గట్టు గ్రావెల్ పనులు చేసేందుకు నిధులు ఇప్పించాలని ఎంపీ ని కోరడం జరిగిందని అన్నారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని చెరువు అభివృద్ధి కోసం రైతుల శ్రేయస్సు కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టిసీమ సర్పంచ్ సుబ్బారావు శ్రీరామమూర్తి, సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు మంగినకొండ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

పట్నంలోని లక్ష్మీనారాయణ థియేటర్ నుంచి శ్రీనివాసపురం రోడ్డు బైపాస్ వరకు నూతనంగా నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు నేడు ప్రారంభించారు 1.40 లక్షలతో ఈ రోడ్డును మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మిస్తున్నట్లు చైర్ పర్సన్ చెప్పారు ఎన్నో ఏళ్ల ఉన్న రోడ్డుకు మోక్షం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు అలాగే మరికొన్ని రూట్లో కూడా మోక్షం కలిగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 15 మంది నిరుపేద బాల బాలికలకు, స్త్రీలకు బట్టలు, నిత్యవసర సరుకుల పంపిణీ

### గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక వంగాయ గూడెం ఆది ఆంధ్ర మునిసిపల్ స్కూల్ నందు ఆ సంస్థ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భాజాపా జిల్లా అధ్యక్షులు కె విక్రమ్ కిషోర్ పిలిచి ఘనంగా సత్కరించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నప్పటికీ తమ వంతు బాధ్యతగా 15 మంది బాల,బాలికలను దత్తత తీసుకుని వారి యోగ క్షేమాలు చూస్తూ, పిల్లలకు అవసరమైన చదువు విషయంలో చేస్తున్నా కృషిని సంస్థ నిర్వాహకుడు మధు, సెక్రటరీ యర్రా జయదాసు ని అభినందించారు. గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ప్రెసిడెంట్ మధు మాట్లాడుతూ తను ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేయడానికి పునాది వేసింది తన అమ్మానాన్న మరియు తమ్ముడు లేవలేని పరిస్థితిలో చూసి తను కూడా ఎంతో కొంత సేవ చేయాలి అనే ఉద్దేశంతో ఈ సొసైటీని స్థాపించి సంవత్సర కాలంగా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ దేవరకొండ వెంకటేశ్వర్లు, లీడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్,సామాజిక వేత్త, టిడిపి నాయకులు పెద్దాడ రమణ,దళిత నాయకులు పొలిమేర హరికృష్ణ, మాముడూరి మహంకాళి,స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చెట్లు కింద గుడిసెలు వేసుకొని నివసిస్తున్న కుటుంబాలకు,వారి పిల్లలకు జీవన విధానం పై చక్కని అవగాహనా కల్పించి వారికీ అల్పాహారం, కావాల్సిన నిత్యావసర వస్తువులు, పిల్లలకు బట్టలు, మహిళలకు చీరలు సంస్థ వారు అందించారు.

## క్షీరారామంలో పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో పంచారామ క్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం శివ య్యకు ఇష్టమైన మొదటి సోమవారం కావ డంతో భక్తులు వర్షాన్ని కూడా లెక్కచేయ కుండా అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఇతర పంచ రామ క్షేత్రాలు నుంచి కూడా వచ్చి స్వామివా రిని దర్శించుకున్నారు. సోమవారం నాడు మొత్తం 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిసింది. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస రావు మాట్లాడుతూ టికెట్లు ద్వారా, లడ్డు విక్రయాల ద్వారా మొత్తం రూ. 1,88,900/- సొమ్ము వచ్చిందని తెలిపారు.

## రాష్ట్రానికి మొంథా తుఫాను ముప్పు పొంచి ఉంది : పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్




ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

రాష్ట్రానికి మొంథా తుఫాను ముప్పు పొంచి వున్న నేపథ్యంలో పట్టణంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే భారీ వర్షాలు మొదలయ్యాయని మంగళవారం తుఫాన్ మరింత తీవ్ర ప్రభావం చూపించనుందని ఐ.ఎం.డీ హెచ్చరికలు ఇచ్చినందున ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు పట్టణంలో లోతట్టు ప్రాంతాలపై మరింత దృష్టి పెట్టాలని అత్యవసర మైన మందులు ఆహార సరఫరా అందించేందుకు ప్రభుత్వ అధికారులను ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆర్ అండ్ బీ జలవనరులు అగ్నిమాపక రెవెన్యూ పోలీస్ విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని కోరారు పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు వారు నిరంతరం సమీక్షిస్తున్నారని వాతావరణ శాఖ ఆర్ టి జి ఎస్ నుంచి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించాలని కోరారు తుపాను ప్రభావంతో వచ్చే రెండు రోజులు తీవ్రమైన గాలులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని పాత భవనాలు చెట్లు విద్యుత్ వైర్స్ స్తంభాల కింద నిలబడకూడదని ప్రజలను కోరారు అలాగే ప్రతి వార్డుల్లో స్థానిక ప్రజలకు ఏ అవసరమైనా తక్షణమే సహాయ సహకారాలు అందించాలని కూటమి నాయకులను వార్డు అధ్యక్ష కార్యదర్శులను కోరారు. అత్యవసరం అయితే రెవెన్యూ వారు ఏర్పాటు చేసిన 9652742434 ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ కి తెలియజేయాలని అన్నారు

## నాగిరెడ్డి గూడెం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి

ఏలూరు జిల్లా ఎక్సైజ్ అధికారి ఏ.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించగా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేశావతు సావిత్రి అను మహిళ వద్ద నుండి (02) లీట రు నాటు సారాయిను స్వాధీన చేసుకొని, కేసు నమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఏలూరు ఎస్.ఐ. ఎండీ. ఆరిఫ్ ,సిబ్బంది కామవరపుకోట మండలం కొండాగూడెం, వీరిశెట్టిగూడెం గ్రామాలలో దాడులునిర్వహించగా, నల్లూరికుమారి, జొన్నకూటి వేంకటేశ్వర రావుల వద్ద నుండి(2) లీటర్లు నాటు సారాయిను స్వాధీన పరచుకొని వారి ఇరువురి పై కేసు నమోదు ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీలలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావులు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు.

### తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని,

## ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లు, తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జోనల్ ప్రత్యేక అధికారి ఆర్. పి.సిసోడియా, ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

మంగళవారం 28, అక్టోబర్ 2025


# రాష్ట్రంలో 'మొంథా' తుఫాను ప్రభావిత 12 జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో పౌర సరఫరాలు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం

- రాష్ట్రంలో 14,145 రేషన్ డిపోలు ద్వారా 7 లక్షలు రేషన్ కార్డు కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీకి చర్యలు..
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్రంలో 'మొంథా' తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్ పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 'మొంథా' తుఫాను ప్రభావిత 12 జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో పౌర సరఫరాలు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణ, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి మొత్తం 12 జిల్లాలో యుద్ధప్రాతి పదికన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ జిల్లాల్లో 14,145 రేషన్ డిపోలు ద్వారా 7 లక్షలు కార్డు దారులు కుటుంబాలకు నిత్యవసర సరుకులు సబ్సిడీ రూపంలో రేపు ఉదయం 9:00 గంటలు నుండి అందిస్తున్నామని అన్నారు. మొంథా తుపాను ముందస్తు చర్యల్లో భాగంగా ఏలూరు జిల్లాలో టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల్లో ఉంచామని రైతులు వాడుకోవచ్చునని తెలిపారు. ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 626 వివిధ కంపెనీల బంకులలో 35,443 లీటర్లు డీజిల్ ఆయిల్, పెట్రోల్ అదనంగా నిల్వలను అందుబాటులో ఉంచి, కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న 1,500 మిల్లులను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు నుంచి తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

ఇప్పటికే కోత కోసిన వరి ధాన్యం వ్యవసాయ అధికారుల సహకారంతో పౌరసరఫరాల సంస్థ మేనేజర్లు మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గత ఏడాది మాదిరిగానే టార్పాలిన్లు, తాళ్ళు, ఇసుక సంచులు, ప్లాస్టిక్ షీట్లు అందుబాటులో ఉంచామని అవసరాన్ని బట్టి వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమాచార వ్యవస్థలో ఏటువంటి అంతరాయం లేకుండా చూడాలని, సెల్ టవర్స్ దగ్గర ఏర్పాటు చేసిన జనరేటర్లుకు సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా డీజిల్ ను ఉచితంగా సరఫరా చేస్తున్నామని, సమాచార వ్యవస్థ బాగుండేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

## ముగిసిన ఆర్యవైశ్య సత్రం వివాదం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఆర్యవైశ్య సత్రం వివాదం ఎట్టకేలకు ముగిసింది. తాళ్లపూడిలోని బస్టాండ్‌లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సత్రం విషయం లో పేరు మార్పు, ఆర్యవైశ్య సత్రం లో మాంసాహారం వండుతున్నారన్న విషయాలపై సంవత్సర కాలంగా వివాదం జరుగుతోంది. తాళ్లపూడి ఆర్య వైశ్య సంఘం, సత్రం కమిటీ సభ్యులు కలిసి ఏక అభిప్రాయానికి వచ్చి కుల దైవము వాసవి మాత పేరు, ఆర్యవైశ్యుల పేరు, విలువైన స్థలాన్ని దానంగా ఇచ్చిన కల్లూరి రామభద్ర ఛయనులు పేరు, నిర్వాహకులు కంకిపాటి వంశీకులు పేర్లు ఉండేలా గ్రామంలో అందరి సహకారంతో ముందుకు వెళ్లేందుకు అంగీకారంతో సమస్య పరిష్కారం అయ్యిందని ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి,జనార్ధన్ రావు, తాళ్లపూడి సంఘ అధ్యక్షులు యాండపల్లి శేఖర్ మరియు సత్రం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య యువజన సభ్యులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ సందర్భంగా ముందస్తు చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి–తాళ్లపూడి

మొంథా తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగంగా తాళ్లపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య మండలంలో గల సచివాలయులు సందర్శించి ముందస్తు జాగ్రత్త చర్యలు చూసించారు. వేగేశ్వరపురం కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను, ప్రక్కిలంక సబ్ స్టేషన్ ను, పరిశీలించారు.

# ప్రజా సేవకు రాజకీయ రంగు అంటించొద్దు

ప్రజా భూమి ప్రతినిధి–తాళ్లపూడి



మానవసేవయే మాధవ సేవ అనే నానుడి ని అనుసరించి కుల మత భేదాలు లేకుండా పేద మధ్య తరగతి ప్రజలను ఆదుకునే విధంగా బిషప్ గెద్దం విలియమ్స్, ఆయన కుమారుడు మనష్షే లు చేస్తున్న కృషి అభినందనీయమని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బిషప్ విలియమ్స్ జన్మ దిన సందర్భము గా పోచవరం లో మౌంట్ ఓలివేస్ ప్రేయర్ మినిస్ట్రీస్, మరియు ఎల్.ఓ.సి ఇంటెర్నేషనల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ల ఆహ్వానం మేరకు విలియమ్స్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగం లో ప్రభుత్వం అమలు చేసే పి4 కూడా పేద మధ్య తరగతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, ఆ మాదిరిగానే విలిఎమ్స్ కూడా విద్య, వైద్యం కోసం తన సహకారం అందించటం, భవిష్యత్తులో అనేక కార్యక్రమాలకు సహకారం గా ఆయన సేవకు అందించాలని, గ్రామంలో కొంత మంది ఈయన చేసే పనుల కు రాజకీయ రంగు పులిమి అడ్డు కుంటున్నారని, అభివృద్ధికి అడ్డుకోవడం సరైనది కాదని, విలియమ్స్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం లో బిషప్ విలియమ్స్ మాట్లాడుతూ తనకు కుల మత భేదాలు లేవని, సహాయం కోసం ఎదురు చూసే అందరికి ఆదు కోవటమే లక్ష్యంగా దేవుని సేవలో ఉంటానని పేర్కొన్నారు. పేదలకు, వృద్ధులకు దుప్పట్లు బట్టలు పంపిణీ చేశారు. వైద్య సేవలకు ఆర్ధిక సహకారం చేశారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు మున్సిపల్ మాజీ చైర్మన్ సురపనేని చిన్ని, గాస్పెల్ సింగర్ గెద్దం మధు బాబు, గెద్దం రాహుల్, హ్యూమన్ రైట్స్ కౌన్సి ల్ సభ్యురాలు కె.లక్ష్మీ, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# తుఫాను పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

- ముందస్తు చర్యలుపై ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష
- ఆస్తి, ప్రాణ నష్టాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన.
- రెవెన్యూ,పి ఆర్,పోలీస్,ఎలక్ట్రికల్ అధికారులతో కాన్ఫరెన్స్ కాల్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – మొంథా తుఫాన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీరం దాటనున్న నేపథ్యంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవెన్యూ, పిఆర్, పోలీస్, ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులతో కాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో, దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని, వర్షపాతం అత్యధికంగా నమోదు కానున్నందున ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రాకుండా చూడాలని అధికారుల కు ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిధిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి తుఫాన్ పరిస్థితి తెలుసుకుని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రెండు రోజులు అత్యంత కీలకమైనవని సమిష్టి కృషితో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొని విపత్తు నుంచి ప్రజలను రక్షిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# మొంథా తుఫాను తీవ్రతను, రక్షణ చర్యలను, తీరం దాటి తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న...ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే.

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



""మొంథా"" పెను తుఫాన్ ఈనెల 28వ తేదీ రాత్రిలోగా మచిలీపట్టణం– కళింగపట్నం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ సమయంలో తీవ్రమైన వేగంతోగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో జిల్లా యంత్రాంగం తీసుకున్న తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి తెలియజేసారు. ఈ సందర్భంగా కాంతిలాల్ దండే మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకున్నదన్నారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించేందుకు 82 తుఫాన్ సహాయక కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటిలో కలిదిండి లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి 42 కుటుంబాలను తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో 301 మైనర్ ఇరిగేషన్ చెరువులు సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందని, వాటిలో 129 మైనర్ ఇరిగేషన్ చెరువులు ప్రమాద కరమైనవిగా గుర్తించడం జరిగిందన్నారు. వీటి వద్ద సిబ్బందిని ఏర్పాటుచేసి, ప్రమాదానికి మించి నీటి ప్రవాహం వస్తే గండి కోట్లే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో పెనుగాలులు వీచే అవకాశం ఉన్న దృష్ట్యా జిలాల్లో 763 హోర్డింగ్లు తొలగించడం జరిగిందన్నారు. తుఫాన్ ముంపు గ్రామాలలో 100 మంది గజఈతగాళ్లను సిద్ధం చేశామని,123 మంది గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. 11 లంక గ్రామంలో ప్రజలకు నిత్యావసర సరుకులు, ఆహార ధాన్యాలు అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కల్వర్టులు, కాజ్ వేల వద్ద రెవిన్యూ, పోలీస్ సిబ్బందిని పహారా ఉంచామన్నారు. తుఫాన్ సమయంలో చెట్లు కూలిపోయిన కారణంగా రవాణా వ్యవస్థకు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఉండేలా చెట్లు తొలగించేందుకు చెట్లు కట్ చేసే యంత్రాలు, జెసిబి లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిలాల్లో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లు 7279 గా గుర్తించడం జరిగిందని, వాటిలో ప్రజలను తుఫాన్ ప్రమాదం తగ్గే వరకు వారి బంధువుల ఇళ్లకు గాని, లేదా ప్రభుత్వం ఏర్పాటుచేసిన సహాయక కేంద్రాలకు రావలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ, 'మొంథా' పెను తుఫాన్ ప్రభావంతో మంగళవారం జిల్లాలోని 13 మండలంలో పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని 14 మండలాల్లో హై అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో గాలితీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో జిల్లాలోని 763 హోర్డింగ్స్‌ను తొలగించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలెవ్వరూ నదులు, చెరువులు ఈతకు వెళ్లవద్దని, బయటకు రావద్దని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో దెబ్బతిన్న విద్యుత్ పనుల పునరుద్దరణకు గాను 2 వేల విద్యుత్ స్థంబాలు, 500 ట్రాన్స్ఫార్మర్లు,1200 మంది విద్యుత్ సిబ్బందిని అత్యవసర సేవల నిమిత్తం సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాన్ సహాయక చర్యలకు గాను 59 జేసీబీలు, 37 చెట్లు కట్ చేసే యంత్రాలతోపాటు ఎస్డీఆర్ఎఫ్ బృందంను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాన్ గాలి తీవ్రత, భారీ వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తుఫాన్ సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలెవ్వరూ బయటకు రావద్దని, జిల్లా యంత్రాంగంతో సహకరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

## ముంచుకొస్తున్న తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



మండల ప్రజలు ముంచుకొస్తున్న తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరు బయటకు రావద్దని, తుఫాను చాలా భయంకరంగా ఉండబోతుందని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. భయంకరమైన తుపాన్ ముంచుకోస్తున్న వేళ రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదం వున్నది, కావున మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మన ఎమ్మెల్యే శిరీష దేవి ప్రజలందరికి ముందస్తు జాగ్రత్త గా పలురకాల చర్యలు చేస్తున్నారు. కావున అందరు ప్రభుత్వ సూచనలు పాటించి అధికారులకు సహకరించాలని, మన మండల ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## శివాలయం ఆవరణలో మొక్కలు నాటిన చైర్మెన్




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మండలంలోనీ వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని వడ్డీగూడెం గ్రామంలో శ్రీ సతి పార్వతి రుద్ర కోటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ దేవస్థాన కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మంచి ఆహ్లాద కరమైన మంచి వాతావరణం ఉండాలని, భక్తులకు మొక్కలు పెరిగి మంచినీడని ఇచ్చి వారు సేద తిరగడానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తుఫాన్ ప్రభావం చాలా ఉధృతంగా ఉంటుందన్న కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం లో పరిస్థితులు పరిశీలించేందుకు విచ్చేసినట్లు సైక్లోన్ ప్రత్యేకాధికారి, డ్వామా జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ కె.రత్నకుమారి తెలిపారు. తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం 28 సాయంత్రానికి ముంథా తుఫాన్ తీరం దాటి అవకాశం ఉందని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులు సూచించారు. గాలులు, వర్షం ఎక్కువగా ఉంటుందన్న వాతావరణ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయద్దని అన్నారు. అవసరమైన జెసిబి మిషన్లో, విద్యుత్ సిబ్బందిని ముందస్తుగా అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. మండలంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని ప్రజలు అత్యవసర సమయం లో ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### –కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



కొత్తపేట – మొంథా తుఫాన్ కారణంగా కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాం తాల్లో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయట తిరగరాదని కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు తమకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు, కూటమి నాయకులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎటు వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా జనసైనికులు, వీర మహిళలు,అందరూ సహాయక చర్య లు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో కొత్తపేట రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూం 08855-244299, 85002-38258 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మంతా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

వస్తున్న మంతా తుఫాన్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని విఆర్ పురం వడ్డే గూడెం వడ్డిగూడెం కాలనీ ధర్మ తాళ్ల గూడెం గ్రామాల్లోని వీధి వీధికి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా వీఆర్వో భవాని సోమవారం ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను సమయంలో వీళ్ళ నుంచి ఎవరు బయటకు రావద్దని, తమ పశువులను కూడా సురక్షిత ప్రదేశంలో ఉంచాలని, సూచించారు. ఈమూడు రోజులు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని, అవసరం ఐతేనే తప్పా ఎవరు ఇళ్లనుంచి బయటకు రావద్దని మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు తెలియపరిచారు.

# ఉప్పాడ తీరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్: ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోండి

**యు. కొత్తపల్లి ప్రజా భూమి**



మొంత తుఫాన్ కారణంగా జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టము జరగరాదని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా తుపాను ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ తేజ , కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి యూ కొత్తపల్లిమండలంలో పర్యటించారు. మండలంలోని సముద్ర తీరాన్ని పరిశీలించారు.యు కొత్తపల్లి లోని లోతట్టు పల్లపు ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను సమయంలో లోతట్టు ప్రాంతాలే కాకుండా అన్నిచోట్ల భారీ వర్షాలు కురిసి ఈదురుగాలులతో బీభత్సం సృష్టిస్తాయన్నారు.ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఏ ఒక్క ప్రాణ నష్టము జరగకుండా అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

రెవెన్యూ ,పంచాయతీ ,పోలీస్ అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు .అధికారులు సిబ్బంది అందరూ కూడా వారి వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుకు తగ్గట్టుగా తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మంచినీరు ఎక్కడ కూడా కలుషితం కాకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో పూరి గుడిసెల లో నివసిస్తున్న ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రానికి చేర్చాలన్నారు. ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టరాదని అందరినీ తరలించాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఏ ఒక్క ప్రాణ నష్టం కూడా జరగరాదని స్పష్టం చేశారు.

ఎక్కడైనా రహదారి మార్గాల్లో చెట్లు గాని, విద్యుత్ స్తంభాలు గాని పడిపోతే రాకపోకలకు అంతరాయం కలగకుండా వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సౌకర్యాన్ని కూడా వెంటనే పునరుద్ధ రించాలన్నారు. ఇందుకోసం అవసరమైన విద్యుత్ రంపాలను, క్రేన్లను తదితర యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచా మన్నారు.

గర్భవతులు, వృద్ధులు, బాలింతలను ఆసుపత్రులకు పంపించారా లేదా అని విచారించి, పంపించారని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొంత తుఫాను వలన జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 28వ తేదీన తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీచడంతోపాటు బీభత్సమైన వర్షము కురుస్తుందన్నారు.జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరినీ అప్రమత్తం చేశామన్నారు .లోతట్టు ప్రాంతాలు, కాలువ గట్లు, పూరిల్లు, తాటిపాకలు పెంకుటిల్ల లో నివసిస్తున్న ప్రజలను వెంటనే తుఫాను వలన ఇబ్బంది కలగకుండా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 269 పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశామన్నారు. తుపాను ప్రభావిత మండలాల్లోని ప్రతి గ్రామంలో అధికారులు ఇంటింటికి వెళ్లి తుఫాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీలలో అన్ని విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటించామని తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ వారి ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని ఎవరు కూడా బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

పూరిల్లు, పాకలు, బలహీనమైన ఇళ్లల్లో ఉండే వారు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు స్వచ్ఛందంగా రావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరికి ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పునరావాస కేంద్రాలలో మంచినీరు ఆహారంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ,ఎస్ డి అర్ ఎఫ్ ఇప్పటికే జిల్లాలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.

## హాసన్ బాధ లో ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి**

కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో హసన్ బాద గ్రామస్థులు సుధాకర్ రెడ్డి దంపతులు యజమానులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి దంపతులు సౌజన్యంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు, పి.ఏ.సి.ఎస్.డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,గ్రామస్థులు తదితరులు అన్నదాత సుధాకర్ రెడ్డి బ్రదర్స్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక వాడలో ఏరులై పారుతున్న మద్యం-పరిశ్రమ స్థలంలో వాణిజ్య భవనాల నిర్మాణాలు


### -భవనాల్లో మద్యం దుకాణం, పర్మిట్ రూమ్ ఏర్పాటు

### -నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న ఏపీఐఐసీ అధికారులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో ఏపీఐఐసీ నిబంధనలకు పాతర వేశారు. పరిశ్రమలకు కేటాయించిన స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య భవనాలను నిర్మాణం చేసి అందులో మద్యం దుకాణాలను, పర్మిట్ గదులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో పట్ట పగలే కార్మికులు మద్యం సేవించి పనులకు వెళుతున్నారు. ఈ విషయం ఏపీఐఐసీ అధికారులకు తెలిసినప్పుడు మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో పరిశ్రమకు కేటాయించిన స్థలంలో వాణిజ్య సముదాయాలు వెలిశాయి.

పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు రైతుల నుంచి సేకరించిన భూములను ఏపీఐఐసి తరపున పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తారు. కేటాయించిన స్థలంలో ఏపీఐఐసీ అధికారులకు ఏ పరిశ్రమ అయితే స్థాపిస్తారోనని పారిశ్రామికవేత్తలు దరఖాస్తులో పేర్కొన్న విధంగా అదే పరిశ్రమను ఆ స్థలంలో ఏర్పాటు చేయాలన్నది నిబంధన. అయితే నిబంధనలకు పాతర వేసి ఓ పారిశ్రామిక వేత్త ఏకంగా వాణిజ్య భవనాలను నిర్మాణం చేసి అద్దెకిచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇది తెలిసినప్పటికీ ఏపీఐఐసీ అధికారులు ఆ పారిశ్రామికవేత్త ఇచ్చే మామూళ్ల మత్తులో చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామిక వాడలో మద్యం దుకాణం నిర్వహించడం పై అటు పారిశ్రామికవేత్తలు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ తెలియదన్నట్టు వ్యవహరిస్తున్నారు. భోజన విరామ సమయంలో కార్మికులు బయటకు వెళ్లి మద్యం సేవించి తిరిగి విధుల్లోకి వస్తున్నారని, మద్యం మత్తులో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి వస్తుందని పరిశ్రమల యజమానులు ఆందోళన చెందుతున్నారు. మద్యం దుకాణానికి కూత వేటు దూరంలో గార్మెంట్స్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో వందలాదిమంది మహిళలు విధులకు హాజరవుతున్నారు. సాయంత్రం గార్మెంట్ పరిశ్రమలు



విధులు ముగించుకొని తిరిగి వెళ్లే సమయంలో మద్యం మత్తులో మహిళలపై ఏవైనా అఘాయిత్యాలు జరిగే అవకాశాలు సైతం మెండుగా ఉన్నాయి. ఇన్ని తెలిసినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు పారిశ్రామిక వార్డులో మద్యం దుకాణం నిర్వహించడానికి అనుమతులను ఎలా ఇచ్చారో ఎవరికి అర్థం కావడం లేదు. పరిశ్రమ స్థలంలో వాణిజ్య భవనాలను నిర్మాణం చేయడంతో పాటు ఆ భవనాలను అద్దెకిచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై కార్మిక సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తొలగించడంతోపాటు పరిశ్రమకు కేటాయించిన స్థలంలో పరిశ్రమలే స్థాపించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదు- రవికుమార్, తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు తుమకుంట పారిశ్రామిక వాడలో మద్యం దుకాణం వెలిసినప్పటి నుంచి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాం, పారిశ్రామికవాడలో ఈ దుకాణం ఏర్పాటు చేసినప్పటి నుంచి స్టీల్, రసాయన పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు ఏపీఐఐసీ అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని పారిశ్రామిక వాడకు దూరంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా పరిశ్రమకు కేటాయించిన స్థలంలో నిర్మాణం చేసిన వాణిజ్య భవనాలను తొలగించి, పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలు

### - ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత - సీఐ. నరసింహులు

**ప్రజాభూమి, వేంపల్లె**

జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సులను సీఐ. నరసింహులు తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. బస్సు డ్రైవర్లు మత్తు పదార్థాలు సేవించి ఉన్నారా లేదా అని వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించారు. మరియు బస్సు లోని లగేజీ బాక్సులో మండే పదార్థాలు ఉన్నాయా లేక రవాణా చేయబడుతున్నాయా అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సీఐ.నరసింహులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరుగుతున్నాయని, అలాంటి వారు కఠిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు. బస్సు యజమానులు, డ్రైవర్లు ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటించాలని సూచించారు. మండే పదార్థాలు లేదా నిషేధిత వస్తువులు రవాణా చేయడం చట్టపరమైన నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. బస్సు డ్రైవర్లు మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపితే నిరపరాధుల ప్రాణాలు పోతున్నాయని, అటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వాహనాలపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉంచాలని సూచిస్తూ, ఇవి లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. వేంపల్లె పరిసర ప్రాంతాల్లో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని సీఐ తెలిపారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ. నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్టీయు కలసపాడు మండలశాఖ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం







**ప్రజాభూమి పోరుమామిళ్ల :**

ఎస్టియు రీజనల్ సర్వసభ్య సమావేశంలో కలసపాడు మండలశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కలసపాడు మండలశాఖ అధ్యక్షునిగా ఎస్.వి. సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా ఎం.బాలరాజు నాయక్,ఆర్థిక కార్యదర్శిగా పి. గురుప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేట్ అధ్యక్షునిగా వై.నాగిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా ఎం.వి.రమణ, బి.భాస్కర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎస్.కమల్, ఎం.సత్యనారాయణ, వి.ఎస్ సత్యవతి,ఆర్.సి.పీరయ్య, సి.మణిమాల, జి.చెన్నారెడ్డి, ఒ.విన్సెంట్ రాజు,సెక్రటరీలుగా సి. వీరారెడ్డి, పి.బేబీసరోజ, బి. జయరామిరెడ్డి, బి. పోతులూరయ్య, జి.జోజిరావు, పి.శ్రీదేవి,జి.మధుసూదన్ రావు, ఎస్.కె.మహబూబ్ చాంద్,జిల్లా కౌన్సిలర్లుగా పి.రమణారెడ్డి, ఎం.శేఖర్ బాబు,బి.ఎన్.వి ప్రసాద్, ఎన్ శివారెడ్డి, వి.వినోద్ కుమార్, కె.శ్రీనివాసులు, కె.వి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణారెడ్డి,జి.రమణారెడ్డి. సిపిఎస్ కమిటీ కన్వీనర్ గా డి. గురప్ప,ఎం.టీ.ఎస్ కమిటీ కన్వీనర్ గా జి.వెంకటేశ్వర్ రెడ్డి, మహిళా కమిటీ కన్వీనర్ గా టి.శోభారాణి, కో కన్వీనర్ లుగా వి.రమాదేవి, టి. గౌరీ దేవి,మెంబర్లుగా బి. సౌభాగ్యమ్మ,బి.రాజేశ్వరి, డి.నిర్మలమ్మ, పి.శ్యామల, టి.మంజులాదేవి, ఎం.నాగరాణి, పి. శ్రావణి, స్కూల్ కాంప్లెక్స్ యూనిట్ కార్యదర్శులుగా కే.వీ.భాస్కర్ రెడ్డి,ఎన్.ఆర్.వి క్రీస్తుదారి,బి. రామచంద్రారెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులుగా పి.రాజగోపాల్ రెడ్డి, బి.శివశంకర్ రెడ్డి, కే.శారద, కే.రంగనాయకులు, పి.శివశంకర్,కె.మస్తాన్ బాబులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనూ,సంఘ పురోభివృద్ధిలోనూ తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు.

## తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు**

మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లు, తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జోనల్ ప్రత్యేక అధికారి ఆర్. పి.సిసోడియా, ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బాబు ఎంపిక

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమాన సంఘం నూతన రాష్ట్ర కార్యదర్శిగా హిందూపురం కు చెందిన బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అల్లు అర్జున్ అభిమాన సంఘం ఏర్పాటు కార్యక్రమంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన హిందూపురం పట్టణంలోని బాపూజీ నగర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం నాయకులు పెద్దసంఖ్యలో హాజరై వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి “అనంత” సంతాపం




**ప్రజాభూమి, అనంతపురము**

ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ ఛైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పేర్కొన్నారు.

## మొందా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు

### పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

### స్తంభించిన జనజీవనంఆందోళనలో అన్నదాతలు



**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**

మొందా తుఫాను ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పల్లపు ప్రాంతాలు అన్ని జలమై పోయాయి.జనజీవనం స్తంభించిపోయింది. ప్రజలు ఇళ్లకే పరిమితం అయిపోయారు. పాఠశాలలో కూడా సెలవిచ్చారు.ఆందోళనలో అన్నదాతలు:నాలుగు రోజుల నుంచి, సోమవారం నుంచి కూడా భారీ వర్షాలు కురవడంతో వరిచేలన్ని అన్ని నీటిమనగాయి,. ఇప్పటికే లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టేసి ఉంచారు. అదేవిధంగా ఆక్వా రైతులు కూడా ఆందోళన గురవుతున్నారు. ఇదే పరిస్థితి మరో రెండు రోజులు కొనసాగితే రైతాంగం కోలుకోలేని నష్టాల ఊబిలో కూరుకు పోతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక కూరగాయలు, పండ్లతోటలు, కొబ్బరి తోటలు రైతులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. 28వ తేదీన కనుక తుఫాన్ గట్టిగా ఉంటే తమ పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ప్రజాభూమి



## ఘనంగా శ్రీ దుర్గా గవిమల్లేశ్వర స్వామి దేవస్థానం లో పూజలు



ప్రజాభూమి, వేంపల్లె

కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకుని వేంపల్లె లో వెలసిన శ్రీ దుర్గా గవి మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో దుర్గా గవి మల్లేశ్వరుడికి ఉదయాన్నే అభిషేకం, తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంక రించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ధ్వజ స్తంభం ఆవరణలో మహిళలు ఉదయాన్నే కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. ఉదయాన్నే స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## చెరువు కాదు.. రహదారే

ప్రజా భూమి తొండూరు :

చిన్నపాటి వర్షం కురిస్తే ప్రధాన రహదారి ఇలా చెరువులా మారిపోతుంది. గత కొద్దిరోజులుగా కురిసిన వర్షంతో మండల పరిధిలోని తేళ్లూరు-టి తుమ్మలపల్లె రహదారి మార్గ మధ్యంలో ఇలా వర్షపునీటితో నిండిపోయి చెరువును తలపిస్తోంది. గత మూడేళ్లుగా ఇదే పరి స్థితి నెలకొంది. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో వాహనచోదకులు,ప్రయాణికులు ప్రభుత్వాలు మారిన రహదారులు మారడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, యాంటీ ర్యాగింగ్ మీద అవగాహన సదస్సు

### అవగాహన కల్పించిన ఎస్సై




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ,యాంటీ ర్యాగింగ్ పై సోమవారం విద్యా ర్థిని,విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా పులివెం దుల అర్బన్ ఎస్.ఐ. సుభాన్,హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీలో విద్యా వాతావరణం స్నేహపూర్వకంగా, ప్రేరణాత్మకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరమూ బాధ్యతగా వ్యవహరించాలి తెలిపారు. కానీ కొందరు విద్యార్థులు సరదా పేరు తో చేసే ర్యాగింగ్ అనే ఆచారం కొత్త విద్యార్థులపై భయాన్ని, అవమా నాన్ని కలిగించే పనిగా మారుతోంది అన్నారు. ఇది సరదా కాదు ఒక పెద్ద నేరం అని తెలిపారు. ర్యాగింగ్ వల్ల కొంతమంది విద్యార్థులు మానసికంగా బాధపడతారు, చదువు పై ఆసక్తి కోల్పో తారు అని తెలిపారు. భారత ప్రభుత్వం విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) ర్యాగింగ్‌ను కఠినంగా నిషేధించింది అన్నారు. ర్యాగింగ్ చేసిన వారికి కాలేజీ నుండి తొలగింపు, కేసు నమోదు, జైలు శిక్ష వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి అని తెలిపారు. విద్యార్థులందరూ స్నేహపూర్వకంగా కొత్త విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించాలి అన్నారు.వారికి సహాయం చేయాలి, ప్రోత్సహించాలి అని తెలిపారు. ఇది నిజమైన సీనియర్ విద్యార్థి లక్షణం అన్నారు. ర్యాగింగ్ చేయడం కాదు, సహాయహస్తం అందించడం మన గొప్పతనం అన్నారు.చివరిగా, మనమంతా ఈ మాటను గుండెల్లో దించుకోవాలి అన్నారు.ర్యాగింగ్ ఒక నేరం, స్నేహం ఒక విలువ.మన కాలేజీని ర్యాగింగ్ రహితంగా మార్చి,స్నేహపూర్వక వాతావ రణాన్ని నెలకొల్పుదాం అని తెలిపారు.ఈ రోజుల్లో ప్రపంచం మొత్తం డిజిటల్ రూపం దాల్చింది అన్నారు. ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మన జీవన విధానంలో భాగమయ్యాయి అన్నారు. కానీ ఈ సౌకర్యాల వెనుక దాగి ఉన్న ప్రమాదం – సైబర్ క్రైమ్.సైబర్ నేరం అంటే కంప్యూటర్, మొబైల్ లేదా ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రజా ఉద్యమానికి విశేష స్పందన



### నిర్విఘ్నంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని 21,22,24,26 వార్డుల లో వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కొనసాగిన సంతకాల సేకరణకార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ మార్కెట్ చైర్మెన్ చిన్నప్ప, కౌన్సిలర్ లు కోడి రమణ,నువ్వు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలో నిర్వహించడం జరిగిందన్నారు. అందులో ఐదు మెడికల్ కాలేజీ పూర్తయినా కూడా వాటికి సీట్లు వస్తే దేనికి పంపించిన ఘనత చంద్రబాబు నాయుడుది కూటమి ప్రభుత్వం అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేస్తే వైకాపా ఆధ్వ ర్యంలో ఉద్యమాలు తప్పవు న్నారు. మెడికల్ కాలేజీల్లో ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు మీద ఈ ప్రైవేటీకరణతో పెద్ద దెబ్బ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి భార్గవి, లక్ష్మి ప్రసన్న, కుళ్లాయప్ప, జిల్లా సోషియల్ మీడియా కన్వీనర్ వివేక్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, సోషల్ మీడియా విభాగం విజయ్ కుమార్, కలందర్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## మురుగు నీటిలో తొండూరు మునిగిపోతోంది!

ప్రజాభూమి తొండూరు:

తొండూరు మండలంలో పారిశుధ్యం దారుణంగా ఉంది. గ్రామాల రహదారులు చెత్తకుప్పలతో నిండిపోవడంతో పాటు మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కొద్దిపాటి వర్షం కురిసినా కాలువలు పొంగిపొర్లి చెత్తతో కలసి దుర్వాసన వ్యాపిస్తోంది.ప్రజలు పలుమార్లు అధికారులు, పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదులు చేసినా స్పందన లేదు. రోడ్లపై నిల్వ నీటితో చిన్నారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తక్షణ చర్యలు తీసుకుని పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులను కోరుతున్నారు.



## పంట కాలువ ఆక్రమణలపై వామ పక్షాల ఆందోళనతో స్పందించిన రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ల ;



పోరుమామిళ్ల రంగసముద్రంపంచాయతీలోపంట కాలువల ఆక్రమణల పై వామపక్షణాలు చేసిన ఆందోళన తో రెవెన్యూ అధికారులు దిగొచ్చి జేసిబిలతో పంటకాలువలు ఎట్టకేల కు తీశారనిసిపిఐ ఏరియా కార్యద ర్శి పిడుగు మస్తాన్, మండల కార్య దర్శి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరిపోగు రవి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ లు పేర్కొన్నారు. వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరు మామిళ్ల ,రంగసముద్రం పంచాయ తీ లలో ఇటీవల పంటకాలువలు ఆక్రమణకు గురికావడంతో ఎక్కడి కక్కడ కార్యాలయాలు,ఆర్టీసీబస్టాండ్, రోడ్లు జలదిగ్బంధం కుగురయ్యా యన్నారు.రంగసముద్రం పంచాయ తీ లో993 సర్వేనెంబర్ లో పంటకా లువ ఆక్రమణ కు గురైందని గతం లో అనేకసార్లు ఆందోళనచేయడం జరిగిందన్నారు. దీంతో ఎట్టకేలకు , రెవెన్యూ అధికారులు స్పందించి పంట కాలువ 993 సర్వే నెంబర్ లోని కాలువ జెసిబి లతో తీయడం జరిగిందన్నారు.కానీరెవెన్యూఅధికా రులు ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రధాన కాలువ సర్వేనెంబర్1129,వెంకటే శ్వర స్వామి గుడి ఎదురుగా సర్వే నెంబర్ 1132 పంట కాలువఆక్రమ ణలు తొలగి స్తే కొంతవరకైనా పట్ట ణ ప్రజలకు వర్షాలు వల్ల వచ్చే నీరు నిలబడకుండా వెళ్లడం జరుగుతుం దన్నారు.పంటకాలువలఆక్రమణలు పై రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అందరూ సమిష్టిగా కృషి తో అన్ని పంట కాలువల ఆక్రమణ లు తొలగించాలని కోరారు.సకాలంలో స్పందించిన అధికారుల కువామపక్ష పార్టీలతరుపునప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిరయ్య,స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎంపీటీసీ కలవకూరి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

అసత్య ఆరోపణలు సరికాదని సంఎంపిటిసి కలవకూరి రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా, ప్రజల సేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణతో, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితీష్ రెడ్డిని ఆదర్శంగా పనిచేస్తున్నాను. ఇటీవల కొంతకాలంగా సోషల్ మీడియా, వాట్సాప్ లో నా పేరు మీద, మా నాయకుడు రితేష్ రెడ్డి పేరు మీద తప్పుడు ఆరోపణలు, దురుద్దేశపూర్వకమైన అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నాయి. ఆ వ్యక్తులు మా నాయకుడు రితేష్ రెడ్డి నా దగ్గర నుండి లేదా ఇతరుల దగ్గర నుండి డబ్బులు తీసుకున్నారని, భూకబ్జాలు చేశారని, కనిగిరి నుండి అగ్రిగోల్డ్ భూములు దోచుకున్నారని,తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.వైఎస్సార్ పార్టీ నాయకుల దగ్గర డబ్బులు తీసుకున్నారనినిరాధారమైన, అసత్యమైన వార్తలను సృష్టించి సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారు.ఇలాంటి దుష్ప్రచారం చేయడం కేవలం మా నాయకుడి గౌరవాన్నే కాదు,మా పార్టీ పరువు, మా ప్రజాసేవా విలువలను కూడా దెబ్బతీసే చర్య. రితేష్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం శ్రమించే, పారదర్శకతకు నిదర్శనమైన వ్యక్తి. ఆయన ఎప్పుడూ ప్రజలతో మమేకమై, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఆయనపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం అనేది ప్రజా నాయకుడి గౌరవాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతో జరుగుతోంది. నా మీద, మా నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రెండు గ్రూపుల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం, నైతికతలేని దుష్టకర్మలకు పాల్పడిన వారిని,చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. కొండారెడ్డి లకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.

## పునరావాస కేంద్రాలలో అన్ని వసతులు

ప్రజాభూమి,పులివెందుల



మొంథా తుఫాను నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రభుత్వం పునరావేశ కేంద్రాల ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది ఇందులో భాగంగా పట్టణంలోని ఆస్తా, న్యాక్ బిల్డింగ్ లలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను ఎండిఓ కృష్ణమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ వెంకట్ రెడ్డి, ఆర్ఐ షేక్షావల్లి లు అధికారులతో కలిసి పరిశీలించారు.పునరావాస కేంద్రాలలో త్రాగునీరు,విద్యుత్, భోజన వసతి అన్ని వసతులను ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు, పోరుమామిళ్ల, కాసినాయన మండల ప్రజలు అప్రమతంగా ఉండాలి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు


ప్రజాభూమి పోరుమామిళ్ల



రాష్ట్రంలో ముంతా తుఫాన్ ప్రభావం సోమ, మంగళ, బుధవారాలలో తుఫాన్ ప్రభావం ఉన్నందున కలసపాడు, పోరుమామిళ్ల, కాశినాయన మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా నేటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నం దున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి.అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం ఈ నెంబర్ కు ఫోన్ చేయాలి అదేవిధంగా మూడు మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది పోరుమామిళ్ల లోనీ స్త్రీ శక్తి భవన్, రంగసముద్రం సచివాలయం, కలసపాడులో బాలుర ఉన్నత పాఠశాలలో పునరావసకేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగింది. డి.శ్రీనివాసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ పోరుమామిళ్ల ఫోన్ నెంబర్ 9121100630 సంప్రదించాలన్నారు.

## నిర్వహణ లోపం.. వెలగని వీధి దీపం

ప్రజాభూమి తొండూరు :



మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ నిర్వహణాలోపంతో గ్రామీణ ప్రాంతాల్లో చీకటి పడితే ఎటు చూసినా అంధకారం నెలకొంటుంది. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విషపురుగుల సం చారం అధికంగా ఉండడంతో చీకటి పడితే ఇళ్లలోనుంచి బయటకు రాలేక పోతున్నట్లు చెబుతున్నారు. ఎవరికి ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుం దంతో పాటు,పగలు ఎండ వేడి కూడా అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువగా గ్రామాల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. గ్రామాల్లో వీధిదీపాల సమస్య పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

రైతే రాజు .అని .రైతే దేశానికి వెన్నెముక .అని అది ఒకప్పటి మాట. నేడు రైతులు కూలీలుగా మారారు. రైతుల వెన్నుముక విరిగింది. అని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక వేసిన పంటలు సరిగా పండక రైతులు అప్పుల పాలు అవుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం రైతుల పండించిన ఏ పంటకు పొగాకు. మిర్చి. ఉల్లి. టమోటో. పసుపు. మామిడి. చిని. వరి ధాన్యానికి. గిట్టుబాటు లేక రైతుల అవస్థలు పడుతున్నారు. ఒక రైతు ఒక ఎకరానికి సాగు చేసే దానికి ఖర్చు 40,000. అవుతుంది. యూరియా బ్లాక్ మార్కెట్ లో రైతులు కొనడం జరిగిందని. అయితే ఇప్పుడు పంటలు సరిగా పండ క . పండిన పంట గిట్టుబాటు ధర లేక అధిక వర్షాలతో పండిన పంటను. కోయలేక. అలాగే వదిలే వదిలేయ లేక కేవలం ఒక ఎకరాకు 10000 మాత్రమే రావటం వరి కోత మిషన్ కు ఒక గంటకు.3200. రూపాయలు ఖర్చు పెట్టడం పట్టల .ఖర్చు .ధాన్యం తోలే ఖర్చు. పోను రైతుకు మిగిలేది ఏమీ లేదని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయడం జరిగిందని ప్రతి రైతుకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కట్టడం జరిగిందని. ఇప్పుడు ఈ ప్రభుత్వం .ఆ విధంగా చేయడం లేదని. ఎన్నికలకు ముందు ప్రతి రైతుకు ఒకేసారి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తానని చెప్పి మొదటి సంవత్సరం ఏమి వేయకుండా రెండవ సంవత్సరం కేవలం 5000 రూపాయలు మాత్రమే రైతులకు వేయడం జరిగింది అని. చెప్పిన మాటను ఈ ప్రభుత్వం రైతులకు నెరవేర్చలేదని. చంద్రబాబు గారు ఎప్పుడు సీఎం అయినా. అతివృష్టి లేక అనావృష్టి వస్తుందని గతంలో ఆయన మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఇదే విధంగా జరిగేదని ఇప్పుడు ప్రజలందరూ భావిస్తున్నారని . కావున ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను గుర్తించి రైతులను ఆదుకోవాలని. చాలామంది రైతులకు ఈ క్రాఫింగ్ తెలియక చేసుకోలేదని. కావున నష్టపోయిన రైతులందరికీ సర్వే చేసి నష్టపరిహారం వెంటనే ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



## కోలాప్రసాద్ జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ


### దీనజన బాంధవుడు కోలాప్రసాద్ నిస్వార్థ ప్రజాసేవకుడు

ప్రజాభూమి, పులివెందుల

సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, అనాథ, పేద, వికలాంగుల దీనజనోద్ధరణ సేవ కొరకు తన జీవితాన్ని అంకితం చేసి, నిత్యం సమాజసేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటు న్న కేపీ ఫౌండేషన్ చైర్మన్ కోలా ప్రసాద్ పరిపూర్ణు డైన సేవకుడని, ఆయన జన్మదినం అభాగ్యులకు పర్వదినమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి పేర్కొన్నారు కేపీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోలాప్రసాద్ 46వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాస్టర్లు, కేపీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన కేక్ కట్ చేసి దివ్యంగులకు అందించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అ ష్టైశ ్వర్యాల తో ఉన్నత స్థాయికి ఎదగాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వికలాంగుల సంఘం సభ్యులు కోలా ప్రసాద్ ను దృశ్యాలు వాతో ఘనంగా సత్కరించారు. తనపుట్టినరోజును పుర స్కరించుకొని కోలా ప్రసాద్ ఈ సందర్భంగా 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు 30 వేల రూపాయలకు పైగా విలువచేసే నిత్యవసర సరుకులు వితరణగా అందించారు. ఈ కార్యక్రమం తదనంతరం అంధుల ఆశ్రమం, నగరిగుట్టలోని నిరాశ్రయుల వసతి గృహం, చిన్నరంగాపురం లోని లీలావతి వృద్ధాశ్రమం, లింగాల సమీపంలోని దీనబంధు ఆశ్రమాలలో కెపి ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదాన సేవాకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రసాద్ జన్మదిన సందర్భంగా పులివెందులలోని వివిధ సేవాసంస్థలలో వివిధ రూపాలలో ప్రజాహి త కార్యక్రమాలు నిర్వహించినందుకు స్వచ్ఛంద సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ, కేపీ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల







నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి శీలం సునీల్ కుమార్, కేపీఫౌండేషన్ చైర్మన్ కోలాప్రసాద్, ఆయన తండ్రి ప్రకాశం, కుమారులు పండు, జాయ్, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రశాంత్, కృప రాజ్, ఉదయ్, డేవిడ్, దేవా, క్రాంతి రాజు, కేపీ ఫౌండేషన్ యూత్ తరుణ్, అశోక్, మణి, ప్రకాష్, విజయ్, శ్యామ్, జాషువా తదితరులు పాల్గొన్నారు.